వాసులు గత సారస్వతాలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

1-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 1 పేజీలు: 10+4 వెల: 6.50



ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు మళ్లీ ఇడి సమన్లు
ఇమ్రాన్‌ఖాన్ ఇక జీవితాంతం జైల్లోనే.. 5




## 'జ్ఞానవాపి'లో పూజలకు కోర్టు అనుమతి

**న్యూఢిల్లీ,జనవరి 31:** ఉత్తరప్రదేశ్ వారణాసి వివాదస్పద జ్ఞానవాసి వ్యవహారంలో కీలక మలుపు చోటు చేసుకుంది. మసీదులో పూజలు చేసేందుకు హిందువులకుఅనుమతి లభించింది. ఈ మేరకు వారం లోగా పూజలకు ఏర్పాటుచేయాలని వారణాసి కోర్టు బుధవారం అనుమతులు జారీ చేసింది. దీంతో హిందు శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. 'జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో పూజలు చేసేందుకు హిందుపక్షంవారికి కోర్టు అనుమతి ఇచ్చింది. జిల్లా యంత్రాంగం ఏడు రోజుల్లో ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. ఇప్పుడు ప్రతి ఒక్కరికి హక్కు ఉంటుంది. ఈ తీర్పు చరిత్రాత్మకమైనది. 1983లో అయోధ్య రామాలయ తాళాలు తెరవాలని కృష్ణమోహన్ పాండ్ ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం జ్ఞానవాపిలోనే నెలమాళిక తాళాలు తెరవాలని కోర్టు ఆదేశించింది' అని హిందువు తరపున న్యాయవాది విష్ణు శంకర్ తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాలు ..ఏఎస్ఐ సర్వే నేపథ్యంతో మసీద్ బేస్‌మెంట్‌కు సీల్ వేశారు. అయితే తాజా కోర్టు ఆదేశాలతో ఆ బారికేడ్లను తొలగించనున్నారు. అంతే కాదు విశ్వనాథ్ ఆలయ పూజారులు పూజలు నిర్వహించవచ్చని కోర్టు స్పష్టం చేసింది. జ్ఞానవాసి మసీదు అంతకుముందున్న హిందూ ఆలయ నిర్మాణం పైనే నిర్మితమయిందా అన్న విషయం తేల్చేందుకు గత ఏడాది వారణాసి కోర్టు అక్కడ సర్వే జరపాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే జ్ఞానవాసి మసీదు కాంప్లెక్స్ స్థానంలో భారీహిందూ ఆలయ నిర్మాణం ఉండేదని భారత పురావస్తుశాఖ ఇటీవల నివేదిక ఇచ్చింది.

## 'ఆత్మనిర్భర్'తో భారత్ ముందడుగు

### మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి దిక్సూచి



- చంద్రుని దక్షిణధ్రువంపై తొలిసారి అడుగిడిన అద్భుత విజయం
- జి-20 సదస్సు ఘనంగా నిర్వహించాం
- 370 ఆర్టికల్ రద్దు, మహిళలకు 33% రిజర్వేషన్లు ప్రభుత్వ ఘనతే..
- ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ నినాదంతో ముందుకు
- దేశంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి
- కొత్త పార్లమెంటులో తొలిసారి ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, జనవరి 31:** భారత సంస్కృతి సాంప్రదాయాలు,సభ్యత సంస్కారాలు ఎంతోచైతన్యవంతమైనవని, మన పరిశోధనలు, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ఇపుడు ప్రపంచ దేశాలకు అనుసరణీయంగా మారాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పార్లమెంటు బడ్జెట్‌సమావేశాల సందర్భంగా తొలిరోజు ఉభయసభలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. ఆత్మనిర్భర్‌దిశగా భారత్ ఎంతో ముందంజలో ఉందన్నారు. భారత్‌లోని శాంతినికేతన్ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు లభించిందని, బిర్సా ముండా జన్మదినాన్ని జన్ జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నామని ఆమెఅన్నారు. ఆదివాసీ యోధులను స్మరించుకోవడం భారత్‌కు గర్వకారణమని చంద్రుడి దక్షిణధ్రువంపై దిగిన తొలిదేశంగా భారత్ రికార్డు సాధించిందని రాష్ట్రపతి అన్నారు. ఆదిత్య ఎల్‌వన్ మిషన్‌ను భారత్ దిగ్విజయంగా ప్రయోగించిందని, భూమినుంచి 15 లక్షల కిలోమీటర్లదూరంలో ఉన్న కక్ష్యలోనికి ఆదిత్య ఎల్‌వన్ ప్రవేశించిందని ఆమె గుర్తుచేసారు.

జి20 దేశాల సదస్సును భారత్‌లోనిర్వహించడంద్వారా ప్రపంచదేశాలకు తలమానికంగా భారత్‌నిలిచిందని, ఆసియా క్రీడల్లో భారత్ తొలిసారి107 పతకాలుగెలిచి భారత్ క్రీడాపటిమను నిరూపించుకుందన్నారు. తొలిసారిగా భారత్‌చరిత్రలో నమోభారత్‌రైలును తెచ్చామని, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ నారీశక్తివందన్ అధినియం బిల్లును చట్టరూపంలోకి తీసుకురాగలిగామన్నారు. దీనివల్ల చట్టసభల్లో 33శాతం స్థానాలు మహిళలకే రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందన్నారు. నాచిన్నప్పటినుంచి గరీబీ హటావో నినాదం వింటూనే ఉన్నానని, నిజమైన పేదరిక నిర్మూలన ఇప్పుడే కొనసాగుతున్నదని రాష్ట్రపతి పేర్కొన్నారు. లక్షకోట్లకు రక్షణ రంగ ఉత్పత్తులుపెరిగాయని, డిజిటల్ ఇండియా నిర్మాణం ఎంతోగొప్ప అంశమనిపేర్కొన్నారు. డిజిటల్ ఇండియాతోనే బ్యాంకింగ్ లావా దేవీలు మరింత సులువయ్యాయని ఆయుష్మాన్‌భారత్‌లో 57 కోట్లమంది >>2

## డిఎస్సీ నోటిఫికేషన్ జారీకి కేబినెట్ నిర్ణయం

- 16న వైఎస్సార్ చేయూత నిధులు విడుదల
- ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళలకు రూ. 5వేల కోట్ల మేర నిధులు
- ఇంధన రంగంలో రూ. 22వేల కోట్ల పెట్టుబడులు
- వర్సిటీల్లో నాన్‌టీచింగ్ సిబ్బంది విరమణ 62 యేళ్లకు పెంపు
- మంత్రిమండలి కీలక నిర్ణయాలు



**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ ఉపాధ్యాయులకు శుభవార్త తెలిపింది. 6100 టీచర్ల పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిఎం జగన్ అధ్యక్షతన బుధవారం సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశం మొత్తం 40 అజెండా అంశాలతో పాటు డీస్సీ నిర్వహణపై కీలకంగా చర్చించింది. ఇందుకు సంబంధించిన ప్రకటన జారీకి నిర్ణయించింది. రెండేళ్ల పాటు గౌరవ వేతనం ఇచ్చేలా అప్రెంటిస్ విధానానికి అంగీకరించింది. డిఎస్సీకి హజరయ్యే ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఐదేళ్ల వయోపరిమితి సడలింపును ఇస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వెంటనే టెట్ పరీక్షను పూర్తి చేసి, ఫలితాలు ప్రకటించి డీఎస్సీ నినిర్వహించే అంశం పైన మంత్రిమండలిలో చర్చ జరిగింది. వచ్చే వారంలోనే డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయించింది. దీనిపై విధి విధానాలను విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమావేశమై నిర్ణయిస్తారు. పాఠశాల విద్యా శాఖలో ఇతర ఖాళీలను పదోన్నతి, బదిలీ ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది. వైఎస్సార్ చేయూత నాలుగవ విడుతకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫిబ్రవరిలో 16వ తారీఖున వైఎస్సాఆర్ చేయూత నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది.

ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహిళలకు రూ. 5వేల కోట్ల మేర నిధులు విడుదలకు ఆమోద ముద్ర వేసింది. ఎస్ఐపిబి సమావేశంలో నిన్న ఆమోదించిన అన్ని తీర్మానాలకు మంత్రి మండలి సమావేశం అనుమతించింది, ఇంధన రంగంలో రూ. 22 వేల కోట్లు పెట్టుబ >>2

## భారీగా డిప్యూటీ కలెక్టర్ల బదలీలు

**రాజంపేట అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున డిఆర్ఒలు, ఆర్‌డిఒలు, డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను బదలీ చేస్తూ సిఎస్ జవహర్‌రెడ్డి జిఒఆర్‌టి నంబరు 217, 218, 219, 220, 221 జారీ చేశారు. బదలీ అయిన డిప్యూటి కలెక్టర్ల వివరాలిలా ఉన్నాయి. జె.పార్థసారధిని అల్లూరి సీతారామ రాజు జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా బదలీ చేశారు. పి.మురళీకృష్ణను తోటపల్లెబ్యారేజ్ యూనిట్-3 ఎస్‌డిసిగా బదలీ చేశారు. బి.సుదర్శన్‌దొరను శ్రీకాకుళంకెఆర్‌ఆర్‌సికి బదలీచేశారు. ఎం.అప్పారావును శ్రీకాకుళం ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫిసర్‌గా బదలీ చేశారు. వెంకటసత్యసాయి రామ్మోహన్‌ను వంశదార ప్రాజెక్టు యూనిట్-4 ఎస్‌డిసిగా బదలీచేశారు. జి.జయదేవిని వైజాగ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా బదలీ చేశారు. వి.వెంకటరమణను అల్లూరి సీతారామరాజు జిల్లా కున్నవరం యూనిట్-2 ఎస్‌డిసిగా, రాజంపేట ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డిని అనంతపురం డిఆర్‌ఒగా, రాజంపేట ఆర్‌డిఒగా గుంటూరు ఫారెస్ట్ సెటిల్‌మెంట్ >>2

## నేడు పార్లమెంటుకు ఓటాన్ అకౌంట్


### సమర్పించనున్న ఆర్థికమంత్రి నిర్మలమ్మ



**న్యూఢిల్లీ, జనవరి 31:** పార్లమెంటుఎన్నికలు జరగనున్న క్రమంలో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై అందరి ఆశలు నెలకొన్నాయి. వాస్తవానికి ఈ బడ్జెట్‌లో వరాలేమీ ఉండబోవని ఇప్పటికే ఆర్థిక మంత్రి స్పష్టంచేసినప్పటికీ కేంద్రం ఎన్నికల తాయిలాలు ఏమైనా ప్రకటిస్తుందేమోనన్న ఉత్కంఠ సామాన్య మధ్య తరగతి కుటుంబాలతోపాటు వాణిజ్య, పారిశ్రామికరంగంలో కూడా ఉంది. అదేవిధంగా మూలధన వ్యయం పెంచడంద్వారా ఉపాధిపెంచే కార్యాచరణ ఏదైనా ఉందా అన్న అంశంపైనా నిరుద్యోగ యువత ఎదురుచూస్తోంది. ఆర్థిక స్థిరీకరణకే ప్రభుత్వం ఎక్కువప్రాధాన్యత ఇస్తుందని పారిశ్రామిక, వాణిజ్య వర్గాలు అంచనావేస్తున్నాయి. మరీ ముఖ్యంగా అన్నదాతలకు మరింత అండగా నిలవాలని చూస్తోంది.

ఏడాదికి ఆరువేలుగా మూడుదఫాల్లో ఇస్తున్న పెట్టుబడిసాయం ఈసారి తొమ్మిదివేలకు పెంచుతుందన్న ప్రచారం ఉంది. మహిళా రైతులకు పెట్టుబడి సాయం రెట్టింపుచేసే ఛాన్స్ కూడా లేకపోలేదన్న వాదన ఉంది. దీనివల్ల మహిళా ఓటర్లను మోడీ సర్కారు తనవైపునకు లాక్కునే యత్నంచేస్తోంది. పారిశ్రామిక ఉత్పత్తి మందగించిన నేపథ్యంలో గ్రామీణప్రాంతాల్లో డిమాండ్‌ను పెంచే చర్యలకు ఊతం ఇస్తోంది.

ఎఫ్ఎంసిజి విక్రయాలు గతఏడాది గ్రామీణ భారతావనిలో 9.6శాతంగా ఉన్నాయి. గ్రామీణుల ఆదాయం, కొనుగోలు శక్తిపెంపుపై కేంద్రం దృష్టిసారించాలి. వ్యవసాయేతర ఆదాయం పెంచుకునేలా చిన్నసన్న కారురైతులను ప్రోత్సహించాలి. విద్యవైద్యరంగాలకు కేటాయింపులుకూడా పెంచాల్సిన అవసరం ఉంది. పిఎం ఆవాస్ యోజన, ఎంఎన్‌రేగాపథకాలకు ఈసారి >>2




## 5 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎపి అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 5,6,7 తేదీల్లో సమావేశాలు జరగనున్నాయి. అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. త్వరలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతుండటంతో ఈలోగానే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనుంది ప్రభుత్వం దీనికి సంబంధించి ఎప్పటి నుంచి సమావేశాలు నిర్వహించాలనే దానిపై ప్రభుత్వం అధికారులతో చర్చించింది. ఫిబ్రవరి ఐదో తేదీ సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. అయితే ఎన్నికల దృష్ట్యా ఈ సారి పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది సర్కార్. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కావడంతో డిమాండ్లపై పెద్దగా చర్చ కూడా జరిపే అవసరం ఉండదు. అందుకే మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహిస్తే సరిపోతుందనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఎన్నికలు పూర్తయి కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ అవసరమైన డిమాండ్లపై బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది. >>2

## డిజిపి విఆర్‌ఎస్‌పై వెళ్లాలి

### పోలీసు వ్యవస్థను నడిపించలేని 'అధిపతి'

### మార్టూరు, క్రోసూరు ఘటనలే రౌడీ రాజ్యానికి నిదర్శనం: చంద్రబాబు



కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రబాబు

**అమరావతి, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పాలనా వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, ఊరూరా జగన్ గూండా రాజ్ మాత్రమే ఉందని టిడిపి జాతీయఅధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మార్టూరులో మారణాయుధాలతో మైనింగ్ తనిఖీలు చేయటం, పల్నాడు జిల్లా క్రోసూరులో రౌడీమూకల విధ్వంసానికి పోలీసులు సహకారం.. అనేది పూర్తిగా గాడితప్పిన పాలనకు నిదర్శనం అనిఅన్నారు. మార్టూరులో గూండాలతో, మారణాయుధాలతో గ్రానైట్ పరిశ్రమల్లో తనిఖీలుపేరిట చేసిన అరాచకం.. వ్యవస్థల విధ్వంసానికి నిదర్శనమని పేర్కొన్నారు. మైనింగ్ శాఖలో ఒక ఏడీ స్థాయి అధికారి రౌడీలతో తనిఖీలకు వచ్చిన ఘటన రాష్ట్రంలో గూండారాజ్‌కు ఉదాహరణగా నిలుస్తోందని చెప్పారు.. దీన్ని ప్రశ్నించిన వారిపైనే కేసులు పెట్టి అరెస్టు చేసినందుకు పోలీసులు, అధికారులు సిగ్గుపడాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా క్రోసూరులో ఎమ్మెల్యే కుమారుడు వందల మందితో ప్రజల ఆస్తులపై దాడికి దిగితే చర్యలు తీసుకోకపోగా, పోలీసులు సహకరించారని ఆయన తప్పుబట్టారు.

రాష్ట్ర పోలీసుశాఖ గౌరవాన్ని దిగజార్చిన ఇలాంటి ఘటనలపై స్పందించని డిజిపి ఎందుకుని చంద్రబాబు ప్రశ్నించారు.. తాను అధిపతిగా ఉన్న వ్యవస్థను తానే నడిపించలేని పరిస్థితి వచ్చినపుడు డిజిపి ఆ స్థాయి పోస్టులో కూర్చోటానికి >>2

## ఐదో జాబితా విడుదలచేసిన వైఎస్సార్సీ

### నాలుగు ఎంపి, మూడు అసెంబ్లీ స్థానాలకు ఇన్‌ఛార్జీల మార్పు

**విజయవాడ,జనవరి31ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘకసరత్తు తరువాత ఎట్టకేలకు వైకాంగ్రెస్ పార్టీ బుధవారం పార్లమెంటు, అసెంబ్లీ ఇన్‌చార్జిలతో ఐదవ జాబితాను విడుదల చేసింది. ఇప్పటికే నాలుగు జాబితాలను విడుదల చేసిన వైకాంగ్రెస్ పార్టీ అయిదువ జాబితాల్లో భారీ మార్పులు చేర్పులు ఉంటాయని భావించినా అలా జరుగలేదు. ఆ పార్టీ తాజా జాబితాల్లో నాలుగు ఎంపీ,మూడు అసెంబ్లీ స్దానాలకు అభ్యర్దులను ఖరారు చేసింది. ఈ మేరకు వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది. కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్, మచిలీపట్టణం ఎంపీగా సింహాద్రి రమేష్‌బాబు, నర్సరావుపేట ఎంపిగ పాలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, తిరుపతి ఎస్సీఎంపీ స్థానానికి మద్దిల గురుమూర్తి, అరుకువేలి (ఎస్టీ) అసెంబ్లీకి రేగం మత్స్యలింగం, >>2

## ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్

### విద్యారంగంలో మరో కీలక సంస్కరణ

### సిఎం జగన్ సమక్షంలో ప్రభుత్వం, ఐబి మధ్య ఒప్పందం

**విజయవాడ, జనవరి31, ప్రభాతవార్తప్రతినిధి:** ధనిక, పేద విద్యార్థుల మధ్య ఉన్న విద్యాంతరాలను రూపుమాపే దిశలో ప్రభుత్వం మరో కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టిందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. మన ప్రభుత్వ పాఠశాలల, కళాశాల విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడేలా నెగ్గేలా తీర్చిదిద్దడంలో మరో కీలక అడుగు వేసామన్నారు. విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక సంస్కరణ చేపట్టింది.

ప్రపంచ స్థాయిలో పోటీ పడేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ ఐబీ సిలబస్ తీసుకురానున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్‌సీఈ ఆర్టీతో అంతర్జాతీయ విద్యాబోర్డు ఐబి భాగ స్వామ్యం కాబోతుంది. దీనికి సంబంధించి ఈ రోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమక్షంలో ఒప్పందం కుదిరింది. సిఎం జగన్, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణల సమక్షంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఐబీ చీఫ్ ఎడ్యుకేషన్ ఆఫీసరు డాక్టర్ అంటాన్ బెగిన్‌లు పర స్పరం ఒప్పంద పత్రాలపై సంతకాలుచేసారు.

2025 విద్యా సంవ త్సరంనుంచి ఐబీ సిలబస్‌లో విద్యాబోధన చేపట్టను న్నారు. జూన్ 2026 నుండి రెండో తరగతిలో ఐబిలో విద్యాబోధన అందించే విధంగా ప్లాన్ చేస్తున్నారు. క్రమంగా ఒక్కో ఏడాది ఒక్కో తరగతికి పెంచుతూ 2035 నాటికి 12వ తరగతి వరకు ఐబీ సిలబస్ ప్రారంభించనున్నారు. విద్యార్థు లకు ఐబి, రాష్ట్ర బోర్డుల జాయింట్ సర్టిఫికేషన్ అందించను న్నారు. మొత్తంగా సీఎం జగన్ సమ క్షంలో స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్టీ), ఇంటర్నేషనల బాకలారి యేట(ఐబి) అధికారులు ముఖ్యమంత్రి సమక్షంలో పరస్పరం ఎంవోయుపై సంతకాలు చేసిన ఈ కార్యక్రమం రాష్ట్ర విద్యారంగ చరిత్రలో ఒక కీలక మలుపుగా మారు తుందని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు.

ప్రపంచ వ్యాప్తంగా విద్యారంగంలో పోటీపడి గెలవడానికి విద్యార్థులను సిద్ధం చేయడానికి రాష్ట్రం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఈ రోజు బలీయమైన ముందు అడుగుపడిందన్నారు. ఇంగ్లీషు ప్రాథమిక స్థాయి నుంచి సీబీఎస్ఇ నుంచి ఐబికి మారడం ద్వారా బోధనా మాధ్యమంగా మార్చబడింది. సబ్జెక్ట్ టీచరు కాన్సెప్ట్ 3వ తరగతి నుంచి ప్రవేశపెట్టబడింది. ద్విభాషా పాఠ్యపుస్తకాలు, ఆక్స్‌ఫర్డ్ నిఘంటువుతో సహా 9 అంశాలతో కూడిన జగనన్న విద్యాకానుక కిట్‌లు విద్యార్థులకు సరఫరా చేయబడుతున్నాయి.


బడ్జెట్ సమర్పించనున్న సందర్భంగా అధికారులతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# 5 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

>> మరో వైపు వైఎస్సార్సీపి ప్రభుత్వానికి ఈ అసెంబ్లీ సమావేశాలే చివరి సమావేశాలు కావడం విశేషం మళ్లి కొతనత సర్కార్ కొలువుదీరిన తర్వాత సమావేశాలు జరగనున్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఇప్పటికే బడ్జెట్ ప్రతిపాదనలపై శాఖల నుంచి ఆర్థిక శాఖ అధికారులు ప్రతిపాదనలు తీసుకున్నారు. బడ్జెట్‌పై సీఎం జగన్ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ సమావేశాలు త్వరలో ప్రారంభం కానుండటంతో ఎమ్మెల్యేల అనర్హతపై ఈలోగానే స్పీకర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు వాసుపల్లి గణేష్‌లు స్పీకర్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. మరో ముగ్గురు ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కరణం బలరాం మద్దాలి గిరిధర్‌లు హాజరుకాలేదు. ఇప్పటికే ఎమ్మెల్యేల వివరణ కూడా. తీసుకోవడంతో ఇక స్పీకర్ నిర్ణయమే మిగిలింది. దీంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభానికంటే ముందే ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.

# కలెక్టర్ల బదలీలు

>> ఆఫిసర్ మోహన్‌రావును నియమించారు. ఎం.లావణ్యను శ్రీకాకుళం ఎస్‌సి కార్పొరేషన్ ఇడిగా బదిలీ చేశారు. కోనసీమ జిల్లా కొత్తపేట ఆర్‌డిఒగా జివివి సత్యనారాయణను బదిలీ చేశారు. మన్యం జిల్లా డిఆర్‌ఒగా శ్రీనివాస్‌ను బదిలీ చేశారు. వైజాగ్ ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫిసర్‌గా గౌతమికుమారిని నియమించారు. ఎన్‌టిఆర్ జిల్లా డిఆర్‌ఒగా వల్లభనేని శ్రీనివాస రావును నియమించారు. అనకాపల్లె హౌసింగ్ పిడిగా ఎల్లంపల్లె శ్రీనివాసులును నియమించారు. అల్లూరు సీతారామరాజుజిల్లా డిఆర్‌ఒగా ఎస్‌వి లక్ష్మణమూర్తిని నియమించారు. కాకినాడ డిఆర్‌ఒగా తిప్పే నాయక్‌ను నియమించారు. ఏలూరు డిఆర్‌ఒగా డి.పుష్పమణిని నియమించారు. విజయవాడ ఆర్‌డిఒగా భవానిశంకర్‌ను నియమించారు. గుంటూరు డిఆర్‌ఒగా పెద్ది రోజాను నియమించారు. కృష్ణాజిల్లా డిఆర్‌ఒగా కె.చంద్రశేఖర్‌రావును నియమించారు. చీరాల ఆర్‌డిఒగా జి.సూర్యనారాయణరెడ్డిని నియమించారు. నరసరావుపేట ఆర్‌డిఒగా పి.సరోజినిని నియమించారు. కర్నూలు ఆర్‌డిఒగా ఎం.శేష రెడ్డిని నియమించారు. మదనపల్లె ఆర్‌డిఒ సి.హరిప్రసాద్‌ను నియమించారు. నంద్యాల డిఆర్‌ఒగా ఎ.పద్మజను నియమించారు. చిత్తూరు ఆర్‌డిఒగా బి.పుల్లయ్యకు పోస్టింగ్ ఇచ్చారు. డోన్ ఆర్‌డిఒగా బి.మహేశ్వర్‌రెడ్డిని నియమించారు. నగిరిఆర్‌డిఒగా కె.వెంకటరెడ్డిని నియమించారు. జమ్మలమడుగు ఆర్‌డిఒగా ఎ.శ్రీనివాస్‌ను నియమించారు. ధర్మవరం ఆర్‌డిఒగా శివరామిరెడ్డిని నియమించారు. పశ్చిమగోదావరి జిల్లా డిఆర్‌ఒగా జింకా ఉదయ్‌భాస్కర్‌ను నియమించారు.

# కేబినెట్ నిర్ణయం

>> దల ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తద్వారా 5300మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.3350 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనున్నారు. దాదాపు 12,065 కోట్లు పెట్టుబడితో 3350 మెగా వాట్ల సోలార్ ప్రాజెక్టులను జెఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది.ఇందులో భాగంగా వైఎస్సార్ జిల్లా చక్రాయపేట వద్ద 400 మెగావాట్లు,సత్యసాయి జిల్లా ముదిగుబ్బ వద్ద 1050 మెగావాట్లు, అనంతపురం జిల్లా కనగాన పల్లె,రాప్తాడుల్లో 1050 మెగావాట్లు, అనంతపురం జిల్లాలో డీ.హీరాహాల్,బొమ్మనహాళ్ 850 మెగావాట్ల సోలార్ ప్లాంట్లుఏర్పాటు చేయనుంది.ఈ ప్లాంటు ఏర్పాటు ద్వారా 3,300 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు దక్కుతాయి.నంద్యాల జిల్లా అవుకు మండలం కునుకుంట్ల, కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం జలదుర్గం వద్ద రెండు విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటుతో రూ.1287 కోట్లు పెట్టుబడి పెడుతూ, ప్రత్యక్షంగా 200మందికి ఉద్యోగాల కల్పన లభిస్తుంది.శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పులిగుండ్లపల్లెలో 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్న సోలార్ ప్రాజెక్టును ఆగ్రోనిక్ ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్‌కు రూ.4వేలు కోట్లు ఖర్చు అవుతుంది.1000మందికి ఉపాధి లభిస్తుంది.కర్నూలు జిల్లా ఆస్పరి వద్ద 200 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును ఎకోన్ ఎనర్జీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ చేస్తుంది. రూ.1350 కోట్లు ఖర్చుతో ఈ ప్రాజెక్టు ద్వారా 200మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి. అనంతపురం ఉమ్మడిజిల్లాలో రెన్యూ విక్రంశక్తి ప్రైవేటు లిమిటెడ్, రూ.3600 కోట్లుతో 600మెగావాట్ల విండ్‌పవర్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయనుంది.దీని వలన 600 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) ఇందుకు నిన్న జరిగిన సమావేశంలో ఆమోదం చింది. మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ లభించింది.ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్ అమలుకు ఆమోదాన్ని కేబినెట్ తెలిపింది. యూనివర్సిటీల్లో నాన్ టీచింగ్ సిబ్బంది పదవి విరమణ వయస్సు 62ఏళ్లకు పెంపుకు ఆమోదం తెలిపింది.అటవీశాఖలో 689 పోస్టుల భర్తీకి ఏపీకేబినెట్ ఆమోదం తెలిపింది.దీన్నందుకు రూ.1500కోట్ల రుణం తీసుకునేందుకు బ్యాంకు హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యాయవాదుల సంక్షేమ చట్టసవరణకు ఆమోదం తెలిపింది.అసైన్డ్ భూముల మార్పిడి నిషేధ చట్ట సవరణ బిల్లుకు అంగీకారం తెలిపింది. ఏపి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెజిస్లేచర్ స్టడీస్ అండ్ ట్రైనింగ్ సంస్థ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి కుటుంబ భద్రతకు ఏర్పాటు చేసే స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌లో 25మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి మంత్రిమండలి అంగీకారం తెలిపింది. డిజిటల్ ఇన్‌ఫ్రా కంపెనీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.ప్రతి గ్రామ పంచాయతీకి తప్పని సరిగా పంచాయతీ కార్యదర్శి ఉండాలన్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 500లోపు జనాభా ఉన్న పంచాయతీలకు కార్యదర్శి నియామకం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

## ఇడి అదుపులో జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్

**రాంచి, జనవరి 31:** భూకుంభకోణానికి సంబంధించి నిధులు బదలాయించారని, అనేక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఇడి అధికారులు జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌ను ఏసిమిషంలో అరెస్టుచేయవచ్చన్న భావనతో సోరెన్ తన పదవికి రాజీనామాచేశారు. ఆయనభార్య కల్పనాసోరెన్‌కు పదవిని కట్టబెడతారని ముందుగా ప్రచారం జరిగినా అంచనాలు తల్లకిందులుచేస్తూ ముఖ్యమంత్రి పీఠంపై కొత్త పేరును తెరపైకి తెచ్చారు. జార్ఖండ్ కొత్త సీఎంగా హేమంత్‌కు అత్యంత నమ్మకస్తుడయిన చంపై సోరెన్‌ప్రమాణస్వీకారానికి రంగం సిద్ధం అయింది. ప్రస్తుతం సోరెన్ మంత్రివర్గంలో ఆయన కేబినెట్‌మంత్రిగా కొనసాగుతున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటనుంచి రాంచీలోని హేమంత్‌సోరెన్ నివాసానికి వచ్చిన ఈడీ అధికారుల బృందం భూకుంభకోణం కేసులో ఆయనను సుదీర్ఘంగా విచారించారు. ఈ క్రమంలోనే ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించిన ఈడీ హేమంత్‌సోరెన్‌ను అరెస్టుచేసే అవకాశాలు ఉన్నట్లు కనిపించాయి. ఈక్రమంలోనే సీఎం పదవికిహేమంత్‌సోరెన్ రాజీనామాచేశారు. రాజ్‌భవన్‌కు చేరుకున్న సోరెన్ గవర్నర్‌కు రాజీనామా లేఖను అందించారు. జార్ఖండ్‌ముక్తిమోర్చా ఎమ్మెల్యేలు అంతా రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. వారితోపాటు కూటమిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు.


బీహార్‌లోని కతిహార్‌లో బుధవారం జోడోయాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# డిజిపి వీఆర్ఎస్‌పై వెళ్లాలి

>> అనర్హులు అని అన్నారు. ఒకవైపు దేశం కీర్తించిన మన పోలీసుశాఖ కళ్లముందు పతనం అవుతుంటే కట్టడి చేయలేని డిజిపి తక్షణమే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలని సూచించారు. కిందిస్థాయి అధికారులు తప్పుచేస్తే సరిదిద్దాల్సిన జిల్లా ఎస్పీలు, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా అరాచకాలకు కొమ్ముకాసున్నారని అన్నారు. చట్టాన్ని [illegible] ఆయా జిల్లాల ఎస్పీలు ఖాకీ యూనిఫాం తీసేసి వైఎస్సార్సీ జెండాలే యూనిఫాంలా కట్టించుకోవాలని చంద్రబాబు సూచించారు. పోలీసు శాఖలో ఇలాంటి అసమర్థ ఎస్పీలు, అధికారులు హోంగార్డులతో సెల్యూట్ కొట్టించుకునేందుకు కూడా అర్హులుకాదని చంద్రబాబు మండిపడ్డారు. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్న అధికారులు, చట్టానికి కట్టుబడి పనిచేయాలని చంద్రబాబు అన్నారు. మరో రెండు నెల్లలో ఈ రౌడీమూకలను ప్రజాకోర్టు శిక్షిస్తుందని, తప్పు చేసిన అధికారులను న్యాయస్థానాలు తప్పక శిక్షిస్తాయని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఎన్నికల కోసమే డీఎస్సీ పేరుతో జగన్నాటకం

## పరీక్ష ఎప్పుడు.. పోస్టుల భర్తీ ఎప్పుడు?: లోకేష్

**అమరావతి, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికలకు రెండు నెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ సీఎం సరికొత్త జగన్నాటకానికి తెరలేపారని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.. 4 సంవత్సరాల 10 నెలలుగా ఉపాధ్యాయుల భర్తీని పట్టించుకోకుండా ఇపుడు రాజకీయ ఎత్తుగడలో భాగంగా ఎన్నికల ముందు హడావుడి చేస్తున్నారని అన్నారు. అబద్దాలు, మోసం, వంచనకు బ్రాండ్ అంబాసిడర్ అయిన జగన్ ఎన్నికల ముందు 23 వేల ఖాళీలు ఉన్నాయి, మెగా డిఎస్సీ ఇస్తానని అన్నారని, ఆ తర్వాత ఏటేటా ఒక డిఎస్సీ అన్నారని, గిరిజన యువతకు ప్రత్యేక డిఎస్సీ అన్నారని గుర్తుచేశారు. ఇపుడు చివరకు ప్రజాగ్రహానికి గురై ఇంటికెళ్లే ముందు 6 వేల పోసనలకు భర్తీచేస్తానంటున్నారని తెలిపారు.. 2021-22 నాటికి ఏపిలో 50వేల టీచర్ పోస్టులు ఖాళీగానున్నాయని, 12,386 పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడుస్తున్నాయని కేంద్రం పార్లమెంట్ సాక్షిగా చెప్పిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18వేల ఖాళీలు ఉన్నాయి కానీ, 8,366 పోస్టులు భర్తీచేస్తామని మంత్రి బొత్స అసెంబ్లీలో సెలవిచ్చారన్నారు.. ఇపుడు అందులో కూడ 2,366 పోస్టులు కోత పెట్టి 6వేలపోస్టులకు నోటిఫికేషన్ అంటున్నారని లోకేష్ విమర్శించారు..సీఎం జగన్, మంత్రి బొత్స మాత్ర పూటకోమాట చెబుతూ, చివరకు నిరుద్యోగులను నిండా ముంచేశారన్నారు.

# వైఎస్సార్సీలో మాజీ మంత్రి రావెల కిశోర్

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు బుధవారం సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.వైఎస్సార్‌సీపీ కండువా కప్పి సీఎం జగన్ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న నిజమైన నేత సిఎం జగన్ అన్నారు. సిఎం జగన్ స్ఫూర్తితో తాను స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు కిశోర్ తెలిపారు.ఆయన ఆదేశాల మేరకు పనిచేస్తానన్నారు.ఐఆర్‌టీఎస్ మాజీ అధికారిగా అయిన రావెల 2014లో టీడీపీ పక్షాన పత్తిపాడు(ఎస్సీ) నియోజకవర్గం నుంచి ఎంపికై గెలిచారు.కొంత కాలం మంత్రిగా పనిచేసారు.అనంతర కాలంలో జనసేన,బిజెపి, బిఆర్ఎస్‌లో పనిచేసారు.ప్రస్తుతం వైఎస్సార్సీలో చేరారు.

## విడుదలచేసిన వైఎస్సార్సీ

>> అవనిగడ్డ అసెంబ్లీకి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, సత్యవేడు(ఎస్సీ) అసెంబ్లీ స్థానానికి నూకతోటి రాజేష్‌ను ఎంపిక చేసారు.అయిదవ జాబితాలో చాలా సంచలనాలు చోటు చేసుకుంటాయనుకున్న దశలో వైఎస్సార్సీ పలు అభ్యర్థుల ఎంపిక విషయంలో సున్నిత అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# భారత్ ముందడుగు

>> సభ్యులన్నారని, జాతీయ రహదారులవరకూ లక్షా 40 వేల కిలోమీటర్లు నిర్మించామని రాష్ట్రపతి పేర్కొన్నారు. 39 వందేభారత్‌రైళ్లు, యువశక్తి, నారీశక్తి, రైతులు, పేద అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పదిలక్షల ఉజ్వలగ్యాస్‌కనెక్షన్లు ఇచ్చామని, కరోనా మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు ద్రౌపది ముర్ము అన్నారు. అంతేకాకుండా పదిలక్షల కిలోమీటర్లదూరంగ్యాస్‌పైప్‌లైన్లు ఏర్పాటుచేసామని, ముంబయిలో అటల్‌సేతు అతిపెద్ద వంతెనను ప్రారంభించామన్నారు. అదేవిధంగా ఆసామాన్య మధ్యతరగతికి అందుబాటులోకి వస్తూ ప్రయాణ వ్యవస్థను తెచ్చామని, ఏడు లక్షల ఆదాయం వరకూ పన్నులే లేవని, రెండుకోట్లమంది మహిళలు స్వయం సమృద్ధి సాధించామన్నారు. పిఎం కిసాన్‌ద్వారా పదికోట్లమంది రైతులకు పెట్టుబడిసాయం అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో 25 కోట్లమంది ప్రజలను పేదరికంనుంచి విముక్తిచేశామని, సరళీకృత వాణిజ్యంలో మోడీ సర్కారు విప్లవాత్మక మార్పులుతెచ్చిందన్నారు. లక్షకుపైగా స్టార్టప్‌లను ప్రోత్సాహించామని, డీబీటి కింద రూ.25 లక్షలకోట్లు ప్రజలకు నేరుగా అందించామన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలో 46శాతం భారత్‌దేనని అన్నారు. విద్యావిధానంలో జాతీయ విద్యావిధానం ఎంతో మేలైనదన్నారు. ఇంజనీరింగ్,మెడిసిన్ విద్యలు కూడా మాతృభాషలో చదివే అవకాశం కల్పించామని, వైద్యకళాశాలలను గణనీయంగాపెంచామని అన్నారు. ఆత్మనిర్భర్‌భారత్‌తో భారత స్వయం సమృద్ధిని సాధించిందన్నారు. శతాబ్దాలుగా కలలుకన్న రామాలయ నిర్మాణం సాకారం అయిందని, ఎన్నో అడ్డంకులు అధిగమించి ఆలయం ప్రారంభించామన్నారు. 5జి నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందని కొత్తక్రిమినల్‌చట్టాలు తెచ్చామని, ఏకభారత్‌శ్రేష్టభారత్ నినాదంతో ముందుకుపోతున్నామన్నారు. కరోనాకాలంలో 80 కోట్లమందికి ఉచిత రేషన్ అందించామన్నారు. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నామని, సౌర విద్యుదుత్పత్తిలో మనదేశం ప్రపంచంలోనే ఐదోస్థానంలో నిలిచిందని, దేశంలో లక్షకుపైగా స్టార్టప్‌లున్నాయన్నారు.పర్యాటకరంగంలో యువతకు ఉపాధి కల్పించామని,అండమాన్, లక్షదీప్ వంటిప్రాంతాలపై పర్యాటకులకు ఆసక్తిపెరిగిందని, అయోధ్యలోప్రాణప్రతిష్ఠ తర్వాత 13 లక్షలమంది బాలరాముని దర్శించుకున్నారని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# ఓటాన్ అకౌంట్

>> బడ్జెట్‌లో ప్రాధాన్యం పెరగవచ్చన్న అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళికరాజకీయ పరిస్థితులు భారత్‌పై ఎంతమాత్రం ప్రభావంచూపించలేదు. 2023-24లో దేశ జిడిపి వృద్ధిరేటు 7నుంచి 78.3శాతం ఉంటుందని ఆర్బీఐ అంచనావేసింది. 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా మారాలని, 2025కల్లా ఐదులక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా రావాలన్న పట్టుదలతో ఉంది. ఇందుకుగాను మేకిన్‌ఇండియాను మరింత ప్రోత్సహించాలి. రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరు 5.7శాతంగా ఉంది. కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఆదాయపు పన్నుశ్లాబుల్లో ఈసారి పెద్దగా మార్పులుండకపోవచ్చు. అల్పాదాయ, మధ్యాదాయ వేతన జీవులకు ఊరటనిచ్చేలా ప్రామాణిక తగ్గింపు పరిమితిని లక్షకు పెంచవచ్చని భావిస్తున్నారు. బడ్జెట్‌లో హైస్పీడ్ రైళ్ల ప్రస్తావన ఉంటుంది. తాత్కాలికబడ్జెట్‌లో ఏకంగా 2.8నుంచి మూడులక్షలకోట్లవరకూ రైల్వేలకు కేటాయింపులుండొచ్చని తెలుస్తోంది. ఇక పునరుత్పాదక ఇంధనం, ఫిన్‌టెక్, విద్యుత్ వాహనాలు,ఆరోగ్యసేవలు బీమా బయోటెక్నాలజీ, కృత్రిమ మేధ వంటి రంగాలకు బడ్జెట్‌లోప్రోత్సాహకాలు కూడా ఉంటాయన్న ఆశలున్నాయి. భారత ఎగుమతుల్లో 40శాతం ఎంఎస్‌ఎంఇ రంగానిదే. వారికి రుణపరపతి పెంపుదలబాటు మరింతపెరగాలని ఆ రంగం డిమాండ్‌చేస్తోంది. ఉత్పత్తిరంగం, సేవలరంగంపై వ్యయం పెరిగితే ఉపాధి మరింతపెరుగుతుంది. మూలధన వ్యయం పెరిగితే జిడిపి వృద్ధిరేటు పెరుగుతుంది. కొత్త కొలువుల కల్పనా వ్యవస్థ. ఇపుడు ద్రవ్యలోటు జిడిపిలో 5.9శాతంగా ఉంది. 2025-26కల్లా 4.5శాతానికి తగ్గించేందుకు కృషిజరుగుతోంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు బడ్జెట్‌లో విధించిన లక్ష్యాలకు మించి రావడం సర్కారుకు మంచిదే. ప్రస్తుతం మూలధన వ్యయం 10.01 లక్షలకోట్లుగా ఉంటుందని అంచనా ఉంది. దీనివల్ల నిరుద్యోగ సమస్య తగ్గడంతోపాటు వృద్ధికారకమైన మౌలిక ప్రాజెక్టులు ఉంటాయి. మొత్తంగాచూస్తే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిర్మలమ్మ పెద్దగా ఉపశమనంకల్పించే ప్రయోజనాలు ఉండకపోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 01-02-2024, గురువారం, శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, పుష్య మాసం, ఉత్తరాయణం హేమంత ఋతువు, బహుళపక్షం ష.షష్ఠి మ.2.04, చిత్త రా.3.48 వ.ఉ.10.01-11.47, దు.ఉ.10.35-11.20 2) మ.3.08-3.53, (రాహు కాల్లె) శుభసమయం ఉ.5.30-6.30 రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలలో జాప్యం జరిగినా సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**వృషభం:** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. కొత్త రుణాల వేట కొనసాగిస్తారు. వస్తు లాభం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. ధనలాభం.

**సింహం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. సభలలో పాల్గొంటారు.

**కన్య:** జీవితభాగస్వామి సహాయతో ముందుకు సాగుతారు. సంతానం సాంకేతిక అవకాశాలు పొందుతారు.

**తుల:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఊరట లభిస్తుంది.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. వివాదాలు పరిష్కారమవుతాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో క్రమేపి అభివృద్ధి సాధిస్తారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** సాంకేతిక, రాజకీయ వర్గాల నుండి అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. వాహన యోగం.

**కుంభం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** నూతన అవకాశాలు లభిస్తాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ముద్దుగు శివజ్యోతి, కాం. హైదరాబాద్

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 495724
2nd Prize Rs.7000/- 20159
3rd Prize Rs.3500/-
05371 16065 21115 33176 47391
47607 51993 54226 64166 98338
4th Prize Rs.200/-
0865 3289 3855 4090 5314 6532 7000
7559 8137 9953
5th Prize Rs.100/-
0259 0425 0434 0889 1238 2292 6274
8645 9780 9803
6th Prize Rs.50/-
0057 1855 2889 4529 5964 7152 8366
0093 1985 3293 4646 6044 7381 8468
0253 2024 3447 4862 6183 7542 8730
0399 2081 3499 4912 6187 7592 8804
0404 2121 3645 4966 6213 7677 9218
0479 2149 3792 4981 6229 7685 9220
0513 2242 3801 4996 6376 7729 9361
0592 2264 3875 5005 6388 7818 9579
0621 2455 3993 5237 6441 7856 9613
1055 2543 4011 5292 6485 7932 9992
1172 2573 4022 5469 6628 7949
1250 2591 4275 5534 6720 8145
1405 2712 4286 5593 6932 8226
1533 2851 4332 5691 7064 8288
1569 2869 4439 5727 7132 8337

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 395180
2nd Prize Rs.7000/- 10436
3rd Prize Rs.3500/-
36525 57605 58458 61534 62455
63811 76208 81979 84893 90695
4th Prize Rs.200/-
0162 0219 0826 1399 3064 5154 6757
7513 8221 9711
5th Prize Rs.100/-
2777 2973 3518 3948 4179 4592 4814
4948 6415 9442
6th Prize Rs.50/-
0129 2106 3460 4837 6156 7784 9054
0301 2202 3476 4912 6223 7875 9426
0635 2264 3501 4962 6361 7899 9520
0659 2279 3755 5013 6499 7996 9536
0814 2374 3857 5078 6637 8018 9729
0877 2453 3919 5110 6713 8402 9768
1016 2559 4045 5249 6776 8434 9833
1243 2611 4139 5282 6861 8528 9881
1409 2724 4306 5411 7016 8567 9898
1498 2741 4600 5622 7312 8614 9944
1509 2786 4630 5701 7348 8628
1603 2790 4656 5844 7360 8870
1961 3044 4668 5913 7473 8903
2060 3272 4704 6066 7586 8928
2074 3282 4774 6111 7708 8929

## ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 728563
2nd Prize Rs.7000/- 30290
3rd Prize Rs.3500/-
01301 07867 15360 16253 27183
61013 65535 69054 82612 83356
4th Prize Rs.200/-
0743 1038 2704 3320 4149 5033 6862
7159 8123 8766
5th Prize Rs.100/-
1046 1484 1766 4567 5062 5157 6256
7326 7515 8696
6th Prize Rs.50/-
0133 1283 2701 4392 6397 7813 9144
0181 1284 2823 4402 6422 7927 9255
0459 1304 3138 4687 6752 8089 9436
0467 1433 3145 4823 6858 8154 9606
0521 1708 3374 5089 6899 8155 9611
0543 1769 3376 5137 7031 8189 9642
0611 1785 3393 5445 7175 8301 9769
0709 2022 3465 5476 7193 8353 9846
0844 2025 3965 5562 7260 8523 9865
0850 2045 4026 5687 7547 8599 9956
0851 2241 4106 5827 7557 8676
1097 2249 4220 5836 7597 8686
1228 2461 4224 5923 7676 8703
1240 2587 4255 5960 7742 8833
1256 2678 4262 6196 7801 8978

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 841427
2nd Prize Rs.7000/- 56309
3rd Prize Rs.3500/-
02055 06028 45395 56228 60207
61904 69361 83883 98077 99939
4th Prize Rs.200/-
0488 2251 3445 3912 4975 6612 8519
8983 9383 9675
5th Prize Rs.100/-
0250 1112 4055 5044 5454 5789 6331
6414 8708 9771
6th Prize Rs.50/-
0060 1999 3572 4943 5914 7620 8976
0260 2025 3716 5008 5974 7783 9075
0284 2221 3804 5019 5987 7938 9088
0792 2224 3931 5036 6007 8192 9101
1045 2245 3963 5098 6233 8292 9173
1399 2295 3978 5175 6323 8294 9394
1420 2404 4038 5225 6368 8355 9587
1428 2430 4060 5266 6379 8357 9720
1431 2453 4353 5455 6416 8415 9742
1526 2499 4428 5525 6959 8534 9909
1819 2507 4548 5695 7041 8542
1829 2613 4588 5712 7160 8596
1877 2837 4741 5737 7367 8783
1943 3343 4843 5738 7482 8949
1998 3554 4871 5814 7543 8975

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 137222
2nd Prize Rs.7000/- 09401
3rd Prize Rs.3500/-
00035 17072 28141 31484 38203
60583 65816 68395 78982 81051
4th Prize Rs.200/-
0289 1488 1587 1787 2286 6646 6727
7886 8391 9968
5th Prize Rs.100/-
0551 1803 1840 3050 5679 6180 6376
6928 8621 9019
6th Prize Rs.50/-
0002 1696 3352 4973 6271 8116 9213
0084 1753 3441 5122 6371 8226 9291
0162 1838 3565 5232 6436 8255 9377
0303 1968 3829 5316 6497 8310 9380
0314 2257 3988 5485 6628 8427 9388
0512 2290 4031 5559 6750 8482 9554
0589 2370 4081 5601 7076 8620 9564
0663 2372 4087 5628 7170 8705 9617
0790 2395 4176 5694 7259 8863 9627
0848 2543 4202 6047 7277 8865 9873
0886 2669 4389 6087 7293 8890
1336 2867 4581 6105 7421 9018
1485 3186 4647 6192 7451 9048
1498 3232 4724 6227 7727 9049
1512 3244 4827 6237 8050 9136

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 241702
2nd Prize Rs.7000/- 47281
3rd Prize Rs.3500/-
01458 09716 12845 15942 40464
40735 42083 44052 86141 94343
4th Prize Rs.200/-
0276 0534 2135 2190 3375 3518 3780
4895 7324 7694
5th Prize Rs.100/-
0171 0220 2414 3154 3731 4109 4118
5968 6260 7652
6th Prize Rs.50/-
0002 1895 3634 4481 5722 6770 8279
0061 2066 3769 4603 6017 7009 8365
0084 2187 3771 4614 6081 7032 8388
0128 2307 3822 4914 6028 7032 8493
0716 2341 3971 4926 6037 7083 8908
0959 2464 4051 5043 6128 7108 9126
1061 2655 4105 5180 6186 7283 9568
1107 2733 4142 5262 6197 7296 9624
1130 2791 4145 5313 6214 7491 9694
1213 2894 4152 5324 6339 7514 9743
1322 2988 4155 5328 6377 7590 9937
1406 3186 4181 5341 6507 7817
1486 3365 4291 5387 6520 7830
1505 3455 4364 5427 6522 7869
1660 3528 4446 5479 6612 8086
1854 3612 4455 5568 6663 8129

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 567248
2nd Prize Rs.7000/- 93240
3rd Prize Rs.3500/-
08844 12386 14430 23136 48673
65501 77750 81246 99647 99927
4th Prize Rs.200/-
0155 2707 5263 5396 5773 6397 6415
6833 8046 8998
5th Prize Rs.100/-
0810 1539 2392 4013 4543 5364 5960
6515 8129 8836
6th Prize Rs.50/-
0016 1153 3380 4735 6127 7488 8885
0153 1415 3416 4899 6138 7493 8899
0184 1560 3502 5001 6353 7547 9031
0290 1562 3613 5076 6453 7551 9115
0377 1816 3704 5107 6538 7577 9317
0459 2295 3748 5149 6641 8123 9411
0477 2359 4095 5167 6649 8149 9523
0508 2312 3852 5230 6735 8159 9660
0581 2363 3914 5308 6821 8179 9724
0666 2372 3961 5332 6894 8214 9825
0681 2679 3969 5425 6984 8250 9915
0753 2777 4204 5447 7188 8482
0846 2780 4304 5675 7243 8524
1040 3103 4314 5961 7281 8572
1069 3141 4568 6030 7315 8658
1111 3191 4592 6040 7480 8706

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 685842
2nd Prize Rs.7000/- 26214
3rd Prize Rs.3500/-
01777 39698 49450 68262 85673
87672 88667 88793 95278 98900
4th Prize Rs.200/-
0200 1063 1932 3781 4297 5294 6415
7604 8254 8439
5th Prize Rs.100/-
0293 1209 1564 2629 3741 6385 6668
7451 7780 8140
6th Prize Rs.50/-
0119 1665 3205 4594 5729 6925 8513
0158 1742 3283 4611 5911 6948 8905
0373 1769 3286 4673 6090 6957 8948
0399 2054 3609 4682 6165 7053 9031
0500 2154 3744 4765 6190 7329 9278
0558 2215 3763 4828 6245 7447 9374
0562 2217 4151 4834 6258 7751 9486
0725 2284 4203 4837 6288 7881 9673
0837 2532 4247 4980 6351 8038 9847
0914 2651 4263 5115 6405 8045 9909
1042 2661 4273 5216 6422 8191
1176 2738 4393 5347 6679 8213
1289 2776 4452 5393 6687 8356
1556 3054 4467 5424 6877 8454
1600 3169 4487 5522 6923 8457

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 922939
2nd Prize Rs.7000/- 77212
3rd Prize Rs.3500/-
15343 15693 28385 36010 40259
53044 81129 90892 94768 98975
4th Prize Rs.200/-
0076 0332 1082 3368 4077 5174 5276
5733 8605 9663
5th Prize Rs.100/-
0284 3346 3347 5732 6183 6292 6859
7224 7285 7841
6th Prize Rs.50/-
0030 1896 3043 4608 5974 7516 8979
0205 1915 3153 4663 6060 7541 9060
0435 1989 3183 4754 6130 7694 9153
0530 2179 3276 4792 6441 7859 9372
0571 2303 3418 4856 6497 7877 9378
0612 2561 3543 5028 6508 7976 9673
0692 2621 3581 5042 6569 8429 9747
0717 2643 3592 5048 6635 8436 9754
0784 2699 3639 5050 6726 8469 9862
0847 2760 3691 5273 6849 8488 9891
0887 2800 3734 5287 7070 8586
1031 2836 3817 5315 7103 8752
1045 2934 4117 5327 7151 8832
1061 2985 4266 5779 7399 8890
1845 3006 4574 5837 7493 8931

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 435261
2nd Prize Rs.7000/- 58769
3rd Prize Rs.3500/-
16226 20377 28999 31458 47970
56332 66490 70499 78490 79427
4th Prize Rs.200/-
0211 1985 3597 6519 7070 7398 7431
8028 8964 9942
5th Prize Rs.100/-
2027 3899 4732 5899 6764 6910 8121
8438 8572 9704
6th Prize Rs.50/-
0030 1101 1882 4148 6230 7743 9024
0064 1125 1918 4274 6390 7808 9175
0097 1220 2139 4477 6749 7864 9235
0109 1252 2370 4481 6824 7963 9260
0117 1266 2383 4505 6893 7996 9266
0185 1329 2601 4511 6919 8172 9324
0264 1374 2641 4695 6957 8186 9575
0265 1527 2859 4783 7050 8465 9623
0346 1637 3631 5071 7243 8483 9666
0416 1662 3777 5206 7263 8583 9778
0774 1663 3794 5274 7284 8755
1033 1685 3810 5451 7344 8969
1044 1724 3824 5648 7417 8997
1067 1800 3954 5796 7517 9005
1074 1877 4125 6182 7663 9022

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:31/01/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 831444
2nd Prize Rs.7000/- 75546
3rd Prize Rs.3500/-
18878 29490 31297 42702 53443
53629 64279 75177 86348 97399
4th Prize Rs.200/-
1156 1385 2167 4633 5427 6157 6346
7090 7819 9918
5th Prize Rs.100/-
0016 1239 1460 1732 2544 2850 4044
4912 5032 5289
6th Prize Rs.50/-
0036 1680 2768 4192 5698 7298 8803
0060 1707 2840 4305 5778 7482 8871
0129 1798 2889 4334 5963 7816 8928
0136 1921 2935 4412 5972 7926 9010
0541 1922 2985 4530 6162 8050 9028
0555 1936 3024 4673 6223 8079 9138
0605 1937 3040 4927 6493 8134 9291
0827 2139 3213 5060 6560 8225 9315
0828 2309 3363 5082 6711 8274 9826
0996 2326 3364 5163 6729 8415 9889
1002 2394 3424 5216 6758 8426
1480 2454 3529 5313 6797 8475
1564 2519 3670 5315 6931 8485
1596 2536 4099 5347 6984 8579
1608 2672 4151 5464 7215 8718

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 574148
2nd Prize Rs.7000/- 96872
3rd Prize Rs.3500/-
17375 17974 28147 39172 39845
41521 52250 63641 74331 85917
4th Prize Rs.200/-
0537 0881 1243 3520 4416 7402 7837
7938 8402 8596
5th Prize Rs.100/-
0749 1224 1779 2700 4105 5347 8484
9086 9363 9481
6th Prize Rs.50/-
0401 1554 3242 4874 6509 8045 9068
0141 1609 3510 5112 6554 8049 9087
0154 1744 3624 5466 6566 8138 9133
0164 2001 3644 5471 6812 8159 9227
0270 2124 3688 5565 6822 8291 9276
0428 2153 3708 5684 6877 8326 9302
0507 2211 3754 5770 6903 8468 9310
0585 2237 4024 5970 7001 8519 9659
0588 2273 4123 6045 7048 8542 9944
0696 2358 4440 6337 7053 8644 9947
0883 2597 4532 6358 7345 8667
1261 2679 4587 6371 7484 8771
1274 2848 4733 6412 7659 8871
1403 2918 4750 6414 7963 8927
1404 3115 4835 6420 8020 8989

# రాష్ట్రంలో సీఎం జగన్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

## సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణు




**విజయవాడ, జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా,కుతంత్రాలు పన్నినా సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్ ప్రభుత్వ ఘనవిజయాన్ని ఆపలేరని ఏపీ సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ(వేణు) వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత 2.20లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు.పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలన్నింటిని భర్తీ చేసే క్రమంలోనే డీఎస్సీని నిర్వహిస్తున్నామన్నారు.బీసీ కులగణను పవన్ కల్యాణ్ తప్పుపట్టడాన్ని ఆయన తీవ్ర అంశంగా పరిగణించాలన్నారు.ఎందుకు పవన్ ఈ డిమాండ్ చేస్తున్నారు.పేదలకు మంచి జరుగుతుంటే పవన్ తప్పు పడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.ఎవరెన్ని బాణాలు వేసినా ,బంధలేసినా సీఎం జగన్‌కు అవి హారాలుగా మారుతున్నాయన్నారు. ఇప్పుడు 175 మాలలు జగన్ మెడలో వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఆయన రాష్ట్రమంత్రి మండలి సమావేశం అనంతరం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ పేదల గురించి,వారి అభ్యున్నతి గురించి ఆలోచిస్తారన్నారు.మధ్యతరగతి జనం బాగుండాలని భావిస్తారన్నారు.ఆ దిశలోనే చర్యలుంటాయన్నారు.అందుకే జనగణన జరుగుతుందన్నారు.అనుకున్న నిర్దిష్ట లక్ష్యాలకు ఇది పూర్తవుతుందన్నారు,చంద్రబాబు ఎన్నడు పేదల సంక్షేమం పట్టదన్నారు.జనగణనకు అడ్డుపడాలని ప్రయత్నిస్తున్నాడన్నారు.ఆయనకు రాష్ట్ర ప్రజలు మరో పర్యాయం తీవ్రస్థాయిలో బదులు చెబుతారన్నారు.మంత్రి మండలి సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.ఆజేయూకెటికి రిజిస్ట్రార్ పోస్టు ఏర్పాటుకు అందులో భాగంగా నిర్ణయం తీసుకున్నామన్నారు.ఉద్యోగాల కల్పన విషయంలో తాము ప్రభుత్వ మంచి ఫలితాలను సాధించిందని మంత్రి వేణు స్పష్టం చేసారు .మహిళా చేయూతకు తమ ప్రభుత్వం పూర్తి స్థాయి ప్రయోజనం కల్పిస్తుందన్నారు.వారికి వచ్చే నెలల్లో రూ.5000లకుపైగా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు.

## రాష్ట్రంలో మొరాయిస్తున్న సర్వర్లు, ఆగిన రిజిస్ట్రేషన్‌సేవలు

**విజయవాడ, జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి.దాంతో రిజిస్ట్రేషన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. సర్వర్లు రెండు రోజులుగా మొరాయిస్తుండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి,.కాసేపు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనుకుంటే ఇంతలోనే సర్వర్లు పనిచేయడం లేదం టున్నారు. రిజిస్ట్రేషన్ సంబంధిత అప్లికేషను ఓపెన్ అవకపోవడంతో ప్రక్రియ ముందుకు కదలడం లేదు, బుధవారం సర్వర్లు పూర్తిగా షట్‌డౌన్ అయ్యాయి, సర్వర్లు షట్‌డౌన్ కావడంతో రిజిస్ట్రేషను సేవలు నిలిచిపోయాయి,దీంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు .విజయవాడ పటమట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రోజుకి 70 నుంచి 80 రిజిస్ట్రేషన్లు అవ్వాల్సి ఉంది.అయితే వాటిలో సగం కూడా అవ్వని పరిస్థితులున్నాయి,వారం రోజులుగా దాదాపు రాష్ట్రం అంతటా వివిధ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఇదే పరిస్థితి ఉందంటున్నారు.

## ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్ల ఊహించుకుంటున్నారు, నేను పార్టీ మారను : బాలినేని శ్రీనివాసరెడ్డి

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఊహించుకుని రాసుకుంటున్నారు. నేను పార్టీ మారుతున్నాని చేస్తున్న ప్రచారం అవాస్తవం మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అని కొట్టిపారేశారు.తాను పార్టీకి విధేయున్ని అన్నారు.కొన్ని అంశాలపై సీఎం జగన్‌తో తన మనోభావాలు పంచుకుంటా నన్నారు. తాను ఆయన అసంతృప్తితో ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో రావడం దారుణమన్నారు. తానేప్పుడు పార్టీ వ్యవహారాలు, తన అభిప్రాయాలను ఏ మీడియా దగ్గర మాట్లాడలేదన్నారాయన. ఒంగోలులో 25 వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేయాలనేది. నా ఆశ అన్నారు. ఎంపీ సీటు విషయంలో అన్ని నియోజవర్గాల అభ్యర్ధులకు బాగుంటుందనే మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోసం ప్రయత్నం చేశా. మిగతా నియోజకవర్గాల ఇంఛార్జీలు, ఎమ్మెల్యేలు పట్టీపట్టనట్లున్నారు. అధిష్టానం దృష్టిలో నేను ఒక్కడినే ప్రశ్నించినట్లవుతోంది. నేను అందరి శ్రేయస్సు కోసం అడుగుతున్నా. మిగతావాళ్లకు పట్టనప్పుడు నాకు మాత్రం ఎందుకు ? అని ప్రశ్నించారు తాను అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నా ఒంగోలు నియోజకవర్గ పేదల కోసం ప్రయత్నం చేసుకున్నా. వాళ్ల పట్టించుకొనప్పుడు నాకు మాత్రం ఎందుకు? అని ఎదురు ప్రశ్నించారు బాలినేని నేను సీఎం వైఎస్ జగన్ పిలిస్తే వెళ్లనన్నానని చెప్పటం కరెక్ట్ కాదన్నారు. నేనే పార్టీ మారుతున్నానని చేస్తున్న ప్రచాం అవాస్తవమన్న ఆయన నేను ఏ మీడియాతో మాట్లాడలేదు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఊహించుకుని రాసుకుంటున్నారు.

నేను ఒంగోలు ప్రజలకు ఇచ్చన మాట నిలబెట్టుకోవటం కోసం పనిచేస్తాను అని స్పష్టం చేశారు. ఇక ఏ ఎంపీ అభ్యర్థి వచ్చినా నాకు ఏ అభ్యంతరం లేదు. నా పని నేను చేసుకుంటానని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి.తెలిపారు.

# టెట్ దరఖాస్తులు నేటి నుంచి స్వీకరణ

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుంది.ఈ క్రమంలో రెండు పరీక్షలను విడివిడిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో టెట్ పరీక్షకు ఫిబ్రవరి ఒకటి నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా పరీక్షల షెడ్యూల్ నిర్ణయిస్తారు. ఒక వేళ టెట్‌కు దరఖాస్తులు భారీగా వస్తే పరీక్షల నిర్వహణకే 15 రోజులు పట్టే అవకాశం ఉంది. టెట్ తర్వాత 10-15 రోజులు కాస్త అటు ఇటుగా డీఎస్సీకి దరఖాస్తులు స్వీకరణ, అనతరం పరీక్షల నిర్వహణ చేపట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. మొత్తం 6 వేల పోస్టులను డీఎస్సీలో భర్తీ చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య, టెట్, డీఎస్సీకి సంబంధించి జనవరి 31న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపనున్నారు. అనంతరం వెనువెంటనే షెడ్యూల్ ప్రకటిస్తారు. మొదటి టెట్ నిర్వహించి ఫలితాలు ఇచ్చిన తర్వాత డీఎస్సా పరీక్ష నిర్వహించనున్నారు. కాగా డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.. ఈ సారి టెట్, డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ ఆధారంగా నిర్వహించనున్నారు. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటి) పోస్టులకు పేపర్-1, స్కూల్ అసిస్టెంట్లకు పేపర్-2 విడివిడిగా టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఎస్జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు డీఈడీ లేదా నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఓసీలకు ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు 45 శాతం మార్కులు ఉన్నవారు మాత్రమే టెట్ రాసేందుకు అర్హులు స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులైన అభ్యర్థులకు డిగ్రీలో 40 శాతం అర్హత మార్కులు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దీనిని ఈ ఒక్కసారి మాత్రమే అనుమతిస్తామని, తదుపరి జరిగే డీఎస్సీ పరీక్షలకు ఇది వర్తించదని స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2018లో చివరిసారిగా డీఎస్సీ నిర్వహించారు. అప్పట్లో మొత్తం 7,902 పోస్టులకు ప్రకటన ఇచ్చారు. ఈ పోస్టులకు 6.08 లక్షల మంది దరఖాసునత చేసుకున్నారు. గతంలో ఎస్జీటీ పోస్టులకు కూడా బీఈడీ చేసిన వారికి అర్హత కల్పించారు. దీంతో ఈ పోస్టులకు డీఎస్సీ, టెట్ కలిపి ఒకేసారి 100 మార్కులకు నిర్వహించారు. టీజీటీ వారికి ఆంగ్ల భాషలో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. అయితే ఈసారి మాత్రం టెట్, డీఎస్సీ పరీక్షలను విడివిడిగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## రాష్ట్రంలో 21 మంది అదనపు ఎస్పీ స్థాయి పోలీసు అధికారుల బదిలీ

**విజయవాడ, జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది అదనప ఎస్పీ స్థాయి అధికారులను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది.టిపి విఠలేశ్వరరావు క్రైమ్స్ ఎస్‌కెఎల్‌ను ఏసీబీ అడిషనల్ ఎస్పీగాను,తిప్పస్వామి అడ్మినిస్ట్రేటర్ ఎస్‌కెఎల్‌ను అప్పా అడిషినల్ ఎస్పీగాను,డీజీపీ కార్యాలయ పరిధిలో వెయిటింగ్‌లో ఉన్న ఐ.సుధాకర్‌ను కడప అడిషనల్ ఎస్పీగాను,ఎస్,వెంకటేశ్వరరావు ఎస్ఐబీ విజయనగరంను అడిషినల్ డీసీపీ విశాఖకు,డాక్టర్ ప్రేమ్ కాజల్ కాకినాడ అడిషినల్ ఎస్పీని శ్రీకాకుళంకు,పాడేరు ఎఎస్ఆర్ అనుసంధాన ఏసీబీ అడిషినల్ ఎస్పీ అనిల్‌కుమార్‌ను రాజమండ్రి అడిషినల్ ఎస్పీగాను,తూర్పుగోదావరి క్రైమ్స్ అడిషినల్ ఎస్పీని కృష్ణా జిల్లా అడిషినల్ ఏస్పీగాను,జీ.స్వప్నరాణి అడిషినల్ ఎస్పీని ఏలూరుకు,ఎంవీవీ భాస్కరరావును కాకినాడకు,వెయింటింగ్‌లో ఉన్న ఎవి సుబ్బరాజును చిత్తూరు అడిషినల్ ఎస్పీగాను,జీవి రమణమూర్తి డిసీపీ విజయవాడను గుంటూరు అడిషినల్ ఎస్పీగాను,సిహెచ్ లక్ష్మిపతిని పల్నాడు అడిషినల్‌ఎస్పీగాను, ఆర్.శ్రీహరిబాబు కృష్ణాను విజయవాడ సీటీఎఫ్‌కు,కె.సుప్రజన గుంటూరు అడ్మినిస్ట్రేషన్ నుంచి ఏసీబి అడిషినల్ ఏస్పీగాను,చిత్తూరు ఎస్ఇబీ ఎస్పీ శ్రీలక్ష్మిని కాకినాడకు,కడప నుంచి కె.ప్రవీణ్‌కుమార్‌ను నంద్యాల ఎఎస్పీగాను,జి,వెంకటరాముడిని నంద్యాల నుంచి కడపకు,టి.కనకరాజు వెయిటింగ్ నుంచి విజయవాడ అడిషినల్ డీసీపీ.బి.ఉమామహేశ్వరరావును శ్రీకాకుళం అడిషినల్ ఎస్పీగాను, నాగేంద్రుడును విశాఖ నుంచి అక్కడే ఏసీబీ అడిషినల్ ఎస్పీగా నియమిస్తున్నారు.

## జీరుపాలెంలో విషాదం - అనుమానాస్పదంగాచిన్నారి భవాని మృతి

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), జనవరి 31ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం మండలం జీరుపాలేం గ్రామంలో బుధవారం విషాదం చోటు చేసుకుంది. మత్స్యకార కుటుంబమైన ఒకే కుటుంబానికి చెందిన సికోటి భవాని (8) అనే చిన్నారి అక్కడికక్కడే మృతి చెందగా బర్రి లక్ష్మి (55), సికోటి సంధ్య (29), రాజు (10) అపస్మారకస్థితిలో పడి ఉన్నారు. భర్త నాగరాజు సముద్రంలో చేపల వేటకు వెళ్లే సమయంలో ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటనపై పలు అనుమానాలు రేకెత్తించాయి. వీరు విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు పుకార్లు పుట్టుకొచ్చాయి. చిన్నారి భవ్యశ్రీ సంఘటన స్థలంలోనే మృతి చెందగా అపస్మారక స్థితిలో పడి ఉన్న సికోటి రాజు, బర్రి లక్ష్మి, సికోటి సంధ్యలను హుటాహుటీనా శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి జెఆర్‌పురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి రామచంద్రరరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. జెఆర్‌పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో జీరుపాలేం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు గల కారణాలు ఏమై ఉంటాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రౌడీలతో భయభ్రాంతులకు గురిచేస్తున్న వైఎస్సార్సీ
### -రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం: 'కన్నా' ధ్వజం

**సత్తెనపల్లి (అచ్చంపేట-పల్నాడుజిల్లా), జనవరి 31, ప్రభాతవార్త :** ఎన్నికల సమయం రాబోతున్న తరుణంలో తప్పుడుకేసులు బనాయించి ఇబ్బంది పెట్టిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు నేడు రౌడీలు గూండాలు, తాగుబోతులతో అలజడులు సృష్టించి టిడిపి కేడర్‌ను భయంభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని పల్నాడుజిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు..



# గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘనస్వాగతం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 31, ప్రభాతవార్త:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం 13,14,మరియు 15 స్నాతకోత్సవాల్లో భాగంగా ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విచ్చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు డైట్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నందు జిల్లా కలెక్టర్ కె.మాధవీలత, ఇతర అధికారులు బుధవారం మధ్యాహ్నం గైట్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. తొలిసారి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి పుష్పగుచ్ఛాలు అందించిన స్వాగతం పలికారు. వారిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, వైస్ ఛాన్స్‌లర్ ప్రొ. కె.పద్మరాజు, ఆర్డీఓ ఏ.చైత్ర వర్షిణి, ఇతర అధికారులు, గైట్ కళాశాల ప్రతినిధులు, తదితరులు ఘన స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొని రాజమహేంద్రవరం నగరంలోని నన్నయ యూనివర్సిటీ అతిథి గృహానికి చేరుకున్నారు.

# ప్రజా సంక్షేమం,అభివృద్ధే వైఎస్సార్ కాంగ్రెస్ అజెండా

## ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



అభివృద్ధి పథకాలను ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాల వారి అభ్యున్నతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అజెండాగా పనిచేస్తోందని, మనదేశంలో ఏరాష్ట్రంలో కూడా జరుగని అభివృద్ధి పనులు మన రాష్ట్రంలోనే జరుగుతున్నాయని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టీటీడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురంలో మంగళవారం రూ.50 లక్షల ఎస్టీ నిధులతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్లను ప్రారంభించటంతోపాటు 100 మంది లబ్దిదారులకు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పట్టాలను విప్ ఉదయభాను పంపిణీచేశారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో రూ.1.61 కోట్లతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్బీకే కేంద్ర, తిరుమలగిరి నుండి చిల్లకల్లు వరకు ఏర్పాటుచేసిన రోడ్డు తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటుతో గ్రామ స్వరాజ్యానికి నాంది పలికిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. గడచిన ఐదేండ్ల కాలంలో నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వం అందించిన అభివృద్ధి-సంక్షేమ పథకాలతో తిరిగి అధికారానికి చేరువ చేస్తాయని ధీమా వ్యక్తంచేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన నందునే ప్రజల ముందుకు మరోసారి వస్తున్నామని అన్నారు.

**రానున్న ఎన్నికల్లో ఉదయభాను 25 వేల ఓట్ల మెజార్టీతో గెలవటం ఖాయం : కేశినేని నాని**

రెండు నెలల్లో రానున్న ఎన్నికల్లో సామినేని ఉదయభాను 25 వేల ఓట్లతో గెలుపొందటం ఖాయమని, అభివృద్ధి పనులు నిర్వహించటంలో ఉదయభానుకు సాటి మరొకరు లేరని విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. సోమవారం రాత్రి పట్టణశివారులోని బి కన్వెన్షన్ హాలులో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాబోవు ప్రభుత్వంలో ఉదయభానును మంత్రిగా చూస్తామన్నారు. జగ్గయ్యపేట చరిత్రలో నిలిచిపోయే ఉదయభానుకు ప్రజలు ఈ ఎన్నికల్లో విజయం అందించి మరింత అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ వద్ద ఎంపి నిధులు రూ.23 లక్షలతో ఏర్పాటుచేసిన 4 నీటి ట్యాంకర్లను, 2 కొత్త ట్రాక్టర్లను, 7వ వార్డు ఆర్టిసి కాలనీలో ఎంపి నిధులు రూ.70 లక్షలతో నిర్మించిన స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్ర భవనాన్ని, జగ్గయ్యపేట-చిల్లకల్లు మధ్య 5 కిలో మీటర్ల మేర రూ.1 కోటితో ఏర్పాటుచేసిన ఫోరలైన్ డివైడర్‌పై సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ప్రారంభించారు. ఒక్కొక్క స్తంభానికి రెండు లైట్లు వంతున 111 స్తంభాలకు 222 లైట్లను ఏర్పాటుచేశారు. కాగా కార్యక్రమంలో నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, కెడిసిసి బ్యాంక్ మాజీఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, బాజీ, మండవ శ్రీనివాసగౌడ్, లాహోరి బద్దునాయక్ తదితరులు పాల్గొన్నారు. యువనేత వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ ఘనంగా నిర్వహించారు.


CSB Bank
Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 13th February 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 30-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | NIDADAVOLU | RACHARLA CHAITANYA BABU | 4641799 | 2 | 566206.28 | 115 |
| 2 | NIDADAVOLU | MUPPIDI GOPIKRISHNA | 4642815 | 1 | 128652.59 | 27 |
| 3 | NIDADAVOLU | PUDI VIJAYASHANKAR | 4646034 | 2 | 99371.24 | 20.2 |
| 4 | NIDADAVOLU | VALLURI JEEVITHA ESWARI | 4672441 | 1 | 149461.53 | 31 |
| 5 | NIDADAVOLU | GUTAM VENKATESWARLU | 7355503 | 2 | 942570.26 | 191.3 |
| 6 | NIDADAVOLU | BHIMAVARAPU NAGENDRA | 7384384 | 2 | 405381.62 | 81.8 |
| 7 | NIDADAVOLU | VALLURI HANUMANTHU | 7400758 | 2 | 790881.18 | 163.8 |
| 8 | NIDADAVOLU | DARAPUREDDY SRIRAMA PRATAP | 7401469 | 2 | 477633.8 | 98.2 |
| 9 | NIDADAVOLU | VELICHETI VENKATA MURALI KUMAR | 7421368 | 2 | 1768475.8 | 357.3 |
| 10 | NIDADAVOLU | NERUKONDA BHARATHI | 7422502 | 2 | 57556.08 | 12.1 |
| 11 | NIDADAVOLU | NAGA VIJAYA KUMAR PENUMAKA | 7423115 | 1 | 155753.91 | 31.9 |
| 12 | NIDADAVOLU | ALLADI SRIHARI | 7433729 | 1 | 26888.18 | 5.4 |
| 13 | NIDADAVOLU | AMARTHI SUBRAHMANYAM | 7442666 | 2 | 327944.76 | 68.4 |
| 14 | NIDADAVOLU | NANDAMURI ANUSHA | 7443526 | 2 | 185266.19 | 37.6 |
| 15 | NIDADAVOLU | NARAYANAVARAPU PRASAD | 7468176 | 1 | 59946.91 | 14.8 |
| 16 | NIDADAVOLU | DHANISETTI RAMBABU | 7484821 | 3 | 815029.2 | 166.2 |
| 17 | NIDADAVOLU | KARINKI SAI KISHORE | 7491186 | 1 | 112493.42 | 22.7 |
| 18 | NIDADAVOLU | GAJULA VENKATA RATNAM | 7491201 | 1 | 45366.63 | 9.5 |
| 19 | NIDADAVOLU | BOLLAM SRINU | 7495826 | 3 | 892604.07 | 181.9 |
| 20 | NIDADAVOLU | GAJULA ANITHA LAKSHMI DEVI | 7501160 | 1 | 121959.61 | 24.6 |
| 21 | NIDADAVOLU | MARISETTI BUJJI BABU | 7535456 | 2 | 296735.07 | 73.9 |
| 22 | NIDADAVOLU | JALLA NARASIMHA MURTHY | 7554357 | 1 | 410004.45 | 83 |
| 23 | NIDADAVOLU | GEDDAM JAGADISH | 7585896 | 1 | 34748.3 | 7 |
| 24 | NIDADAVOLU | GADA RAMESH | 7597345 | 2 | 809276.25 | 198.5 |
| 25 | NIDADAVOLU | ALLURI ANIL VENKAT SIVA | 7612561 | 1 | 85192.65 | 20.2 |
| 26 | NIDADAVOLU | CHILI PRASANTH KUMAR | 7615076 | 1 | 260718.26 | 52.5 |
| 27 | NIDADAVOLU | BASAVANI VEERA VENKATA SATYANARAYANA | 7627299 | 1 | 583617.86 | 117.9 |
| 28 | NIDADAVOLU | UTCHINTLA BALA DURGA AJAYA KUMAR | 7632989 | 1 | 75754.8 | 16.3 |
| 29 | NIDADAVOLU | MARISETTI DURGA BHAVANI | 7634102 | 1 | 310808.13 | 75.8 |
| 30 | NIDADAVOLU | PATHAGOLUSULA SUDARSAN PRASAD | 7639463 | 2 | 498344.77 | 114.7 |
| 31 | NIDADAVOLU | OPPANGI DIVYA RAMADEVI | 7645027 | 1 | 153365.07 | 31.1 |
| 32 | NIDADAVOLU | M NARENDRA BABU | 7659997 | 1 | 168973.5 | 35.2 |
| 33 | NIDADAVOLU | GARAGA KOTESWARARAO | 7728916 | 1 | 249208.61 | 50.3 |
| 34 | NIDADAVOLU | CHOPPERLA PHANIKUMAR | 7740832 | 3 | 346103.53 | 73.9 |
| 35 | NIDADAVOLU | BHAVANA VENKATRAO | 7752806 | 1 | 189424.48 | 38.7 |
| 36 | ELURU | VADDEPALLI SANJEEVA RAO | 4581672 | 2 | 413352.81 | 88.4 |
| 37 | ELURU | YADLA RAJESH KUMAR | 4660644 | 1 | 60331.5 | 13.3 |
| 38 | ELURU | BOPPANA SRINIVASARAO | 4671358 | 1 | 135941.84 | 28 |
| 39 | ELURU | MUNNULA SUNDEEP | 4674056 | 1 | 211828.76 | 46.1 |
| 40 | ELURU | BAVIRI JAGADEESH | 4674393 | 1 | 38199.9 | 8.5 |
| 41 | ELURU | KONDE VINAY KUMAR | 7328219 | 1 | 237730.46 | 51.6 |
| 42 | ELURU | ELIPE NARESH | 7342054 | 1 | 18954.3 | 4 |
| 43 | ELURU | VEGI DURGARAO | 7346207 | 1 | 97864.4 | 31.9 |
| 44 | ELURU | NEKURI ANIL KUMAR | 7352851 | 1 | 171078.02 | 36.9 |
| 45 | ELURU | REMALLI MALLESWARA RAO | 7353751 | 1 | 34951.03 | 7.9 |
| 46 | ELURU | ALLAM MAHESH | 7356704 | 1 | 92433.88 | 20 |
| 47 | ELURU | CHETTE RAVI PRASAD | 7363262 | 1 | 20023.74 | 4.3 |
| 48 | ELURU | MEDIKONDA ARUNA KUMARI I | 7370969 | 1 | 441118.77 | 94.2 |
| 49 | ELURU | POKALA PRAVEEN KUMAR | 7373394 | 2 | 256319.33 | 55.8 |
| 50 | ELURU | GUDAPATI RAJESH | 7384484 | 1 | 28825.97 | 6.3 |
| 51 | ELURU | SANKA RAMADEVI | 7391352 | 1 | 453555.34 | 100.4 |
| 52 | ELURU | DASARI VENKATESH | 7391767 | 2 | 670649.59 | 144.6 |
| 53 | ELURU | GUNDUMOLU SATYANARAYANA | 7394317 | 1 | 521643.5 | 105.6 |
| 54 | ELURU | KOTTE LAVANYA | 7404640 | 1 | 190049.64 | 45.9 |
| 55 | ELURU | IMRAN MOHAMMED | 7427666 | 1 | 142202.61 | 30.5 |
| 56 | ELURU | PUVVALA HEMANTHA | 7428462 | 1 | 513916.85 | 111 |
| 57 | ELURU | YENUGULA HARSHA VARDHAN | 7431534 | 1 | 546824.75 | 116.1 |
| 58 | ELURU | CHILUKURI SRINIVASA RAO | 7431653 | 1 | 87315.21 | 19.1 |
| 59 | ELURU | YENUGULA DOONDI RAMYASREE | 7431671 | 1 | 134856.32 | 28.7 |
| 60 | ELURU | YASAM SIVA KUMARI | 7432060 | 1 | 63996.86 | 24 |
| 61 | ELURU | ANDHUGULA SAMUELU U | 7434341 | 1 | 209512.88 | 51.3 |
| 62 | ELURU | KAMINENI SAMBA SIVA RAO | 7438220 | 1 | 76139.02 | 16 |
| 63 | ELURU | SRINIVASA RAO NALLAJERLA | 7440681 | 1 | 720337.47 | 153.3 |
| 64 | ELURU | LOYI DHANA LAKSHMI | 7495274 | 1 | 361543.14 | 79.8 |
| 65 | ELURU | VUKKUM NAGA VENKATA SYAM PRASAD | 7529248 | 1 | 664028.69 | 136.5 |
| 66 | ELURU | VANDAVASI KISHAN KUMAR | 7529273 | 1 | 356911.78 | 74 |
| 67 | ELURU | VUKKUM RAJASEKHAR | 7529360 | 1 | 676959.33 | 139.2 |
| 68 | ELURU | NITTA MAHESH BABU | 7535675 | 1 | 122479.49 | 26.8 |
| 69 | ELURU | GUNNAM SIVA RATNALU | 7546804 | 1 | 66473 | 14.5 |
| 70 | ELURU | DUDIPALA NAGARAJU | 7554025 | 2 | 681471.16 | 161 |
| 71 | ELURU | GALLA RAJA KUMAR | 7581251 | 1 | 242226.54 | 50.5 |
| 72 | ELURU | KALAPALA SURESH BABU | 7605858 | 1 | 132635.26 | 27.3 |
| 73 | ELURU | YERRAMELLI PUNITH KUMAR | 7608719 | 1 | 47860.51 | 10 |
| 74 | ELURU | ATUKURI VIJAYA | 7615017 | 1 | 104864.55 | 22.6 |
| 75 | ELURU | PONNURI RAMESH | 7619887 | 2 | 265794.18 | 56.9 |
| 76 | ELURU | CHALLAGULLA VAYUNANDANA PRASAD | 7623532 | 4 | 1704806.4 | 355.4 |
| 77 | ELURU | BOBBURI SIVA | 7625898 | 1 | 78866.8 | 17.3 |
| 78 | ELURU | BONDILI SIVA SANKAR SINGH | 7630235 | 1 | 163625.4 | 34.2 |
| 79 | ELURU | DAGGU RAMANJANEYULU | 7631990 | 1 | 148999.47 | 32.6 |
| 80 | ELURU | KATTA ADHINARAYANA | 7632389 | 1 | 23291.9 | 5.1 |
| 81 | ELURU | NANI ADAPUREDDI | 7640782 | 3 | 376447.35 | 82.1 |
| 82 | ELURU | PINGALI MAHESH | 7641615 | 1 | 643703.81 | 155.8 |
| 83 | ELURU | CHALLAGULLA KARTHIK CHOWDARY | 7645960 | 1 | 666629.91 | 140.5 |
| 84 | ELURU | PESALA ROJA | 7653003 | 1 | 647829.54 | 134.1 |
| 85 | ELURU | PERUMALLA LAKSHMI GANA SEKHAR | 7662445 | 1 | 1077408.5 | 221.6 |
| 86 | ELURU | INTETI SUBBAYYA | 7663674 | 2 | 618106.58 | 128.2 |
| 87 | ELURU | BANDREDDY BHAGAT | 7688745 | 2 | 402777.34 | 87.2 |
| 88 | ELURU | TOORUBATLA DINESH | 7692992 | 1 | 146421.07 | 30.6 |
| 89 | ELURU | GHANTASALA RAJESH | 7694458 | 1 | 123924.81 | 26.1 |
| 90 | ELURU | KANDULA SUDHAKAR BABU | 7696073 | 1 | 262289.68 | 57.6 |
| 91 | ELURU | BOPPANA SUBHASHINI | 7698504 | 1 | 558407.39 | 115.5 |
| 92 | ELURU | SHEIK SAMEER | 7702270 | 2 | 30672.09 | 6.8 |
| 93 | ELURU | PERUMALLA VENKATA NARASIMHA RAO | 7707240 | 1 | 920311.43 | 189.3 |
| 94 | ELURU | PERUMALLA PADMA | 7707584 | 2 | 1415637.8 | 290.7 |
| 95 | ELURU | VEMURI LAKSHMI | 7716497 | 1 | 127469.04 | 27.3 |
| 96 | ELURU | CHALLA SRINIVASU | 7722462 | 2 | 531384.47 | 113.5 |
| 97 | ELURU | ANGADALA SATYANARAYANA | 7723467 | 1 | 291828.47 | 59.6 |
| 98 | ELURU | VEMIREDDI RAJENDRA PRASAD | 7723751 | 1 | 549953.32 | 113.5 |
| 99 | ELURU | SABBANI VENKATESWARA RAO | 7724592 | 1 | 220862.46 | 47.5 |
| 100 | ELURU | TOOTHIKA DURGA SYAM KUMAR | 7724819 | 1 | 119538.92 | 28.5 |
| 101 | ELURU | MAHAMAD KARIMA | 7730627 | 1 | 591533.49 | 141.1 |
| 102 | ELURU | SANDU UMAMAHESWARA RAO | 7731321 | 2 | 434392.96 | 92.2 |
| 103 | ELURU | PERUMALLA MOHAN KRISHNA PRASAD | 7734204 | 3 | 2401833.5 | 493.9 |
| 104 | ELURU | SAGGURTHI DHANAMJAYARAO | 7736719 | 1 | 558716.07 | 133.7 |
| 105 | ELURU | KOPPARTHI RAMAKRISHNA | 7738965 | 3 | 418403.23 | 102.5 |
| 106 | ELURU | SIRRA VINEELA SUDHARANI | 7745316 | 2 | 576869.75 | 121.2 |
| 107 | ELURU | NIMMALA UMA NAGA SATYANARAYANA MURTHY | 7751806 | 1 | 689933.72 | 141.9 |
| 108 | ELURU | DHANIKONDA SAI BABU | 7753368 | 1 | 662598.55 | 134.9 |
| 109 | ELURU | TATAPUDI CHANDRA RAO | 7753810 | 1 | 850632.85 | 177.6 |
| 110 | ELURU | TANUKONDA V N SATYAVATHI | 7754491 | 1 | 816129.84 | 175.5 |
| 111 | ELURU | TATAPUDI PREM KUMAR | 7754703 | 1 | 363994.26 | 76 |
| 112 | ELURU | ALLA SRINIVAS | 7756606 | 1 | 168372.29 | 37.1 |
| 113 | ELURU | PALLANTI SREENU | 7756929 | 1 | 515102.43 | 109.8 |
| 114 | TADEPALLIGUDEM | SIMHADRI KODANDA SARVA DEVI SATYA KALYANI | 4324188 | 1 | 356655.88 | 85.5 |
| 115 | TADEPALLIGUDEM | KAVALA SRINIVASA RAO | 4364316 | 1 | 116622.35 | 24 |
| 116 | TADEPALLIGUDEM | ANGARA NAGA LAKSHMI SAI SALLAJA | 4366546 | 1 | 52192.08 | 10.5 |
| 117 | TADEPALLIGUDEM | KARUPOTHU SUJATHA | 4390515 | 1 | 41443.55 | 8.5 |
| 118 | TADEPALLIGUDEM | YEPURI HANUMANTARAO | 7119056 | 1 | 67500.92 | 16.2 |
| 119 | TADEPALLIGUDEM | NETHALA RAJABABU BABU | 7355906 | 1 | 46982.05 | 9.6 |
| 120 | TADEPALLIGUDEM | VEDHALA PRAVIN KUMAR | 7356538 | 1 | 111042 | 22.5 |
| 121 | TADEPALLIGUDEM | AKULA CHENCCHAYAH | 7357340 | 1 | 254066.42 | 52.2 |
| 122 | TADEPALLIGUDEM | KAMBAMPATI SRINIVASARAO | 7358798 | 1 | 533120.91 | 108.8 |
| 123 | TADEPALLIGUDEM | YADLAPALLI NAGABABU | 7360230 | 1 | 393674.59 | 79.2 |
| 124 | TADEPALLIGUDEM | TANUKU VENKATA SUBRAHAMANYAM | 7370271 | 2 | 104457.12 | 23.3 |
| 125 | TADEPALLIGUDEM | MADEM VENKATESH | 7380639 | 2 | 245270.2 | 49.6 |
| 126 | TADEPALLIGUDEM | SHEIK REHMAN | 7381970 | 1 | 28936.29 | 5.9 |
| 127 | TADEPALLIGUDEM | CHINNAMSETTI DANESWARI ANNAPURNA | 7383488 | 1 | 35551.59 | 7.5 |
| 128 | TADEPALLIGUDEM | DULAM VENKATESWARA RAO | 7383634 | 1 | 120305.12 | 29 |
| 129 | TADEPALLIGUDEM | YARRAMSETTI NAGESWARA RAO | 7384240 | 1 | 17534.96 | 7 |
| 130 | TADEPALLIGUDEM | KOLLIPAKA RAMU | 7391933 | 1 | 326224.88 | 67.5 |
| 131 | TADEPALLIGUDEM | VENKATA DURGA PRASAD NALAM NALAM | 7397078 | 1 | 32689.83 | 7.4 |
| 132 | TADEPALLIGUDEM | MADIREDDY HANUMA RAVITEJA | 7408127 | 1 | 2510511.1 | 523 |
| 133 | TADEPALLIGUDEM | BADARALA SIVA RAMA SURYA NARAYANA | 7409028 | 1 | 560792.81 | 113.1 |
| 134 | TADEPALLIGUDEM | NAKKA SATISH | 7413015 | 1 | 81353.35 | 16.5 |
| 135 | TADEPALLIGUDEM | REDDY YEDUKONDALU | 7414861 | 1 | 177454.45 | 35.7 |
| 136 | TADEPALLIGUDEM | HEMANTH BAPIRAJU MADIREDDY | 7420680 | 1 | 107821.82 | 22 |
| 137 | TADEPALLIGUDEM | KONDETI SEKHAR BABU | 7420758 | 1 | 138753.61 | 28.2 |
| 138 | TADEPALLIGUDEM | BONIGE NANI | 7422206 | 1 | 249909.46 | 54.5 |
| 139 | TADEPALLIGUDEM | KAKITHA PUMA VENKATA SAI RAM | 7423153 | 1 | 92280.31 | 18.6 |
| 140 | TADEPALLIGUDEM | YATAM VENKATA VARALAXMI | 7430048 | 1 | 143061.13 | 29.5 |
| 141 | TADEPALLIGUDEM | TALLA NAGA RAJU | 7440755 | 1 | 185748.6 | 37.8 |
| 142 | TADEPALLIGUDEM | CHALLA SIVA DURGA VARA PRASAD | 7444221 | 1 | 92510.41 | 18.8 |
| 143 | TADEPALLIGUDEM | YANNETI VENKATALAKSHMI MRS | 7451910 | 2 | 425297.03 | 96.6 |
| 144 | TADEPALLIGUDEM | GONGALLAMUDI KRUPA | 7455490 | 1 | 215087.67 | 43.9 |
| 145 | TADEPALLIGUDEM | MUPPIDI CHAITANYA | 7489259 | 1 | 156455.83 | 38.6 |
| 146 | TADEPALLIGUDEM | GADESULA RAMAKRISHNA | 7493250 | 1 | 751786.79 | 153.7 |
| 147 | TADEPALLIGUDEM | NEKURI VENKATESU VENKATESU | 7497604 | 1 | 33342.11 | 7 |
| 148 | TADEPALLIGUDEM | CHOKKAPU SAI | 7521079 | 2 | 762387.37 | 163.8 |
| 149 | TADEPALLIGUDEM | MANNE SRINIVAS | 7524390 | 1 | 99464.02 | 20.1 |
| 150 | TADEPALLIGUDEM | KRISHNA RAO KATTA | 7524961 | 1 | 36970.57 | 7.5 |
| 151 | TADEPALLIGUDEM | BODDURI DURGAPRASAD | 7525822 | 1 | 253623.56 | 51.5 |
| 152 | TADEPALLIGUDEM | DHAMMA LEELA SUDHEER KUMAR | 7530461 | 1 | 94388.44 | 19 |
| 153 | TADEPALLIGUDEM | TANETI PRADEEP KUMAR | 7540003 | 1 | 44013.87 | 8.9 |
| 154 | TADEPALLIGUDEM | PASUPULETI KONDALA RAO | 7542288 | 1 | 18716.42 | 3.8 |
| 155 | TADEPALLIGUDEM | GADAPU SATISH KUMAR | 7546113 | 1 | 94409.11 | 19 |
| 156 | TADEPALLIGUDEM | YEPURI THULASI | 7552672 | 1 | 234876.7 | 48.3 |
| 157 | TADEPALLIGUDEM | CHALAPAKA VENKAT NAGESWAR RAO | 7555336 | 1 | 192250.45 | 39 |
| 158 | TADEPALLIGUDEM | PECHETTI HEMANTH SRINIVAS | 7555590 | 1 | 34537.63 | 7 |
| 159 | TADEPALLIGUDEM | MANDALA KAMAL KUMAR | 7569637 | 2 | 480198.29 | 98.3 |
| 160 | TADEPALLIGUDEM | LAKSHMANA RAO METTAPALLI | 7602288 | 1 | 110766.69 | 23 |
| 161 | TADEPALLIGUDEM | PEDDIREDDY NAGABALUSUKUMARI | 7603490 | 1 | 193005.34 | 39.2 |
| 162 | TADEPALLIGUDEM | MURA RAJESH | 7615203 | 1 | 101816.67 | 24.5 |
| 163 | TADEPALLIGUDEM | UNDI DURGA BHAVANI | 7619055 | 1 | 1114441.2 | 226.8 |
| 164 | TADEPALLIGUDEM | GADAPU VENKATA RAMESH | 7619282 | 2 | 313173.66 | 64.1 |
| 165 | TADEPALLIGUDEM | YARAKALA NETI RAJU | 7624074 | 1 | 138513.71 | 28 |
| 166 | TADEPALLIGUDEM | CHINTAPALLI PADMARAO | 7625434 | 3 | 238820.97 | 48.7 |
| 167 | TADEPALLIGUDEM | PALURI PHANINDRA | 7633226 | 2 | 559068.09 | 114.1 |
| 168 | TADEPALLIGUDEM | DANGETI SHANMUKHA SRI VYSHNAVI | 7636498 | 4 | 1386380.2 | 282.9 |
| 169 | TADEPALLIGUDEM | BADARALA VIGNESHWARA RAMARAO | 7643576 | 1 | 553660.59 | 114 |
| 170 | TADEPALLIGUDEM | MADDIPATI RAVI TEJA | 7660093 | 1 | 382175.79 | 78 |
| 171 | TADEPALLIGUDEM | PRATHIPATI LOKARAJU | 7675198 | 1 | 261562.44 | 53.5 |
| 172 | TADEPALLIGUDEM | NITTA CHANDRA SEKHAR | 7684778 | 1 | 294356.61 | 60.6 |
| 173 | TADEPALLIGUDEM | NITTA SYAMPRASAD | 7693687 | 1 | 322004.4 | 66.6 |
| 174 | TADEPALLIGUDEM | DULAM TATAJI | 7702125 | 2 | 134581.08 | 27.1 |
| 175 | TADEPALLIGUDEM | DATTI SAI MOHAN | 7727120 | 1 | 75562.03 | 15.3 |
| 176 | TADEPALLIGUDEM | PENUMAKA ASHOK | 7730063 | 1 | 113891 | 23 |
| 177 | TADEPALLIGUDEM | JALADI NARESH | 7730520 | 1 | 36665.98 | 7.4 |
| 178 | TADEPALLIGUDEM | THUPAKULA KRISHNA VENI | 7734055 | 1 | 38775.11 | 7.8 |
| 179 | TADEPALLIGUDEM | JUTRU VIKRAM | 7736691 | 1 | 460394.08 | 110.6 |
| 180 | TADEPALLIGUDEM | MUNAGALA NAGA VENKATA JITENDRA KUMAR | 7738550 | 1 | 307728.46 | 62.3 |
| 181 | TADEPALLIGUDEM | MADDALA SRINUVASA RAO | 7738991 | 2 | 376199.5 | 76.3 |
| 182 | TADEPALLIGUDEM | MADIREDDY NAGA BHAGYA VEERA LAKSHMI KUMARI | 7740154 | 1 | 2243619.5 | 461 |
| 183 | TADEPALLIGUDEM | MUPPIDI VAMSI PRAKASH | 7740752 | 1 | 116960.13 | 23.7 |
| 184 | TADEPALLIGUDEM | BURUGULA BHANU SRINIVAS | 7745886 | 1 | 329464.73 | 67 |
| 185 | TADEPALLIGUDEM | POTTURI NARASABABU | 7749620 | 1 | 66772.41 | 15.9 |
| 186 | TADEPALLIGUDEM | KONDETI KOTA DURGA RAO | 7755600 | 1 | 576255.91 | 125 |
| 187 | AKIVIDU | GODI PRIYA HARINI | 4313266 | 1 | 65746.13 | 13.4 |
| 188 | AKIVIDU | MADDA SUNIL SUVARNA KUMAR | 4542453 | 1 | 71259.93 | 14.5 |
| 189 | AKIVIDU | ALAJANGI LAKSHMI | 4548469 | 1 | 75524.8 | 15.5 |
| 190 | AKIVIDU | SAGIRAJU SRINIVASA RAJU | 4558680 | 1 | 114306.94 | 23.5 |
| 191 | AKIVIDU | TAMMISETTI AJAY | 4569426 | 1 | 134274.17 | 27.6 |
| 192 | AKIVIDU | YARRAMSETTI NAGA SESHUKUMARI | 4570148 | 2 | 920231.41 | 185.5 |
| 193 | AKIVIDU | KAMMILI SATYAVANI | 4616606 | 1 | 67406.77 | 13.7 |
| 194 | AKIVIDU | ZILLA NAGA BABU | 4636002 | 1 | 60758.82 | 12.4 |
| 195 | AKIVIDU | SAGIRAJU CHAITANYA VARMA | 4644885 | 1 | 178784.96 | 37.8 |
| 196 | AKIVIDU | PUPPALA JYOSTNA SRI KAVYA | 4645868 | 1 | 72323.58 | 14.6 |
| 197 | AKIVIDU | DONTALA RATNAKUMAR | 4645942 | 1 | 49745.1 | 10.1 |
| 198 | AKIVIDU | KAMATHAM ARUNA KUMAR | 4654485 | 1 | 101923.07 | 20.6 |
| 199 | AKIVIDU | NANDYALA SIRISHA | 4654896 | 1 | 74220.08 | 15 |
| 200 | AKIVIDU | NANGEDDA NARENDRA BABU | 4658333 | 1 | 43748.14 | 9 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

WEST GODAVARI | 01 February 2024

వార్త

చెడును ఉపేక్షించడం అంటే మంచిని నిర్లక్ష్యం చేయడం అన్నమాట.

-టాల్‌స్టాయ్

# ప్రమాదాలకు అంతం లేదా?

ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు వందలు కాదు. దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని ప్రభుత్వం ఎంత చెబుతున్నా, ఎన్ని సమీక్షా సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తాడన్నభరోసా లేకుండాపోతున్నది. అభివృద్ధికి సోపానాలుగా వర్థిల్లాల్సిన రహదారులు వికలాంగామో వీరస్వర్గమో అన్నట్లుగా దాపురించాయి. దేశవ్యాప్తంగా చూసినా ప్రమాదాల సంఖ్యభారీ స్థాయిలోనే జరుగుతున్నది. యేటా సరాసరి రెండు లక్షల యాభైవేల మంది వరకు మృత్యువాతపడుతున్నట్లు అధికార లెక్కలు చెబుతున్నాయి. గతపదేళ్లలో దేశవ్యాప్తంగా దాదాపు పదమూడులక్షల మందికిపైగా మరణించగా, యాభైలక్షల మందికిపైగా గాయపడినట్లు అంచనా. ప్రపంచంలోనే మొత్తం వాహనాల్లో ఒక్కశాతం కలిగి ఉన్న ఇండియాలో రోడ్డుప్రమాదాల్లో మాత్రం పది శాతానికి పైగా చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నది. రోడ్డు ప్రమాదాల వల్ల భారత్‌కు యేటా లక్షాముప్పైవేల కోట్ల రూపాయలకుపైగా నష్టంవాటిల్లుతున్నట్లు అంచనా. తెలుగు రాష్ట్రాల్లో కూడా జరుగుతున్న ప్రమాదాలు తక్కువేమీ కాదు. యేడాది యేడాదికి పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో ఈసంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందంటున్నారు. భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి గత పదేళ్లలో లక్షకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్నమానసిక వేదన వర్ణనాతీతం. ఆదివారం రాత్రి అద్దంకి నార్కెట్‌పల్లి రహదారిపై జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు చిన్నారులతోసహా ఆరుగురు మృతిచెందారు. దైవదర్శనానికి వెళ్లి వస్తూ మరో ఐదు, పదినిమిషాల్లో ఇంటికి చేరుకుంటున్నారన్న సమయంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొనడంతో కారు పల్టీకొట్టి అక్కడికక్కడే ఐదుగురు మరణించగా ఆస్పత్రిలో మరో చిన్నారి మరణించింది. ఇలా నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాల్లో అమాయకులు బలైపోతున్నారు. ఈ ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు జరగడం లేదనిపిస్తుంది. అలాని సమీక్షలకు, సమావేశాలకు కొదవ లేదు. జనవరి 15 నుంచి ఫిబ్రవరి 15వరకు రోడ్డు భద్రతా మాసాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. సోమవారం తెలంగాణ డిజిపి రవి గుప్తా ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణకు సమిష్టిగాకృషి చేయాల్సిన అవసరాన్ని గురించి జిల్లా ఎస్పీలకు, ఇతర అధికారులకు దిశానిర్దేశనం చేశారు. రోడ్డు భద్రతా మాసాన్ని కేవలం ఒక నెలకే పరిమితం చేయకుండా నిరంతరం అమలు చేసేందుకు కృషి చేయాలని డిజిపి పిలుపునిచ్చారు. ఇప్పుడే కాదు ఎన్నోసార్లు భద్రతా మాసోత్సవాలు జరపడమేకాదు. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు లేక ప్రమాదాల్లో పెద్దలు చనిపోయినప్పుడు నేతలు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. అనేక తర్జనభర్జనల అనంతరం రోడ్‌సేఫ్టీ ఆథారిటీని కూడా ఏర్పాటు చేశారు. డిజిపి స్థాయిగల అధికారిని అక్కడ నియమించారు. గత రెండు, మూడు దశాబ్దాలుగా అక్కడ ఉన్నతాధికారిని నియమిస్తున్నా సిబ్బందిని, నిధులు యేటా ఇవ్వడం విస్మరించారు. ఆ విభాగం నామమాత్రంగానే మిగిలిపోతున్నది. ఒకరకంగా చెప్పాలంటే కూర్చోబెట్టి యేటా లక్షలాది రూపాయల జీతం ఇస్తున్నారనే చెప్పొచ్చు. చివరకు రోడ్‌సేఫ్టీ ఆథారిటీ పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే తమ కక్షలు తీర్చుకోవడానికి పనిష్మెంట్ కింద అక్కడ పోస్టింగ్ ఇస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అది వాస్తవం కూడా. ఇక దేశస్థాయిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి అధ్యక్షతన 2005లో కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ భద్రతా ట్రాఫిక్ నియంత్రణ బోర్డును, జాతీయ రోడ్డు భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తూ ఆ కమిటీ 2007లో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఆ మేరకు కేంద్ర కేబినెట్ 2010లో జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత కూడా చట్టంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చారు. భారీగా జరిమానాలు విధించే విధంగా రూపకల్పన చేశారు. కానీ అవేమీ క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విధానంలో సమగ్రమైన మార్పులు తీసుకురావాలి. దీనికితోడు మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై పటిష్టమైన చర్యలు చేపట్టాలి. దేశంలో జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తులో జరుగుతున్నవే. ఈ విషయంలో అనేక అధ్యయనాల్లోనూ పరిశీలనల్లోనూ వెలుగుచూశాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నివారణ చర్యలు తీసుకోకపోతే మృతుల సంఖ్య ఊహించని విధంగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆర్టీఐ విభాగంలో అవినీతిపై, మధ్యదళారీ వ్యవస్థపై ఉక్కుపాదం మోపాలి. ఇష్టానుసారంగా రవాణాను నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావనపోవాలి. కొన్నివిదేశాల్లో లాగా మొదటితప్పుకు ఒక హెచ్చరిక, రెండో తప్పుకు మూడు నెలల లైసెన్స్ సస్పెన్షన్. ఆ తర్వాత అలాగే చేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలను అమలు చేయాలి. రోడ్‌సేఫ్టీ ఆథారిటీకి సిబ్బందిని, నిధులను కేటాయించి మరింత పటిష్టపరచాలి. మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. అప్పుడే కొంతమేరకైనా ఆశించిన ఫలితాలు లభిస్తాయి. మరణాల సంఖ్య తగ్గుతుంది.

> పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నాని పాల్కీవాలా

> వినియోగించుకుంటే పుస్తకాలంత మంచివి ఏవీ లేవు. సరిగ్గా వినియోగించుకోకపోతే వాటంత చెడ్డవీ మరేమీ లేవు.



వివేకానందుడు

# ప్రజావాక్కు



## లౌడ్ స్పీకర్లతో ఇబ్బంది

రాష్ట్రంలోని వివిధ మతాలకు చెందిన ప్రార్థనా మందిరాలలో లౌడ్ స్పీకర్లు చేసే శబ్దాలు అంతా ఇంతా కాదు. ప్రజలకుఎంతోఇబ్బంది కలిగిస్తున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, పసిపిల్లలు, గుండెజబ్బులు గలవారు. ఇతర వ్యాధిగ్రస్తులుపడే బాధలు వర్ణనాతీతం. తెల్లవారు జామునవాలుగు గంటలు మొదలు రాత్రి పదకొండు గంటల వరకు, ముఖ్యమైన రోజుల్లో అర్ధరాత్రి దాటిన వరకుసాగుతుంది. దేవునిపై భక్తి ఉండటం తప్పు కాదు. శబ్దకాలుష్యం నేరం. నిశ్శబ్దంగా లేదా మైకులు లేకుండా ప్రార్థనలు, భజనలు, పూజలు చేసుకోవచ్చు. అంతేగాని బహిరంగంగా మైకులుపెట్టి మితిమీరిన శబ్దంతో పాటలు పాడటం, భజనలు చేయడం ప్రార్థనలు చేయడం వలన ప్రజలలో చికాకు కలిగించడమే కాకుండా ఉన్న భక్తిని పోగొడుతుంది. ఎంతో మందిని గుండె జబ్బులు, మానసిక వ్యాధులకు గురిచేస్తుంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## అదనంగా ఆర్టీసీ బస్సులు నడపాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంవల్ల మహిళలు, ప్రయాణికులు సరైన సమయానికి బస్సులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సులకోసం గంటల తరబడి వేచి చూడటం జరుగుతుంది. దీంతో ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, స్కూల్ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. బస్సులలో మహిళలు సీట్ల కోసం ఘర్షణ పడుతున్న సందర్భాలు చూస్తున్నాం. పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కడంతో బస్సు అదుపు తప్పి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చూస్తున్నాం. కావున వీటి అన్నిటికిని పరిష్కారం అదనంగా బస్సులు నడపడమే రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన పని.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్

## పేలుడు పదార్థాల నిల్వను అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా పేలుడు పదార్థాలు నిల్వచేసే గోదాములు అనేక చోట్ల నిర్వహించబడుతున్నాయి. పేలుడు పదార్థాల నిల్వ చేసే గోదాముల పట్ల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు లేకపోలేదు. ఈ గోదాముల నిర్వహణ పట్ల విధి విధానాలు, నియమనిబంధనలు ప్రకటించాలి.

- కె.నాగరాజు, నల్గొండ జిల్లా

## అవినీతిని అంతమొందించాలి

ఈ మధ్యకాలంలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు బరితెగించి ప్రజల నుండి ప్రభుత్వం ద్వారా తీసుకునే వేలాది రూపాయల వేతనాలు చాలక, మరీ కక్కృతికి, అత్యాశకుపోయి మామూళ్ల మత్తులో జోగాడుతున్న వైనం ఈ సమాజానికి సంబంధించి అత్యంత సిగ్గుచేటైనా, జుగుప్సాకరమైన విషయం. ఒక విధంగా చెప్పాలంటే వీరి వ్యవహారశైలిని చూస్తే అత్యంత బాధ్యాతాయుతమైన, గౌరవకరమైన వృత్తిలో కొనసాగుతూ కూడా వారి పవిత్ర వృత్తికి మచ్చ తెచ్చేలా, కళంకం వచ్చేలా ఇలా నానా గడ్డి మేస్తుండటం ఏ మేరకు, ఎంత మేరకు సబబో ఒక్కసారి వారి మనస్సాక్షిని ప్రశ్నించుకుంటే బాగుంటుంది. అయితే ఇలాంటి మితిమీరిన లంచం తీసుకునే ప్రభుత్వ అధికారులు ఉన్న నేటిసమాజంలో కూడా తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ తమ వృత్తిని దైవప్రదంగా భావిస్తూ, నీతి, నిజాయితీ, నడుచుకునే ప్రభుత్వ ఉద్యోగులకు సైతం కొదువ లేదు. కాసులకు కక్కృతిపడేకొంతమంది ప్రభుత్వఉద్యోగుల మూలాన మొత్తం ప్రభుత్వ వ్యవస్థనే అప్రతిష్టపాలు చేస్తున్నారు.

-బుగ్గనమధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## ప్లాస్టిక్‌తో పర్యావరణానికి హాని

ఇటీవల కాలంలో ప్రపంచంలో ముఖ్యంగా మనదేశంలో ప్లాస్టిక్ వ్యర్థల వలన పర్యావరణం దెబ్బతింటుంది. ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వలన కలుషితం అయ్యే అవకాశం ఉంది. ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలు మిగిల్చిపారేయడం వలన అవి గోవులు, బర్రెలు తినిచనిపోతున్నాయి. కూల్‌డ్రింగ్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తాగి ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నారు. అవి అలాగే పేరుకొనిపోయి పర్యావరణం దెబ్బతింటుంది. కావునా ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్ రాజు, సూర్యాపేటజిల్లా

## ప్రజాయుద్ధ నౌక

జీవిత కాలం ప్రజల కోసం పోరాడిన ప్రజల మనిషి గద్దర్. ప్రత్యేక తెలంగాణ కోసం ఆట, పాట, మాట అందించినవారు. వెన్నులో తుపాకీ గుండు మోస్తూ ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసినారు. ప్రభుత్వం గద్దర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలి. చాలా చోట్ల కొన్ని విగ్రహాలను దుండగులు ధ్వంసం చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రజల ఆవేశాన్ని విగ్రహాల మీద చూపించకూడదు.

-రంగు శశిగౌడ్, సిద్దిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ధరల పెరుగుదలను నియంత్రించలేరా?

**వ్యవసాయ రంగంలో స్వతంత్ర విధానాలు అమలు జరిపి దేశ ప్రజల ఆహార అవసరాలను తీర్చేవిధంగా కాకుండా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుకూలమైన వ్యవసాయ విధానాలు అమలు జరపడం వల్లే పప్పు, నూనె గింజల్లో స్వయం సమృద్ధి లేకపోవడానికి కారణమైంది. 1970దాకా పెద్దఎత్తున బియ్యాన్ని దిగుమతి చేసుకుంటే నేడు పప్పులు, నూనెలు అదే తరహాలో దిగమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పప్పులు, నూనెల కొరత, దిగుమతుల వలన వాటి ధరలు నిరంతరంనపెరుగుతూ సామాన్య కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయి.**

బొల్లిముంత సాంబశివరావు

ఆయుధాలే కాదు ఆహార ధాన్యాలకు కూడా విదేశాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితులను నేడు దేశం ఎదుర్కొంటున్నది. అధికార మార్పిడి జరిగిన దగ్గర నుండి పాలక ప్రభుత్వాలను వ్యవసాయ రంగంలో స్వతంత్ర విధానాలు అమలు జరిపి దేశ ప్రజల ఆహార అవసరాలను తీర్చేవిధంగా కాకుండా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుకూలమైన వ్యవసాయ విధానాలు అమలు జరపడం వల్లే పప్పు, నూనె గింజల్లో స్వయం సమృద్ధి లేకపోవడానికి కారణమైంది. 1970దాకా పెద్దఎత్తున బియ్యాన్ని దిగుమతి చేసుకుంటే నేడు పప్పులు, నూనెలు అదే తరహాలో దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పప్పులు, నూనెల కొరత, దిగుమతుల వలన వాటి ధరలునిరంతరంనపెరుగుతూ సామాన్యకుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయి. దేశంలో ప్రతి కుటుంబం తప్పని సరిగా కందిపప్పును ఆహారంలో వినియోగిస్తాయి. పేదలకు సామాన్యులకు లభించే పోషకాహారకందిపప్పే. ఇప్పుడు ఆ కందిపప్పు కూడా వారికి అందుబాటులో లేని విధంగా ధర పెరుగుతూ సంపన్న వర్గాలకే పరిమితమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. నాలుగైదు సంవత్సరాల క్రితం60 లేక 70 రూపాయలకు లభించిన కందిపప్పు నిరంతరం పెరుగూతూ నేడు కిలో 180 రూపాలకు చేరింది. 2023 ఫిబ్రవరి సీజన్‌లో 90 నుండి 100 రూపాయల ధర ఉన్న కందిపప్పు జూన్‌లో రూ.135 పెరిగి నేడు 185 రూపాయలకు ధర ఎగబాగికింది. మారుమూల ప్రాంతాల్లో 200 రూపాయలకు, మినపపప్పు 80 నుండి 120, మేలురకం 160 దాకా కిలోధర పలుకుతున్నది. సెనగపప్పు కూడా 70నుండి 100రూపాయలకు చేరింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు దేశంలో కంది సాగు 40.20 లక్షల ఎకరాలుగా ఉంటే, అందులో 11% కంటే ఎక్కువగా సాగు విస్తీర్ణత తగ్గింది. ఆంధ్రప్రదేశ్‌లో 12 లక్షలు, తెలంగాణలో 6లక్షల ఎకరాల్లో మాత్రమే కంది సాగుతున్నది. ఇది గత విస్తీర్ణత కన్నా తక్కువ. తెలుగు రాష్ట్రాలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో కూడా కందిపంట సాగు చేస్తున్నారు. కందిసాగు విస్తీర్ణత తగ్గటానికి ఆ పంటపై రైతాంగానికి న్యాయమైన ధర లభించకపోవటమే. 2018లో దేశంలో మొత్తం కందిపప్పు ఉత్పత్తి 43 లక్షల టన్నులు ఉండగా 2023లో 34 లక్షల టన్నులకు పడిపోయింది. 2022-23 పంటసీజన్లో కందిపప్పు ఉత్పత్తి లక్ష్యం45.50 లక్షల టన్నులుగా ఉండగా ఉత్పత్తి మాత్రం 34.30 లక్షలుగా ఉంది. ఫలితంగా భారతవార్షిక పప్పుధాన్యాల వినియోగంలో 15శాతం దిగుమతి చేసుకుంటుండగా, 2020-21లో 24.66 లక్ష టన్నుల పప్పులను దిగుమతి చేసుకుంటే, 2021-22 లో 26.99 లక్షల టన్నుల పప్పులను దిగుమతి చేసుకున్నాం. కందిపప్పు కనీస దిగుమతి ధరను 351 రూపాయలకు పెంచమని సెంట్రల్ అరెకానట్ అండ్ కోకో మార్కెటింగ్ అండ్ ప్రాసెసింగ్ ఆపరేటివ్(క్యాంప్కో) లిమిటెడ్ కోరగా అందుకు కేంద్రంఆమోదం తెలిపింది. ఇదే కాకుండా కందిపప్పు, మినపపప్పు దిగుమతులపై 2025 వరకు ఎటువంటి ఆంక్షలు ఉండవని ప్రభుత్వం పేర్కొన్నది. ఫలితంగా దేశీయ మార్కెట్లో కందిపప్పు ధర పెరుగుతూ ఉంది. దేశ అవసరాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని పండించి బియ్యం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామని చెప్పే దేశ పాలకులు, అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందం ప్రకారం విదేశాల నుంచి బియ్యం దిగుమతి చేసుకోవటాన్ని ఎందుకు మభ్యపెడుతున్నారు. దేశంలో బియ్యం ధరలుఎందుకు పెరుగుతున్నాయో కూడా చెప్పటం లేదు. దేశ అవసరాలనుమించి ధాన్యం ఉత్పత్తి జరిగి బియ్యం ఎగుమతి స్థాయికి చేరినప్పుడు బియ్యం ధరలు తగ్గాలి గాని పెరగకూడదుగదా! ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. కోట్లాది మంది ప్రజలు ఆకలితో ఎందుకు అలమటిస్తున్నారు. 2022లో గోధుమ ఎగుమతులను, 2023లో బియ్యం ఎగుమతులపై నిషేధం ఎందుకు విధించారు అన్న ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావటంలేదు.



2018లో కిలో 40రూపాయలు ఉన్న మేలు రకం బియ్యం ఇప్పుడు 58 రూపాయలకు ఎందుకు చేరింది. ప్రైవేట్ మార్కెట్లో 75కేజీల మేలు రకం ధాన్యం బస్తాకు 2వేల ధర ప్రస్తుతం లభిస్తున్నది. బస్తాకి 45కేజీల పాలీష్ బియ్యం లభిస్తుంది. కేజీ 45 రూపాయలు పడుతుంది. వ్యాపారులకు మూడు రూపాయలు కలిపినా 48 రూపాయలకు మించదు. మార్కెట్లో మాత్రం వినియోగదారులు 58 రూపాయలు చెల్లిస్తున్నారు. అంటేవ్యాపారులకు మూడు రూపాయలు కలిపినా 48 రూపాయలు మించదు. మార్కెట్లో మాత్రం వినియోగదారులు 58రూపాయలు చెల్లిస్తున్నారు. అంటే కేజీపై అదనంగా వినియోగదారుల నుంచి 10 రూపాయలు వ్యాపారులు పొందుతున్నారు. దీనిప్రకారం బస్తాధాన్యంపై వ్యాపారులు 450 రూపాయలు ప్రజల నుంచి కాజేస్తున్నారు. ఈ దోపిడీని పాలకులు ఎందుకు అరికట్టలేకపోతున్నారు. మద్దతు ధర ప్రకారమైతే మేలురకం బియ్యం కేజీ 35రూపాయలకే ప్రజలకు అందించవచ్చు. ఆ పని ప్రభుత్వాలు ఎందుకు చేయటం లేదు. వంట నూనెల ఉత్పత్తిలో భారతదేశం చాలావెనుకబడి ఉంది. అవసరమైన వినియోగంలో 56% పైగా నూనెలు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. పామాయిల్ దిగుమతిలో 50% పైగా ఇండోనేషియా, మలేషియాల నుండి వస్తున్నది. 2022లో 80వేల కోట్ల విలువైన 1కోటి మెట్రిక్ టన్నులను ముడి పామాయిల్‌ను భారతదేశం దిగుమతి చేసుకుంది. దేశంలో 3లక్షల టన్నుల పామాయిల్ ఉత్పత్తి మాత్రమే జరుగుతున్నది. ఉక్రెయిన్, రష్యా, బ్రెజిల్ దేశాల నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్, యుఎస్ నుండి సోయాబిన్ దిగుమతి చేసుకుంటున్నాము. పామాయిల్ దిగుమతులు పెరగటానికి ప్రధాన కారణం ఎగుమతి దేశాలైన ఇండోనేషియా, మలేషియాలు అక్కడి పరిశ్రమలకు పెద్దఎత్తున ప్రోత్సాహం కల్పిస్తున్నాయి. ఇతర దేశాలకన్నా తక్కువ రేటుకు ఎగుమతి చేస్తున్నాయి. ఇది కాక ప్రపంచంలోనే ప్రముఖంగా కూరగాయల కొనుగోలు దారుగా భారత్ ఉంది. నూనెలకు ఎక్కువగా దిగుమతులపై ఆధారపడటం వలన అంతర్జాతీయమార్కెట్లో వీటి ధరలు ఆధారపడి ఉన్నాయి. మార్కెట్ ధరలను తమ ప్రయోజనాలకు అనుకూలంగా బడా అంతర్జాతీయ వ్యాపార సంస్థలు ధరలను నిర్ణయిస్తున్నాయి. వాటి ప్రయోజనాలు కోసమే అప్పుడప్పుడు ధరలు తగ్గించినట్లు ప్రచారం చేస్తున్నాయి. అందులో భాగంగా భారత్‌లో నేడు ధరల తగ్గింపు ప్రచారం. తగ్గింపు ప్రచారం కొన్నిసంస్థలు లీటరు పైనా రూ. 15 నుంచి 30తగ్గించినట్లు ప్రచారం చేస్తున్నాయి. 2021లో సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ 190నుంచి 200, పామాయిల్ 160 నుంచి 170 వరకు ధర పెరిగింది. 2023 మేలో కూడా సన్‌ఫ్లవర్ ఆయిల్ 180 రూపాయల ధర ఉంది. ప్రస్తుతం దాని ధర తగ్గిన మాట వాస్తవమే. వంట గ్యాస్ ధర 700 పెంచి రెండు వందలు తగ్గించునట్లు ప్రచారం చేసినట్లుగానే, వంట నూనెల ధరలు బాగా పెంచి 20 రూపాయలు తగ్గిందని చెబితే అది వంచన మాత్రమే. కొద్ది రోజుల్లోనే అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పెరిగాయనే పేరుతో దేశంలో వంటనూనెల ధరలు తిరిగి పెరుతాయనటంలో సందేహానికి ఆస్కారం లేదు. అపరాలు, బియ్యం, నూనెలధరలు పెరగటానికి పాలకప్రభుత్వాలు అనుకరిసున్న విధానాలు, పంటల సమతుల్యత లోపించుట మౌలికకారణం అన్నది అర్థం కావాలి. 1970 దాకా గ్రామీణ రైతు కుటుంబాలు నూనెలు, పప్పులు, బియ్యం విషయంలో స్వయం సమృద్ధికలిగి ఉన్నారు. ధాన్యంతోపాటు కంది, మినుము, పెసర, నువ్వులు, ఆవాల పంటలుపండించేవారు. ధాన్యంతో పాటు, కందులు, మినుములు సంవత్సరానికి సరిపోను ఇంట్లో నిల్వచేసుకునేవారు. బయట మార్కెట్లో చాలా తక్కువమంది మాత్రమే కొనుగోలు చేసేవారు. రాయలసీమ, ఇతర గరువు నేలల ప్రాంతాల్లో వేరుశనగ పండించేవారు. నూతనంగా ఆర్థిక విధాల ప్రవేశంలో పంటల సమతుల్యత స్థానాన్నే ఎగుమతికి అవసరమైన వాణిజ్య ధరలు పెరుగుతున్నాయి. నూనె గింజల సేద్యం విస్తీర్ణత, ఉత్పత్తి పెరగకపోవటం వలన దేశంలో వంటనూనెల కొరత ఏర్పడి దిగుమతులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని ఫలితమే నూనెధరల పెరుగుదల. దేశంలో అన్ని రకాల సాధారణ బియ్యం ఎగుమతులపై నిషేధం విధించి, మేలు రకాల బియ్యం ఎగుమతికి అనుమతించటమే దేశంలోని దాని ధరల పెరుగుదలకు కారణమైంది. దేశ ప్రయోజనాలకు అనుకూలమైన సొంత వ్యవసాయ విధానాలు అమలుజరిపి, ఆహార పంటల సమతుల్యత పాటించి, మేలురకమైన విత్తనాలతో కందులు, మినుములు, వేరుశనగ, సన్‌ఫ్లవర్ ఆయిల్, నువ్వుల పంట విస్తీర్ణత పెంచి, వాటి దిగుబడులు పెరిగేలా చేసి స్వయం సమృద్ధిని సాధించినప్పుడే పప్పుల, నూనెల ధరలు తగ్గుతాయి. ఇందుకోసం ప్రజలు ఉద్యమించాలి. •

# నిధుల లేమితో నీరుగారిపోతున్న బాలల సంరక్షణ!

సంపతి రమేశ్

జాతికి నిజమైన సంపద బాలలే. కావున వీరి భావితరానికి బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అందుకు వారి ఎదుగుదలకు కావలసిన వనరులను సమకూర్చాలి. అప్పుడే ఉత్తమ పౌరసమాజం నిర్మితమవుతుంది. బాలల హక్కుల సంరక్షణ జరగాలంటే వారికి శారీరక, మానసిక ఒత్తిడి నుంచి రక్షణ కల్పించాలి. అంతేకాకుండా పౌర, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ హక్కులు కల్పించి వారి ఉన్నతికి తోడ్పడాలి. ముఖ్యంగా బాలల మనుగడకు ప్రభుత్వాలు సమకూర్చే నాణ్యమైన ఆహారం, ఆరోగ్యం, విద్య, వినోదం, అభివృద్ధి, కుటుంబ జీవనంపై ఆధారపడి ఉంటుంది. దీనికై బడ్జెట్లో నిధులుకేటాయింపే కీలకం కానుంది. గత కొన్ని సంవత్సరాలుగా బాలలకు జరిగే కేటాయింపు, ఖర్చుల మధ్య అంతరాలు ఏర్పడుతున్నాయి. మరోవైపు వారి వారి పథకాలను హేతుబద్ధీకరించడం ఆందోళన కలిగిస్తుంది. 2016లో నేషనల్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఫర్ చిల్డ్రన్ బాలల సంక్షేమానికి కనీసం ఐదుశాతం కేంద్రబడ్జెట్లో ఖర్చు చేయాలని సిఫార్సు చేసింది. అయినప్పటికీ ఖర్చులు, కేటాయింపులు 2.3 నుండి 3.4 శాతం వరకు ఉన్నాయని విశ్లేషకుల అంచనా. కావున ఇప్పటికైనా వారిపట్ల కొనసాగుతున్న దుర్విచక్షణను రూపుమాపడానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని బాలల హక్కుల ఉద్యమకారుల ప్రధాన డిమాండ్. భారతదేశ విషయానికి వస్తే బాలల అభివృద్ధికి భారత రాజ్యాంగం, చట్టాలు వాళ్ల హక్కులకు ప్రత్యేక రక్షణలను కల్పించింది. అయినప్పటికీ బాలల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది. తాజాగా జాతీయ నేరగణాంక సంస్థ విడుదల చేసిన నివేదికల్ని పరిశీలిస్తే ఆ కుటుంబాలు ఎంతగాఆవేదన చెందుతున్నాయో స్పష్టమవుతోంది. దేశంలో 2018తర్వాత అదృశ్యమైపోతున్న చిన్నారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. జాతీయ నేర రికార్డుల బ్యూరో తాజా నివేదిక ప్రకారం 2017-18 నుండి 2022 -23 మధ్య ఐదుసంవత్సరాలలో 47 వేల మంది చిన్నారుల ఆచూకీ తెలియడం లేదు. వారిలో 71.4 శాతంమంది మైనర్ బాలికలేనని ఆ నివేదిక తెలిపింది. అంతేకాకుండా కనీసం అవసరాలను పొందలేని పిల్లలసంఖ్య కూడా నేటికీ తాండవిస్తోంది. దీని ప్రభావం పిల్లలపై తీవ్రంగాపడింది. భారతదేశ జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే 2019-20 ప్రకారం ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సుఉన్న పిల్లల్లో 35.5శాతం ఎదుగుదల లోపం, 19.3 శాతం బలహీనంగా, 32.1 శాతం తక్కువ బరువుతో ఉన్నట్లు పేర్కొంది. బాలల పోషణకు సరైన రీతిలో నిధుల కేటాయింపు జరగకపోవడమే దీనికి కారణం. పాఠశాలకు వెళ్లే పిల్లల్లో అత్యధికులు శారీరక దృఢత్వం లేకుండా బలహీనంగా ఉంటున్నారని ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన స్పోర్ట్స్ విలేజ్ దేశవ్యాప్త సర్వేలో వెల్లడించింది. ఈ క్రమంలో బాలల శారీరక, మానసిక అభివృద్ధికి మరిన్ని చర్యలకు శ్రీకారం చుట్టి వారి భావి జీవితానికి బాటలు వేయాలి. అధిక జనాభాగల భారతదేశం బాలలహక్కులను సంరక్షణ నిధులతో ముడిపడిఉంది. మొత్తం జనాభాలో 37శాతం బాలలున్నారు. ముఖ్యంగా అందరికీ ఉచిత విద్య, వైద్య అవకాశాలు మెరుగుపరచడానికి ప్రస్తుతం ఉన్న చట్టాల, విధానాలను పునఃసమీక్షించాలి. పిల్లలను పేదరికం నుండి విముక్తి చేయడానికి కుటుంబ సామాజిక భద్రత పథకాలపె ఆడపిల్లల అభివద్ధికి ప్రత్యేక ప్రాధాన్యంఇవ్వాలి. ఒత్తిడి, భయం, అభద్రత తదితర ప్రతికూల ప్రభావాలు తొలగించి సానుకూల దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రత్యేక కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించడానికి మంచి నాణ్యతతో కూడిన మధ్యాహ్నభోజన సౌకర్యం కల్పించాలి. దీనికై ఇప్పుడున్న నిధుల కన్నా అధికంగా కేటాయింపు జరగాలి. పిల్లల్లోదాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, నైపుణ్యాన్ని పెంపొందించే విద్యను అందించాలి. బాలల హక్కుల సంరక్షణకు మరిన్ని చట్టాలుచేసి పటిష్టంగా అమలుపరచాలి. బాలల సంరక్షణ కోసంపోక్సో చట్టం 2012, బాలల న్యాయ చట్టం 2015, బాల హక్కుల పరిరక్షణ కమిషన్ 2005 లాంటివి ఉన్నాయి. వీటిని పటిష్టంగా అమలుపరచాలి. •

# స్మగ్లింగ్ నిరోధంలో తీరరక్షణ దళం పాత్ర కీలకం

రామ కిష్టయ్య సంగనభట్ల

భారత తీర రక్షణ దళం నావికాదళం, మత్స్యశాఖ, రెవెన్యూశాఖ కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాల సహకారంతో పనిచేస్తుంది. 1977 ఫిబ్రవరి 1వ తేదీన భారత తీర రక్షణ దళం ఉనికిలోకి వచ్చింది. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ కావడం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి, తీర గస్తీకి నౌకదళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలింగ్ సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికాదళాన్నిపిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం, నౌక వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీర రక్షణ దళ స్థాపన కోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్ర సేవలను అందించడానికి ప్రతిపాదించింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికాదళం, భారత వైమానిక దళం భాగస్వామ్యంతో నాగ్‌చౌదురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగస్టు 1971లో భారతదేశంలోని విస్తారమైన తీరప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ షిప్పింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించడానికి సమర్థవంతమైన, సుసంపన్నమైన రక్షణశక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది సంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం, స్మగ్లింగ్ నిరోధక, చట్ట అమలు పనుల కోసం భారత నావికా దళానికి చెందిన సిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికాదళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్ర నాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేశారు. రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ అవశ్యకతను, దానిస్థాపనలో నేవీ సహాయాన్ని అందించాల్సిన అవసరాన్ని వివరించారు. అడ్మిరల్ కోహ్లీ సిఫారసుపై రక్షణ కార్యదర్శి 1974 ఆగస్టు 31న కేబినెట్ కార్యదర్శికి నోట్ సమర్పించారు. పర్యవసానంగా 1974 సెప్టెంబరులో భారత మంత్రివర్గం ఖుస్రోఫరాముర్జ్ రుస్తాంజీ అధ్యక్షతన రుస్తాంజీ కమిటీని ఏర్పాటుచేసింది. నేవీ, వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత, చట్టం అమలులో అంతరాలను పరిశీలించడానికి భారత నావికాదళం, కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాలు, బొంబయి హై నుండి చమురు ఆవిష్కరణ, సముద్ర చట్ట అమలు, రక్షణ సేవ అవసరాన్ని మరింతనొక్కి చెప్పింది. ఈ కమిటీ 31జులై 1975న రక్షణ మంత్రిత్వ శాఖలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈసేవను హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరాగాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పుపట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వశాఖ కింద ఉంచడానికి రుస్తాంజీ కమిటీ అసలు సిఫార్సును అంగీకరించాలని నిర్ణయించుకున్నారు. 1 ఫిబ్రవరి 1977న తాత్కాలిక ఇండియన్ కోస్ట్‌గార్డ్ అమలులోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టలు, ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదలీ చేయబడ్డాయి. కోస్ట్‌గార్డ్ చట్టంలో రక్షణదళం విధులు అధికారికంగా నిర్వచించబడ్డాయి. దీనికి భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికా దళానికి చెందిన వైస్ అడ్మిరల్ వి.ఎ కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జీదేశాయ్ గార్డ్‌ఆఫ్ ఆనర్‌ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయడానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు. కాని ఆర్థిక వనరుల సంక్షోభం కారణంగా ఈప్రణాళిక పూర్తి లక్ష్యంనెరవేరలేదు. ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారికంగా 18ఆగస్టు 1978న భారత పార్లమెంట్ కోస్ట్‌గార్డ్ చట్టం, 1978 చేత స్థాపించబడింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఒక ప్రత్యేక సముద్రనేవీ చట్టం కలిగిఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ రక్షణ మంత్రిత్వశాఖ కింద పనిచేస్తుంది. ఇది భారతదేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ (ఐ.సి.జి)ప్రపంచంలోని ఇతర కోస్ట్‌గార్డ్‌లతో కలిసి సమన్వయంతో పనిచేస్తుంది. మే 2005లో పాకిస్థాన్, మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీతో సంబంధాలు ఏర్పరచుకోవడానికి ఐసిజి అంగీకరించింది. 2006లో ఇండియన్ కోస్ట్‌గార్డ్ తన జపనీస్, కొరియన్ సహచరులతో కలిసి కార్యకలాపాలు నిర్వహించింది. 2008ముంబై దాడుల తరువాత భారత ప్రభుత్వం ఐసిజి ఫోర్స్ ఆస్తులు, మౌలిక సదుపాయాలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టర్ జనరల్ కోస్టల్ కమాండ్ తీర భద్రతకు సంబంధించిన అన్నివిషయాలలో కేంద్ర, రాష్ట్రసంస్థల మధ్య సమన్వయానికి బాధ్యత వహిస్తారు. కృత్రిమద్వీపాల రక్షణ, సముద్రంలో మత్స్యకారులు, నావికులకు రక్షణ, సహాయం, కాలుష్య నియంత్రణతో సహా సముద్ర పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ, తీరం గురించి శాస్త్రీయ సమాచార సేకరణ, స్మగ్లింగ్ నిరోధక చర్యలలో కస్టమ్స్ శాఖ, ఇతర అధికారులకు సహాయం, రక్షణ ప్రాదేశిక, అంతర్జాతీయ జలాల్లో చట్టం అమలు, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తుంది. •



# రాహుల్ జోడోయాత్ర వాహనంపై రాళ్లు




## వెనుక అద్దం పగిలినా అదే వాహనంపై రాహుల్ యాత్ర

**పాట్నా, జనవరి 31:** భారత్‌జోడో న్యాయ్ యాత్రలో రాహుల్‌ప్రయాణిస్తున్న కారు విండ్‌షీల్డ్ పగిలిపోవడంతో యాత్రకు కొంతమేర ఆటంకాలు ఏర్పడ్డాయి. కటిహార్‌లోని డిఎస్ కళాశాల సమీపంలో ఉత్సాహం ఎక్కువయిన కార్యకర్తలు వాహనం చుట్టూచేరి నినాదాలు చేయడంతోను, కారు అద్దాలను గుద్దుతూ నాయకుడు కావాలన్న నినాదాలు పెరిగి పోవడంతో కారు విండ్‌షీల్డ్ పగిలింది. అయినా కూడా రాహుల్‌గాంధీ అదే వాహనం టాప్‌పై కూర్చుని యాత్రను కొనసాగించారు. రాహుల్ ప్రయాణిస్తున్న కారుపై రాళ్లురువ్వారని, పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో ఈ సంఘటన జరిగిందని, ఇదంతా యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనేనని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ ఆధిర్‌రంజన్‌చౌదరి మాట్లాడుతూ మాల్దాలోని హరిశ్చంనరదాపూర్ ప్రాంతంలో గుర్తు తెలీని పురుషులు రాహుల్ కాన్వాయ్‌పై రాళ్లురువారని ఆరోపించారు. వాహనం వెనుక అద్దం రాళ్ల తాకిడికి పూర్తిగా పగిలిపోయిందని ఇది ఎంతమాత్రం ఆమోద యోగ్యం కాదని చౌదరి అన్నారు. బీహార్‌లో ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఇండియా కూటమికి విఘాతం కలిగిస్తాయని భావించినా యాత్రకు భారీ ఎత్తున స్పందన లభించింది. పార్టీ నాయకుడు జైరామ్‌రమేష్ యాత్రకు లభించిన ఆదరణనుచూసి విస్మయాన్ని వ్యక్తంచేసారు. బీహార్ రాజకీయాల్లో ఒక్కసారిగా నితీష్‌కుమార్‌చేసిన జంపింగ్‌కు కూటమి కుదుపునపడింది. పూర్ణియాలో హాజరయిన కార్యకర్తలుప్రజలనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడుతూ నితీష్‌కుమార్ మళ్లీ ఎన్డీయే కూటమిలోకి వెళ్లడంపై మాట్లాడుతూ బీహార్ రాజకీయాల వాస్తవరంగులు అర్థం అవుతున్నాయన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రం నుంచి ఒత్తిళ్లు పెరగడం వల్లనే ఆయన జెండా మార్చారని సామాజిక న్యాయ సాధనలో నితీష్‌కుమార్ బీహార్‌కే కాదు జాతీయ రాజకీయాలకు సైతం ఎంతమాత్రం అవసరం లేదని అన్నారు. పూర్ణియా తర్వాతనుంచి ఆరారియా జిల్లాలోని అంబేద్కర్‌చౌక్‌నుంచి మళ్లీ యాత్రను కొనసాగించారు. కటిహార్‌లో రోడ్‌షోతోపాటు మార్గం పొడవునా లభించిన జనాదరణకు కాంగ్రెస్ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.



# సోరెన్ 'అదృశ్యం' వెనుక కేజ్రీవాల్

## బిజెపి తీవ్ర ఆరోపణలు

**రాంచీ, జనవరి 31:** కొన్ని గంటల పాటు కనిపించకుండా పోయిన జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తిరిగి రాంచీ చేరుకోవడంపై బిజెపి విమర్శలు గుప్పించింది. ఆయన ఢిల్లీ నుంచి రాంచీకి వచ్చేందుకు సిఎం అరవింద్ కేజ్రీవాల్ సహాయం చేసినట్లు ఆ పార్టీ నేత నిషికాంత్ దూబే ఆరోపించారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరెన్‌ను విచారించేందుకు ఇడి అధికారులు ఢిల్లీలోని ఆయన నివాసానికి సోమవారం వచ్చారు. రాత్రి వరకు ఎదురుచూసినా ఆయన రాలేదు. దీంతో ఆయనకు చెందిన రెండు కార్లు, రూ.36 లక్షల నగదు, కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకుని అధికారులు వెళ్లిపోయారు. ఆ తర్వాత ఢిల్లీ నుంచి రాంచీకి సోరెన్ చేరుకున్నారు. సంకీర్ణ ప్రభుత్వ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. 'హేమంత్ సోరెన్ తిరిగి రాంచీ చేరుకోవడానికి సిఎం అరవింద్-కేజ్రీవాల్ సహాయం చేసినట్లు మాకు సమాచారం అందింది.
ఢిల్లీ నుంచి వారణాసికి చేరుకున్న సోరెన్‌ను అక్కడి నుంచి జార్ఖండ్ మంత్రి ఒకరు రాంచీకి తీసుకెళ్లారు' అని ఎక్స్‌లో నిషికాంత్ దూబే ఆరోపించారు. ఇద్దరు నేతలు కలిసి కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సోరెన్ ఏర్పాటు చేసిన సమావేశానికి 35 మంది ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారని, ఆయన సతీమణి కల్పనా సోరెన్‌కు సిఎం బాధ్యతలను అప్పగించే ప్రతిపాదనపై సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదని పేర్కొన్నారు.



# బస్సు, ట్రక్కు ఢీ 19 మంది మృతి

**మెక్సికో, జనవరి 31:** మెక్సికోలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకుంది. ఓ బస్సు, ట్రక్కు ఢీకొన్న ఘటనలో 19 మంది మరణించారు. మరో 18 మంది గాయపడ్డారు. దీంతో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వివరాల్లో వెళితే, ఉత్తర మెక్సికోలోని సినలోవాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, ట్రక్కు ఢీకొనడం వల్ల 19 మంది మృతి చెందగా, మరో 22మంది గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 43 మంది ప్రయాణికులు ఉన్నారు. కాగా పసిఫిక్ తీర రాష్ట్రం సినాలోవాలోని జాతీయ రహదారిపై సరుకులను రవాణా చేసే ట్రక్కు, బస్సు ఢీ కొనడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రమాద ఘట నకు సంబంధించి సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

# వీసాలమోసాలకు అమెరికా చెక్!




**వాషింగ్టన్, జనవరి 31:** హెచ్‌వన్‌బీ వీసాల రిజిస్ట్రేషన్‌ప్రక్రియలో మోసాలను అరికట్టేందుకు అగ్రరాజ్యం అమెరికా కీలకనిర్ణయం తీసుకుంది. 2025 ఆర్థిక సంవత్సరానికి జారీచేసే వీసాల ఎంపికప్రక్రియకు కొత్త నిబంధనలు ప్రకటించింది. ఇకపై ఒక లబ్దిదారు బహుళ దరఖాస్తులు చేసుకున్నా ఒకే దరఖాస్తుగా పరిగణిస్తారు. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో సంబంధం లేకుండా దరఖాస్తుదారులందరికీ సమాన అవకాశాలు కల్పించడంకోసం ఈ కేంద్రీకృత ఎంపిక ప్రక్రియ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా పౌరసత్వ వలస సేవల విభాగం యుఎస్‌ఐసిఎస్ వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను మొదలయ్యే వీసాల రిజిస్ట్రేషన్‌ప్రక్రియలో ఈ నిబంధనలను అమలుచేయనున్నారు. అంతే కాకుండాప్రతి లబ్దిదారు సరైన పాస్‌పోర్టు వివరాలు ప్రయాణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. తప్పుడు సమాచారం ఇస్తే ఆ పిటిషన్లను తిరస్కరించే లేదా రద్దుచేసే అధికారం యుఎస్‌సిఐఎస్‌కు ఉంది. పాస్‌పోర్టు, ఇతర గుర్తింపు వివరాల ఆధారంగా దరఖాస్తుదారడి రిజిస్ట్రేషన్‌ను పరిగణనలోనికి తీసుకుంటారు. హెచ్‌వన్ వీసాలకోసం మొదటి రిజిస్ట్రేషన్ పీరియడ్ మార్చి ఆరునుంచి మార్చి 22వరకూ కొనసాగుతుంది.
ఈ వ్యవధిలో పిటిషనర్లు, సంస్థలు రిజిస్ట్రేషన్ దరఖాస్తు రుసుము చెల్లింపులకోసం తప్పనిసరిగా యుఎస్‌సిఐఎస్ ఆన్‌లైన్ అకౌంట్‌ను వినియోగించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 28 నుంచి కంపెనీలు తమ ఖాతాలు తెరుచుకునేందుకు అనుమతిస్తారు. ఫామ్ ఐ129, నాన్ క్యాప్‌హెచ్‌వన్‌బి పిటిషన్లకోసం ఫామ్ ఐ907 పత్రాలను ఆన్‌లైన్‌లోనమోదుచేయాల్సి ఉంటుందని యుఎస్‌సిఐఎస్ వెల్లడించింది. వృత్తి నిపుణులకు ప్రతి ఏడాదిపరిమిత సంఖ్యలో హెచ్‌వన్‌బీ వీసాలుజారీచేసానతరు. ఇందుకోసం ఏటా కొత్తగా దాదాపు 65 వేల వీసాలతోపాటు అమెరికాలో మాస్టర్స్ డిగ్రీకోసం మరో 20 వేల వీసాలను కేటాయిస్తారు. అమెరికాలో కొంత కాలం ఉండేందుకు ఇచ్చే హెచ్‌వన్‌బీ వీసాలు పొందేవారిలో ఎక్కువగా భారతీయులే ఉంటారు. కంప్యూటరైజ్డ్ లాటరీ విధానంతో వీటిని జారీచేస్తుంటారు. గత కొంతకాలంగా ఈ విధానాన్ని కొందరు దుర్వినియోగంచేస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. గత ఏడాది ఈ వీసాలకోసం ఏకంగడా 7.80 లక్షల దరఖాస్తులువచ్చాయి. ఒకే లబ్దిదారుని తరఫున బహుళ రిజిస్ట్రేషన్లు సమర్పించి కొన్ని సంస్థలు లాటరీ విదానంలో అనుచితప్రయోజనం పొందేందుకు యత్నిస్తున్నాయి. దీనితో వీటిని అరికట్టేందుకు తాజా నిబంధనలు తీసుకువచ్చారు.

# ప్రధాని మోడీ 190 అడుగుల కాంస్య విగ్రహం!

**న్యూఢిల్లీ, జనవరి 31:** దేశంలో ఎన్నో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎన్నో వంతెనలను కూడా ప్రధాని ప్రారంభించారు. దేశంలో తొలిసారిగా ప్రధాని మోడీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. అది కూడా 190 అడుగుల కాంస్య విగ్రహం. 200 కోట్ల రూపాయలతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ఈ విగ్రహం మొత్తం 60 అడుగుల పీఠభాగంతో కలుపుకొని విగ్రహం ఎత్తు 250 అడుగులు ఉంటుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై తనకున్న అభిమానాన్ని అస్సాంకు చెందిన ఓ వ్యాపారవేత్త ఈ విధంగా తీర్చుకుంటున్నారు. మోడీపై తనకున్న అభిమానంతో 190 అడుగుల ఎత్తైన ప్రధాని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సోమవారమే ఆ వ్యాపారవేత్త భూమి పూజ కూడా ప్రారంభించారు. అస్సాంకి చెందిన వ్యాపారవేత్త నవీన్‌చంద్ర బోరా. గువాహటి నగరానికి సమీపంలో ఉన్న తన స్థలంలోనే ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. దీని శంకుస్థాపన కార్యక్రమాన్ని కూడా ఆయన మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ విగ్రహం మెడ భాగంలో అస్సాం సంస్కృతికి చిహ్నంగా గమోసా ఉంటుందని నవీన్‌చంద్ర బోరా తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన వివరాలతో గత సంవత్సరం ప్రధాని కార్యాలయానికి లేఖ కూడా పంపినట్లు ఆయన చెప్పారు. నవీన్‌చంద్ర బోరా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వీరాభిమాని. ఆయన చేతుల మీదుగా 2016లో ప్రశంసాపత్రాన్ని కూడా అందుకోవడం జరిగింది. ఆ సమయంలోనే మోడీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సొంతడబ్బులతో, గౌహతిలోని జలుక్‌బరిలోని బస్టాండ్ సమీపంలోని తన సొంత స్థలంలో ఈ విగ్రహ ఏర్పాటుకు ఆయన పనులు ప్రారంభించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరవుతారని ఆశిస్తున్నానని నవీన్‌చంద్ర వెల్లడించారు.


# రాజ్యసభ ఎంపిగా రెండు సార్లు ప్రమాణం చేసిన స్వాతి మలివాల్



**న్యూఢిల్లీ,జనవరి 31:**ఆమ్ ఆద్మీ పార్టీ నేత, డిసిడబ్ల్యూ మాజీ చీఫ్ స్వాతి మలివాల్ పార్లమెంటు సభ్యురాలిగా రాజ్యసభలో బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిరోజు ఆమె ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ, ఒకసారి కాకుండా రెండుసార్లు ప్రమాణం చేయాల్సి వచ్చింది. తొలుత ప్రమాణ స్వీకారం అనంతరం చివర్లో 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ స్వాతి మలివాల్ ముగించారు. దీనిపై బిజెపినేత పీయూష్ గోయల్ అభ్యంతరం వ్యక్తం చేశారు.దీంతో ఆమె ప్రమాణ స్వీకారాన్ని రద్దు చేశారు. అనంతరం సభా విధానాలకు అనుగుణంగా స్వాతి మలివాల్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగి ఢిల్లీ రాజ్యసభ ఎన్నికల్లో అప్ అభ్యర్థిగా స్వాతి మలివాల్ ఆ పార్టీ నిలబెట్టగా, ఆమె ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో భారీ హిమపాతం

## అటల్ టన్నెల్ వద్ద 300 మందిని రక్షించిన పోలీసులు



**సిమ్లా, జనవరి 31:** భారీ హిమపాతం కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోహతంగ్‌లోని అటల్ టన్నెల్ సౌత్ పోర్టల్ సమీపంలో భారీ మంచు కారణంగా చిక్కుకుపోయిన దాదాపు 300 మంది పర్యాటకులను పోలీసులు రక్షించారు. ఎటిఆర్ సౌత్ పోర్టల్ సమీపంలో దాదాపు 50 వాహనాలు, ఒక హిమాచల్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సు చిక్కుకుపోయాయి. వీటిలో దాదాపు 300 మంది పర్యాటకులుఉన్నారని, ఈ క్రమంలో ఎటిఆర్ నుంచి వాళ్లను ఖాళీ చేయించినట్లు కులు ఎస్పీ సాక్షివర్మ తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లో తనతోపాటు మనాలీ ఎస్డీఎం, తహసీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సహా ఇతర అధికారులు పాల్గొన్నట్లు చెప్పారు. అంతకుముందు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 3 వరకూ హిమాచల్‌ప్రదేశ్‌లోని ఎత్తైన ప్రాంతాలలో భారీ హిమపాతం, వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. ఫలితంగా లాహౌల్, స్పితి, కిన్నౌర్, చంబా, కులు, మండి, సిర్మౌర్, సిమ్లా జిల్లాల్లోని ఎత్తైన ప్రాంతాలు సిమ్లా, పరిసర ప్రాంతాలలో భారీ హిమపాతం, వర్షాలు కురిసే అవకాశం ఉందని ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని దిగువ కొండలు, మైదానాల్లోనూ ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే ఛాన్స్ ఉందని, ఎత్తైన పర్వతాల్లోని పలుప్రాంతాల్లో ఈ కాలంలో ఈదురు గాలులను రావచ్చని అంచనా వేసింది. రాబోయే ఆరు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని ఎత్తైన ప్రాంతాలలో వర్షం కురిసే అవకాశం ఉంది. జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీల్లో చంబా, లాహౌల్,స్పితి, కిన్నౌర్, కులు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ మంచు కురిసే అవకాశం ఉంది. ఈ ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశాం. కాంగ్రా, బిలాస్‌పూర్, సిమ్లా జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశాలు ఉన్నాయని ఐఎండి సీనియర్ శాస్త్రవేత్త సందీప్‌కుమార్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఇండిగో విమానం రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం

**న్యూఢిల్లీ, జనవరి 31:** ఇండిగో విమానం ఆలసనయం అవడంతో కొందరు ప్రయాణికులు ఢిల్లీ ఎయిర్‌పోర్టులో నిరసనకు దిగారు.ఈ దృశ్యాలు వైరల్‌గా మారాయి. దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రమంలో కొందరు ప్రయాణికులు బుధవారం నిరసనకు దిగి ఎయిర్‌లైన్‌సకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేవగఢ్‌కు వెళ్లాల్సిన ఇండో విమానం ఆలసనయకాకడమే ఇందుకు కారణం.ఢిల్లీ నుంచి ఝార్ఖండ్‌లోని దేవగడ్‌కు బుధవారం విమానం వెళ్లాల్సి ఉంది. కొన్ని కారణాలవల్ల రద్దు చేయడంతో ప్రయాణికులు నిరసరకు దిగడంతో గందరగోళ వాతావరణం నెలకొంది. దీనిపై ఎయిర్‌పోర్టు అధికారులు స్పందిస్తూ ఎయిర్‌పోర్ట్ టేకాఫ్, ల్యాండింగ్ జరుగుతున్న ప్పుడు క్యాట్ త్రీలో లేని విమానాలకు సమస్యలు తలెత్తవచ్చు. ప్రయాణీకులు ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించి సమాచారం తెలుసుకోవాలని కోరు తున్నాం. అసౌకర్యానికి చింతిస్తుంది. ఇటీవల పొగమంచు కారణంగా విమానాల అంతరాయం కలిగిన టేకాఫన ఆలస్యంకావడంతో ఓ ప్రయాణి కుడు ఆగ్రహం చేస్తే పైలట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో పొగమంచు కారణంగా విజిబిలిటీ పడిపోయింది. వీటలో 11 విమానాలు రద్దు చేశారు. ఎయిర్‌పోర్టు అంత రాయ సూచిక 3.0కి పెరిగింది. ట్రాకర్‌ప్రకారం వాతావరణ ప్రతికూల పరిస్థితుల వ్ల 94 విమా నాలు

# మాల్దీవుల ప్రాసిక్యూటర్ జనరల్‌పై పట్టపగలే దాడి

**మాలె, జనవరి 31:** మాల్దీవుల్లో కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మొదలైన రాజకీయ ఘర్షణలు పతాక స్థాయికి చేరాయి. ప్రతిపక్షం నియమించిన ప్రాసిక్యూటర్ జనరల్ హుస్సేన్ షమీమ్‌ను రాజధాని మాలెలో గుర్తు తెలియని దుండగుడు పదునైన వస్తువుతో దారుణగా పొడిచాడు. ఆయన ఉదయం పూట వ్యాయమం చేస్తుండగా ఈ దాడి చోటు చేసుకొంది. షమీమ్ ఎడమ చేతికి గాయమైనట్లు స్థానిక పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుత రాజకీయ సంక్షోభం నేపథ్యంలో ఈ దాడి కలకలం సృష్టిస్తోంది. 2019లో ఎంపిడి అధికారంలో ఉన్న సమయంలో నాటి అధ్యక్షుడు ఇబ్రహీం సోలి, షమీమ్‌ను ప్రాసిక్యూటర్ జనరల్‌గా నియమించారు. ఆయన పదవీకాలం నవంబర్ వరకు ఉంది. ఇప్పటికే ఆ దేశంలో గ్యాంగులు పలు మార్లు రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకున్నాయి. అధ్యక్షుడు మహమ్మద్ ముయిజుపై అభిశంసనకు విపక్షాలు పట్టుబట్టిన సమయంలో ఈ ఘటన జరగడం విశేషం. మరోవైపు ప్రతిపక్ష ఎంపీలు అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానానికి అవసరమైన సంతకాల సేకరణలో తలమునకలయ్యారు. త్వరలోనే ఈ తీర్మానాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఇటీవల ముయిజు 'ప్రభుత్వంలో ముగ్గురు మంత్రుల నియామకాన్ని పార్లమెంట్ తిరస్కరించిన విషయం విదితమే. ఈ క్రమంలో అక్కడే ఉన్న అధికార పక్షమైన పిఎన్‌సి-పిపిఎం సభ్యులు ఎండిపి ఎంపిలతో ఘర్షణకు దిగారు. ఈ ఘటనలో పలువురు సభ్యులు గాయపడడంతో వారిని చికిత్స నిమిత్తం తరలించారు. ఈ దృశ్యాలు వైరల్‌గా మారాయి.
అధ్యక్షుడు ముయిజు' చైనాకు దగ్గరయ్యే క్రమంలో భారత్ వ్యతిరేక వైఖరిని అవలంభిస్తున్నారు. ఆయన అండ చూసుకొని ఇటీవల కొందరు మంత్రులు భారత ప్రధానిపై హద్దులు మీరి వ్యాఖ్యలు చేయడంతో అక్కడ రాజకీయ వివాదం మొదలైంది. ఆతర్వాత సదరు మంత్రులను పదవుల నుంచి తప్పించారు. అధికార పక్ష వైఖరిని ప్రతిపక్ష ఎండిపి తప్పు పడుతోంది. న్యూఢిల్లీతో విరోధం మాలెకు ఏ మాత్రం క్షేమం కాదని చెబుతోంది.

# తైవాన్‌కు డ్రాగన్ వేధింపులు

**బీజింగ్, జనవరి 31:** ద్వీపదేశం తైవాన్‌ను వేధించేందుకు చైనా మరో ఎత్తుగడ వేసింది. ఆ దేశ పౌర వైమానిక భద్రతను ప్రశ్నార్థకంగా మార్చేందుకు ప్రయత్నించింది. ఇందుకోసం అత్యంత సున్నితమైన తైవాన్ జలసంధిలోని మీడియన్ లైన్‌కు సమీపంనుంచి తమ పౌర విమానాలు ఎగిరేలా ఏర్పాట్లు చేసింది. ఈ చర్యతో తైపీ వైమానిక రంగం, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై ఒత్తిడి పెరిగిపోతుంది. చైనా పౌర విమానయానశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. వైమానిక మార్గంలో తమ విమానాలు తైవాన్ జలసంధి వద్ద మీడియన్ లైన్‌కు ఆరు నాటికల్ మైళ్లదూరంలో వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీంతో చైనా విమానాలు ఆ రేఖకు అత్యంత సమీపంలోకి వెళ్లేఅవకాశం లభించింది. వాస్తవానికి 2015లో ఆ రేఖకు ఆరు నాటికల్ మైళ్ల దూరంలో ప్రయాణించేలా ఇరు పక్షాలు ఒప్పందం చేసుకొన్నాయి. ఎం503 మార్గాన్ని అనుసంధానించేలా ఫుజియాన్ ప్రావి న్స్‌లోని ఫుజువా, షియామిన్‌నగరాలనుంచి మరో రెండు అనుబంధ మార్గాలనుకూడా ప్రారంభిస్తున్నట్లు బీజింగ్ తెలిపింది. ఈ నిర్ణయంతో తైవాన్‌లోని మట్సు, కిన్మెన్ ద్వీపాల మీదుగా ప్రయాణించే పౌరవిమానాలు ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొంటాయి. ఈ నిర్ణయంపై తాము తీవ్రంగా ఆందోళన చెందుతూ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తైపీ ప్రకటించింది. తైవాన్‌లో చైనా వ్యవహారాలను పర్యవేక్షించే మెయిన్ ల్యాండ్ అఫైర్స్ కౌన్సిల్ స్పందిస్తూ వైమానిక రంగం భద్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేయడమేనని పేర్కొంది.

# కేజ్రీవాల్‌కు ఇడి మళ్లీ సమన్లు

## రేపు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనంరేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)మరోసారి సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి రెండవ తేదీన విచారణకు రావాలని ఇడి అధికారులు సమన్లలో కోరారు. ఇడి అధికారులు లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేయడం ఇది ఐదవసారి. ఇంతకు ముందు నాలుగుసార్లు సమన్లు దాఖలు చేసినా ఒక్కసారి కూడా ఆయన విచారణకు హాజరు కాలేదు. కేజ్రీవాల్‌కు నవంబర్ రెండవ తేదీన మొదటిసారి, డిసెంబర్ 21వ తేదీన రెండవసారి, జనవరి మూడవ తేదీన మూడవసారి, జనవరి 13వ తేదీన వరుసగా ఇడి సమన్లు జారీ చేయడం తెలిసిందే. నాలుగుసార్లు విచారణకు రాకపోవడంతో ఈసారి విచారణకు తప్పకుండా హాజరు రావాలని ఇడి అధికారులు కోరారు. ఈసారి విచారణకు కేజ్రీవాల్ రాకుంటే అరెస్టు వారంట్ జారీ చేసే వీలుందని ఢిల్లీలో వార్తలు వెలువడుతున్నాయి.

# ఇమ్రాన్ ఖాన్ ఇక జీవితాంతం జైల్లోనే!

## తోడుగా భార్య..ఎన్నికల్లో పోటీకీ అనర్హుడు



**ఇస్లామాబాద్, జనవరి 31:** పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ అధినేత, ఆ దేశ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు ప్రత్యేక న్యాయస్థానం బిగ్ షాక్ ఇచ్చింది. ఊహించినట్టే సంచలనం రేపిన సైఫర్ కేస్ ఆయనకు మెడకు చుట్టుకుంది. ఈ కేసులో ఆయనను దోషిగా తేల్చింది ప్రత్యేక న్యాయస్థానం. ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఆ దేశ విదేశాంగ శాఖ మాజీ మంత్రి షా మహ్మద్ ఖురేషీ ఇదే కేసులో దోషిగా తేలారు. వారిద్దరికీ 10 సంవత్సరాల కారాగార శిక్షను విధించింది. ఈ మేరకు ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి అబ్దుల్ హస్నత్ మహ్మద్ జుల్కర్ తుది తీర్పును వెలువడించారు. దీని నుంచి తేరుకోకముందే మరో బిగ్ షాక్ తగిలిందాయనకు. మరోకేసులో కూడా ఇమ్రాన్ ఖాన్ దోషిగా తేలారు. అత్యంత వివాదాస్పదమైన తోషాఖానా కేసులో దోషిగా గుర్తించింది న్యాయస్థానం. 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విధించింది. ఇదే కేసులో ఆయన తొలి భార్య బుష్రా బీబికి కూడా 14 సంవత్సరాల జైలు శిక్షను వర్తింపచేసింది. అక్కడితో ఆగలేదు న్యాయస్థానం. 10 సంవత్సరాల పాటు ఏ ప్రభుత్వ కార్యాలయంలోకూడా ఏ రూపంలో అయినా ఇమ్రాన్ ఖాన్ పని చేయడానికి అనర్హుడని తేల్చింది. అలాగే 787 మిలియన్ల జరిమానాను విధించింది. దీన్ని బట్టి చూస్తే ఫిబ్రవరి 8వ తేదీన జరగబోయే పాకిస్థాన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన పోటీకి అనర్హుడని స్పష్టం చేసినట్లయింది. వెంటవెంటనే రెండు కీలక కేసుల్లో ఇమ్రాన్ ఖాన్ దోషిగా తేలడం సంచలనం రేపింది.
పాకిస్థాన్ రాజకీయాల్లో ప్రకంపనలను పుట్టించింది. ప్రస్తుతం ఆయన పిటిఐ తరపున సార్వత్రిక ఎన్నికలకు సిద్ధపడుతున్న పరిస్థితుల్లో రెండు కేసుల్లో కలిపి 24 సంవత్సరాల పాటు జైలు శిక్షను ఎదుర్కొవాల్సి రావడం కలకలం సృష్టించింది. తాజా తీర్పులపై పిటిఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్‌కు వెళ్తామని తెలిపింది. ఫిబ్రవరి 8వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇమ్రాన్ ఖాన్‌పై అక్రమ కేసులను బనాయించి, రాజకీయంగా లబ్ధి పొందాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు ఆరోపించింది.

# డిపాజిట్లు సేకరించవద్దని పేటిఎంకు ఆర్బీఐ ఆదేశాలు!




**ముంబయి, జనవరి 31:** పేటిఎం పేమెంట్స్ బ్యాంకును డిపాజిట్లు సేకరించడం చెల్లదని ఆర్బీఐ ఆదేశాలు జారీచేసింది. ఎలాంటి కస్టమర్ ఖాతానుంచి కూడా డిపాజిట్లు సేకరించడానికి వీలులేదని ఆదేశాలు జారీచేసారు. వాలెట్లు, ఫాస్టాగ్‌లు ఎలాంటిప్రీపెయిడ్ వ్యవస్థలనుంచి అయినా డిపాజిట్లు సేకరించడానికి వీలులేదని ఫిబ్రవరి 29వ తేదీనుంచి ఈ సేకరణను వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీచేసింది. ఎలాంటి డిపాజిట్లుకానీ, క్రెడిట్ లావాదేవీలు కానీ, టాప్‌అప్‌లుకానీ పేటిఎంలోకి అనుమతించబోమని ఆర్బీఐ స్పష్టంచేసింది. అంతేకాకుండా వడ్డీ క్యాష్‌బ్యాక్‌లు, రీఫండ్లు మాత్రం అనుమతించింది. నిల్వలను విత్‌డ్రాచేసుకోవడం లేదా ఉన్న నిధులను వినియోగించుకోవడం అనేది కస్టమర్లపైనే ఆధారపడి ఉంటుందని, సేవింగ్ బ్యాంకు ఖాతాలు, కరెంటు ఖాతాలు, ప్రీపెయిడ్ వ్యవస్థలు,ఫాస్టాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డులు వంటి వాటిని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనసాగించవచ్చని వారి ఖాతాల్లో ఉన్న నిల్వలకు అనుగుణంగా లావాదేవీలు చేసుకోవచ్చని ఆర్బీఐ సూచించింది. 2022 మార్చినెలలో ఆర్బీఐ పేటిఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌ను కొత్తకస్టమర్లను చేర్చుకోవడం వెంటనే నిలిపివేయాలనిఆదేశాలు జారీచేసిన సంగతి తెలిసిందే. ఆర్బీఐ ఆదేశాలతో ఇపుడు పేటిఎం కస్టమర్ల సంఖ్యకూడా భారీఎత్తున కుప్పకూలే అవకాశం ఉంది. వీరంతా మరో సమాంతర వ్యవస్థలను అన్వేషించుకుంటున్నారు. అంతేకాకుండా సంస్థ ఆర్థిక పరిపుష్టికి కూడా కుదుపులు తప్పవని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## రాష్ట్ర ప్రాధాన్యత పెంపొందించడం కోసమే ఆడుదాం ఆంధ్ర:ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం జనవరి 31 ప్రభాతవార్త :ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే క్రీడల్లో రాష్ట్ర ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా ఆడుదాం ఆంధ్ర పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ తెలిపారు.బుధవారం స్థానిక ఎస్.ఆర్.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర జిల్లా జిల్లాస్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందరరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో చిన్న, చిన్న దేశాలైన చైనా, జపాన్ వంటివి బంగారు పతకాలు సాధిస్తున్నాయని, క్రీడల్లో ఆంధ్రా ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేసి ఆడుదాం ఆంధ్ర ద్వారా ప్రోత్సహించడం జరుగుచున్నదన్నారు. విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రోత్సాహకాన్ని అందించడమే లక్ష్యం అన్నారు. జిల్లాలో డిసెంబర్ 26, 2023 నుండి జనవరి 2 వరకు గ్రామ, వార్డు, మండల, నియోజకవర్గ స్థాయిలలో నిర్వహించిన పోటీలలో 5,350 టీములు పోటీ పడటం జరిగిందని, ఆయా టీమ్ లలో గెలుపొందిన జట్లను ఎంపిక చేసి జిల్లా పోటీలకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం క్రీడా మైదానాలు కనుమరుగవుతున్న దశలో క్రీడలకు పూర్వ వైభవం తేవాలని మన ప్రభుత్వం సంకల్పించిందన్నారు. జాతీయ క్రీడలలో ప్రాతినిధ్యం వహించడం ద్వారా పేరు ప్రఖ్యాతలను, మంచి ఉద్యోగాలను కూడా పొందవచ్చు అన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో బాగా ఆడి రాష్ట్రంలో జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. క్రికెట్, బ్యాట్మెంటన్, వాలీబాల్, కోకో, కబాడీ ఐదు క్రీడాంశాలలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి పోటీలు ఫిబ్రవరి రెండో తేదీతో ముగుస్తాయన్నారు. ఏడు నియోజకవర్గాల్లో ఒక్కొక్క నియోజకవర్గం నుండి పురుషులు, స్త్రీలు కలిపి 114 మంది చొప్పున 70 టీములు జిల్లాస్థాయిలో పోటీపడినున్నట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కమిషన్ సొసైటీలకు అందించేందుకు చర్యలు చేపట్టండి : కలెక్టర్




ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి పూర్తి కమీషన్ సొసైటీలకు అందించే చర్యలు తీసుకోవాలని జిల్లా సహకారశాఖ అధికారిని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. బుధవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సలహా మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పాల్గొన్నారు. వ్యవసాయశాఖ ప్రచురించిన చిరుధాన్యాలతో రుచికరమైన వంద రకాల వంటలు పుస్తకాన్ని జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ తో కలిసి కలెక్టర్ వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కమీషన్ ఎఫ్ డి చేసే నిబంధన సడలించి సొసైటీలు గోనే సంచులు కొనుగోలు చేసుకునే వీలుగా కమీషన్ పూర్తిగా సొసైటీలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న పాలవెల్లువకు సంబంధించి ద్వారకాతిరుమల, దెందులూరు తదితర మండలాల్లో పిఎంఇజిపి కింద యూనిట్ల స్థాపనకు లబ్దిదారులు 10 రోజుల్లోగా ధరఖాస్తులు చేసేలా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధకశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సంబంధిత ధరఖాస్తులు మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత బ్యాంకర్లతో సంప్రదించాలని ఎల్డిఎంను కలెక్టర్ ఆదేశించారు. జంగారెడ్డిగూడెం మండలం ఎ. పోలవరంలో 100 ఎకరాల చిన్న పెద్ద చెరువుకు సంబంధించి సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్డిఓ, తహాశీల్దారును కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్బంగా గత సమావేశంలో పలువురు సభ్యులు లేవనెత్తిన ఆయా అంశాల వారీగా సంబంధిత అధికారులు సమాచారాన్ని అందజేశారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ కాలువలు, డ్రైయిన్ లో తూడు, గుర్రపుడెక్క తొలగింపు, తదితర ఇరిగేషన్ కు సంబంధించి సమావేశం దృష్టికి సభ్యులు తీసుకువచ్చిన పలు అంశాలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా పరిధిలోని పశ్చిమ డెల్టాకు సంబంధించి షట్టర్లకి మరమ్మత్తులు, ఉంగుటూరు నియోజకవర్గంలోని కాలువలు, డ్రైయిన్లలో తూడు, గుర్రపుడెక్క తొలగింపుకు ఖాశాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 10 ఎకరాలులోపు కలిగివున్న ఆక్వాకల్చర్ రైతులు మరియు గెజిట్ ప్రకారం గుర్తించబడిన ఆక్వా కల్చర్ అభివృద్ధిజోన్ లో సాగుచేస్తున్నవారికి ప్రభుత్వం నిర్ణయించిన విద్యుత్ టారిఫ్ రాయితీని అర్హులైన అందరికి అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సభ్యులు చిట్టూరి వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై. రామకృష్ణ, జలవనరుల శాఖ ఎస్ఇ కె.శ్రీనివాసరావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు మంజూ భార్గవి, ఎల్డిఎం డి.నీలాద్రి, నాబార్డు డిడిఎం టి.అనిల్ కాంత్, డిసిఓ ఎన్.మిల్టన్, ఉద్యానశాఖ డిడి రామ్మోహన్,ఫిషరీస్ డిడి కెఎస్ వి నాగలింగా చార్యులు, మైక్రో ఇరిగేషన్ పిడి పివిఎస్. రవికుమార్, సెరీకల్చర్ డిడి దిరిశాలవాణి, మార్క్ఫెడ్ ఎడి సిహెచ్ గుప్తా, డాట్ సైంటిస్టులు కె. ఫణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుని నడ్డి విరిసిన వైకాపా ప్రభుత్వం -మాజీ మంత్రి పితాని



పెనుమంట్ర, జనవరి–31, ప్రభాతవార్త: వైకాపా నాలుగేళ్ల ప్రభుత్వ పాలనలో సామాన్యుడు నడ్డి విరిచిన వైసీపీ ప్రభుత్వాన్ని చరమగీతం పాడాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. బుధవారం ఉదయం ఆచంట మండలం కరుగోరుమిల్లి, కందరవల్లి గ్రామంలో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఆచంట అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నానని అన్నారు. సైకిల్ గుర్తుకి ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మహిళలు యువకులు అన్ని వర్గాల ప్రజలు పితాని సత్యనారాయణ కు హారతులు పట్టి నీరాజనాలు పలికారు. తనదైన శైలిలో పితాని సత్యనారాయణ వృద్ధులను మహిళలను ఏప్రిల్ లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక కొరత సృష్టించి భవన నిర్మాణ కార్మికులను కూలీలకు ఉపాధి లేకుండా చేసారని అన్నారు.ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా మైనింగ్ మాఫియా తో సర్కార్ దోచుకోవటం దోచుకున్న దాన్ని దాచుకోవడంలో నిమగ్నమై ప్రజా పాలన గాలికి వదిలేసారని మండిపడ్డారు. కక్షపూరిత రాజకీయాలు చేస్తూ జగన్మోహన్ రెడ్డి స్థానిక శాసనసభ్యుడు రంగరాజు అక్రమ కేసులు బనాయిస్తున్న ప్రజలను బయోందోళనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలను భయభ్రాంతులను చేస్తూ తెలుగుదేశం, జనసేనకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని బెదిరింపులకు పాల్పడితే తస్మా జాగ్రత్త అంటూ వాలంటీర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, దిగమర్తి సూర్య కుమారి, టిడిపి మండల అధ్యక్షులు కేతా మీరయ్య, తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడపాటి దుర్గాప్రసాద్, ఆచంట నియోజకవర్గం పరిశీలికులు రుద్రరాజు వెంకటరామరాజు, టిడిపి గ్రామ అధ్యక్షులు బోడపాటి గణపతి, జనసేన మండల అధ్యక్షుడు జవ్వాది బాలాజీ, వైస్ ఎంపీపీ యర్ర గొప్పల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 2.70కోట్లతోకొప్పరుటు లంకలకోడేరు రోడ్డు



నరసాపురం మండలం కొప్పర్రు గ్రామం నుండి మల్లవరం,మల్లవరం లంక-లంకలకోడరు వరకు 2 కోట్ల 70 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు.
నరసాపురం రూరల్ ప్రభాతవార్త



# స్టార్ట్ అయిన ఎన్నికల సందడి

- రాజకీయ పార్టీలతో సమావేశం
- ఎన్నికల సామాగ్రి గదులు తనిఖీ
- ఎలక్షన్లపై ఎప్పటికప్పుడు చర్చలు
- ఏలూరు పశ్చిమ జిల్లాల్లో కలెక్టర్ల సమావేశాలు





ప్రభాతవార్త...ఏలూరు : ఇటీవల విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలువుంటే 4,5 రోజుల్లో తెలియజేయాలని రాజకీయ పక్షాల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సూచించారు. ఏలూరు జిల్లా ఓటర్ల జాబితాలోని అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని గౌతమి సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో రమాదేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డి. రత్నబాబు(బిఎస్పీ), నెరుసు నెలరాజ(బిజెపి), పి. ఆదిశేషు(సిపిఎం), ఎస్. బాబూ ప్రసాద్(కాంగ్రేస్), ఆర్. సత్యనారాయణ(ఆమ్ ఆద్మీ), పాలి ప్రసాద్(టిడిపి), కలవకొల్లు సాంబ(వైఎస్ఆర్ సిపి) తదితరులు హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ చివరి నిమిషం వరకు వేచిచూడకుండా బూత్ లెవల్ ఏజెంట్లతో తుది ఓటర్ల జాబితాతో ఆయా ఇళ్లును సందర్శించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే మీడియాలో ప్రచురితమవుతున్న అంశాలను పరిగణలోకి తీసుకోని వాటిని పరిశీలించిన పిమ్మట అవసరమైన చోట సంబంధిత అర్హులైన ఓటర్లతో ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదన్నారు. జిల్లాలో జనవరి 31 నాటికి 16,24,471 మంది ఓటర్లుగా నమోదైయున్నారన్నారు. తుది ఓటర్ల ప్రచురణ అనంతరం 1957 ఓటర్ల ఫొటోల్లో నాణ్యత, 1869 మరణించిన ఓటర్లు, 675 డూప్లికేట్లు సంబంధించి గుర్తించి వాటిపై సంబంధించిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు ఆన్ లైన్ ద్వారా కూడా ధరఖాస్తులు అందుతున్నాయని అలా ఫారం–6 కింద 5,652, ఫారం–7 కింద 7,295, ఫారం–8 కింద 5,428 మొత్తం 18,375 ధరఖాస్తులు రాగా వాటిలో ఇంతవరకు 6564 పరిష్కరించగా మరో 11,537 పరిశీలనలో ఉన్నాయన్నారు. 274 ధరఖాస్తులు తిరస్కరించబడ్డాయన్నారు. రానున్న నాలుగు రోజుల్లో తుది ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేస్తే సప్లిమెంట్ ఓటర్ల జాబితాలో పొందుపరిచేందుకు వీలుకలుగుతుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యేవరకు రాజకీయ పక్షాల ప్రతినిధులతో ఓటర్ల జాబితా తదితర అంశాలపై వారం వారం సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈవీఎం గోదాం ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఏలూరు జిల్లాకు చెందిన ఎన్నికల సామాగ్రి భధ్రపరిచే గోదాంను ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీచేసే ప్రక్రియలో బాగంగా సందర్శించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. బుదవారం స్థానిక కలెక్టరేట్ వద్ద నున్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ భధ్రపరిచే గోదాం ను సందర్శించి గోదాముకు వేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవిఎంల రక్షణ, భధ్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంతకం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాం ను క్షుణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవిఎం గోదాం వద్ద ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

## ఐతే నాయుడు.. తప్పితే రామరాజు- మాధవ్ కు నో ఛాన్స్

- కావాలనే గందరగోళం - ఆయన సంగతి పార్టీ చూస్తుంది
- ఎన్నికల ముందు జండా పట్టుకుంటే టికెట్ ఇస్తారా..?
- జనసేన టిడిపి ఐక్యంగా కృషి - మీట్ ద ప్రెస్ లో తేల్చిన నేతలు



నరసాపురం... ప్రభాతవార్త : నరసాపురం నియోజవర్గంలో జనసేన తెలుగుదేశం పార్టీలు కలిసి పని చేస్తాయని పార్టీ వద్ద తెలుగుదేశం పార్టీకి సంబంధించి కొవ్వలి రామ్మోహన్రావు నాయుడు ఇన్చార్జి పొత్తూరి రామరాజు పేర్లు మాత్రమే ఉన్నాయని నేతలు స్పష్టం చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన మీట్ ద ప్రెస్లో నాయుడు, రామరాజు కీలక అంశాలపై స్పందించారు. మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ పార్టీ హైకమాండ్ ఎట్టి పరిస్థితులను మాధవ నాయుడుకి టికెట్ ఇచ్చే ఆలోచన లేదని ఖరాఖండిగా చెప్పారు. జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీలో తామిద్దరం మాత్రమే ప్రస్తుతం దృష్టిలో ఉన్నామని 2021 నుండి పార్టీకి కష్టపడి పని చేసిన వ్యక్తులకు పార్టీ టికెట్ వస్తుంది తప్ప మరొకరికి అవకాశం లేనేలేదని చెప్పారు. ఇన్చార్జిని కాదని ఎవరు పని చేసినా సమయం వచ్చినప్పుడు పార్టీ చర్యలు తీసుకోవడంలో ఎంత మాత్రం వెనకాడదోన్నారు. గతంలో పీతాని సమక్షంలో జరిగిన చర్చల అనంతరం తాను స్వయంగా మాధవ్ ఇంటికి వెళ్లి మాట్లాడాలని అయినా ఆయన పార్టీతో కలవలేదని తాము చేసిన కార్యక్రమాలనే ఆయన తన అనుచరులతో చేస్తున్నారని రామరాజు తెలిపారు రామ్మోహన్ రావు నాయుడు మాట్లాడుతూ ఏ కోణంలోనూ మా ఇద్దరికీ తప్ప మూడో పేరు పార్టీ దృష్టిలో లేదన్నారు. జనసేన ఎవరికిచ్చిన తాము పని చేస్తామని అలాగే వారు కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. మా ఇద్దరినీ కాదని మధ్యలో మాధవ నాయుడుకు వచ్చే అవకాశం అసలు లేనేలేదని ఇదంతా గందరగోళం సృష్టించడానికి జరుగుతున్న ప్రచారమే అన్నారు. పార్టీ పరంగా తాము గతంలో చేసిన ఉద్యమాలను తాజాగా పార్టీ జెండా పట్టుకుని మాధవ నాయుడు చేస్తున్నారని దీనిపై పార్టీ చర్యలు తప్పకుండా తీసుకుంటుందని రామరాజు స్పష్టం చేశారు. వారి ధోరణి సరైనది కాదన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన వారిని కాదని తనకు సంబంధం లేదని పార్టీని వదిలిన వ్యక్తికి టికెట్ ఇచ్చే పరిస్థితి అంతమాత్రం లేదన్నారు. చంద్రబాబుపై పెట్టిన కేసు విషయంలో ముఖ్యమంత్రి అతిగా వెళుతూ ప్రజాధనాన్ని కోర్టు పేరుతో దుర్వినియోగం చేస్తున్నారని నిధులు లేని రాష్ట్రంలో కక్షలు కార్పిన్యాలకు అధికార దాహానికి జగన్మోహన్ రెడ్డి కోట్ల రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. నర్సాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని ప్రయాణికులు లేని బస్టాండు పేషెంట్లు లేని ఆసుపత్రి మిగిలాయ్ అన్నారు. ఎమ్మెల్యే అభివృద్ధి తప్ప నియోజవర్గ అభివృద్ధి లేనేలేదని నాయుడు తీవ్రంగా విమర్శించారు. శంకుస్థాపన చేసిన హార్బర్ నిర్మాణాన్ని గాలికి వదిలేశారన్నారు. జక్కం శ్రీమన్నారాయణ ఉమామహేశ్వరరావు సంకు భాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోరే హక్కును మింగేసే చట్టం అది
## న్యాయవాదుల వంట వార్పుతో నిరసన









నరసాపురం, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కు యాజమాన్య చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ నరసాపురం న్యాయవాదులు చేపట్టిన ఆందోళన బుధవారం కూడా కొనసాగింది... ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు కోర్టు సెంటర్ లో “”వంటా–వార్పు”” కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారు.. ఈ సందర్భంగా నరసాపురం బార్ అసోసియేషన్ నాయకులు చల్లా దానయ్య నాయుడు, ఆర్.జి.కుమార్, నారిన శ్రీనివాస్ రావు, దొంగ నరసింహరాజు, బళ్ళ శ్రీహరి, కొప్పినీడి చిట్టి పద్మజ, పులపర్తి హర్షవర్ధన్, కోపల్లె నాగ శిరీష, ధనాల ఛాముండేశ్వరి, చల్లా జ్యోతి, ఓసూరి జ్యోతి మాంగళ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త భూ హక్కు చట్టం వల్ల ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన తరువాత ఆ యా ప్రాంతాల్లో ప్రజలు ఎటువంటి స్థిరాస్తులను అమ్మడం గానీ కొనడం గానీ చేయడానికి వీలుండదని తెలిపారు.. ఎక్కడైనా భూ వివాదాలు ఏర్పడినప్పుడు సివిల్ కోర్టు ల ద్వారా వాటిని ప్రజలు పరిష్కరించుకుంటున్నారని అన్నారు. ఈ చట్టం వల్ల భూ వివాదాలను సివిల్ కోర్టు ల ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని కోల్పోతారని వివరించారు. అంతేకాకుండా ఆస్తి వివాదాలను పరిష్కరించే బాధ్యత రెవిన్యూ అధికారులకు అప్పగించినట్లయితే ప్రజల ఆస్తి హక్కు లను హరించే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.. అందువల్ల ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు...ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పోలిశెట్టి శ్రీ రఘురామారావు, కొతపల్లి రమేష్, చేగొండి బాలాజీ, ముత్యాల వెంకట సుబ్బారావు, కోటిపల్లి శ్రీనివాస మూర్తి, కొమ్ముల నారాయణ మూర్తి, నక్కా ఆనందబాబు, ఆర్.జెస్సీకళ, కురెళ్ళ అనూష, నక్కా కుమార్ రత్నం, కె.అమరేశ్వరరావు, నెక్కంటి క్రాంతి కుమార్, బసవా నమశివాయ, గునిశెట్టి శ్రీనివాసరావు, కొప్పర్తి వెంకట్, అడబాల సుజాత, యర్రంశెట్టి మాధురి, చేగొండి గణేశ్వరావు, కొల్లి సుందర మాణిక్యాలరావు, గోడి సత్యనారాయణ, కురెళ్ళ సోమశేఖర్, రంపా పుల్లాజీ, దొంగ సుభాష్ బాబు, కొల్లాబత్తుల శేఖర్, బి.ప్రగతి, వనమాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పరిశీలించిన ఫ్రాన్స్ దేశస్థుడు.



ఆగిరిపల్లి జనవరి 31 ప్రభాతవార్త.: మండల పరిధిలోని వడ్లమానులోని రెడ్డి మహా లక్ష్మడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని ఫ్రాన్స్ దేశస్థుడు ఫియర్రే కాస్టేట్ బుధవారం సందర్శించారు. ఫ్యాన్స్ లో ఫ్రూట్ ప్రాసెసింగ్ యూనిట్ ఇతర దేశాలకు మామిడి రసం ఎగుమతి చేయటం జరుగుతుంది. వడ్లమాను ప్రాంతంలోని ప్రకృతి వ్యవసాయంలో ఉన్న మామిడి తోట, పల్ప్ తయారు చేస్తున్న పద్ధతిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. మన దేశంలో మహారాష్ట్రలో ఒక యూనిట్ నిర్వహించబడుతోందని, ఈ ప్రాంతంలో కూడా యూనిట్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో లభించే మామిడికాయలు పల్ప్ తయారు చేసి పంపాలనే ఆలోచనతో సందర్శించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం లు తాతారావు వలి ఎంటిలు పద్మనాభం ఆగస్టిన్, ఎల్ టు ఎల్ ఎఫ్ లు, ఐ సి ఆర్ పి లు, ఎఫ్ బి ఓ సి ఈ ఓ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గోవర్ధన కళ్యాణ మండపంలోని వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు.

# మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసింది వైకాపా ప్రభుత్వం

## -నూజివీడు శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు

చాట్రాయి, జనవరి 31, ప్రభాతవార్త : మహిళా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని నూజివీడు శాసనసభ్యులు మేక ప్రతాప్ అప్పారావు అన్నారు. డ్వాక్రా సంఘాలకు ఆసరా పేరుతో రుణమాఫీ కి సంబంధించిన నాలుగో విడత చెక్కులను బుధవారం మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తానని మోసం చేశారని అదే జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని చెప్పారు. రుణమాఫీ చేస్తానని చంద్రబాబు నాయుడు చెప్పటం వల్ల మహిళా సంఘాలు రుణం చెల్లించకపోవడంతో వేలాది రూపాయలు అపరాధ రుసుము చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. నవరత్నాల పేరుతో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుకుంటూ పరిపాలన సాగించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. అంతేకాకుండా పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ప్రజలు సద్వినియోగం చేసుకొని వైద్య సేవలు పొందాలని ఆయన కోరారు. ప్రైవేట్ ఆసుపత్రులతో దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతున్నాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా సకల సౌకర్యాలు ఏర్పాటు చేశామని మెరుగైన వైద్యం కావాలంటే నూజివీడులో వంద పడకల ఆసుపత్రి కూడా పూర్తి అయిందని చెప్పారు. గ్రామాలలో అనారోగ్యంగా ఉన్న వారి వివరాలను వాలంటీర్లు సేకరించి వైద్యాధికారులకు ముందుగానే సమాచారం అందించారని దీర్ఘకాలిక వ్యాధులకు కూడా ప్రతి నెల మందులు ఇచ్చే విధానాన్ని రూపొందించమని ప్రజలు కార్పొరేట్ వైద్యం వైపు మొగ్గుచూపకుండా ప్రభుత్వం వైద్యాన్ని పొందాలని ఆయన కోరారు. ఆధార్ కార్డు ద్వారా పేరును నమోదు చేసుకుంటే రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళినా వైద్య సేవలు అందుతాయని ఆయన తెలిపారు. నాడు నేడు పేరుతో ప్రభుత్వాసుపత్రులన్నీ కొత్త రూపు సంతరించుకున్నాయని వైద్యులతో పాటు మందులు కొరత లేకుండా ప్రభుత్వం పటిష్టమైన ఏర్పాట్లు




చేసిందని చెప్పారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్య వైద్యం వ్యవసాయం పై ఎక్కువగా శ్రద్ధ చూపిస్తున్నారని చెప్పారు. ప్రతి గ్రామంలో నెలకు ఒకసారి 104 ద్వారా వైద్య సేవలు అందుతున్నాయని ఎవరికైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో ఇటువంటి విధానం లేదని పక్క రాష్ట్రాల వాళ్ళు వచ్చి ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలను అడిగి తెలుసుకుంటున్నారని చెప్పారు. అందువల్ల ప్రజలు జగన్మోహన్ రెడ్డిని మర్చిపోకూడదని తిరిగి ఆయనకే పట్టం కట్టే విధంగా ప్రజలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి, పోలవరం సహకార సంఘ అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు మండల పరిషత్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి, కారంగుల శ్రీనివాసరావు, ఎంపీపీ లంకా నిర్మల,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ, ఎండిఓ దుర్గాప్రసాద్, ఎస్సై స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వీరయ్య మృతి కళా రంగానికి తీరని లోటు

నిడమర్రు ప్రభాతవార్త నిడమర్రు మండలం : రాష్ట్ర వృత్తి కళాకారుల సంఘం అధ్యక్షులు సిహెచ్ వీరయ్య మృతి కళాకారుల సంఘానికి తీరని లోటని నిడమానూరు మండల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం పేర్కొంది. కళాబంధు సిహెచ్ వీరయ్య కళాకారుల సంఘాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. వీరయ్య అకాల మరణం కళాకారులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు వారి కుటుంబ సభ్యులకు నిడమర్రు మండల శాఖ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలోకోటిపల్లి నాగేశ్వరరావు కోడే ఆంజనేయులు బండారు హనుమంత్ కే సత్యనారాయణ శ్రీను కేశవ తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులుగా సానిటేషన్

నిడమర్రు మండల కేంద్రం గ్రామంలో డెంగ్యూ మలేరియా సీజనల్ ఫీవర్లు రాకుండా ముందు జాగ్రత్తగా గ్రామపంచాయతీ అధికారులు మూడు రోజులుగా సానిటేషన్ చేయిస్తున్నారు నిడమర్రు గ్రామ కార్యదర్శి టి నరసింహస్వామి మాట్లాడుతూ సీజనల్ పేపర్లు రాకుండా ముందస్తుగా శానిటైజర్ చేయిస్తున్నామని డ్రైనేజీ మురుగు గుంటలలో పెంటకుప్పలలో రోడ్లకు ఇరువైపులా శానిటైజర్ చేయడం జరిగిందని అలాగే దోమల నివారణకు పిచికారి చేయడం జరిగిందని కార్యదర్శి తెలియజేశారు గ్రామ సర్పంచి పొట్నూరు ఉమామహేశ్వరరావు ఉన్నారు



# శ్రీ లక్ష్మీ నారాయణ ఫౌండేషన్

## వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీరు సరఫరా

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం ( ఉంగుటూరు ) తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం పడమటి విప్పర్రు గ్రామ ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని జనసేన పార్టీ మండల అధ్యక్షులు పుల్లా బాబీ తెలియజేయగా వెంటనే స్పందించి శ్రీ లక్ష్మీ నారాయణ ఫౌండేషన్ వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీరు సరఫరా చేసిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు అడిగిన వెంటనే స్పందించి మంచినీటి సరఫరా చేసిన పచ్చమట్ల ధర్మరాజుకు ఆ గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు అధికార పార్టీ ఉండి కూడా మంచినీరు సప్లై చేయలేని ఈ ప్రభుత్వాన్ని అసమర్థత ప్రభుత్వంగా అభివర్ణించారు జన సైనికులు దగ్గరుండి మంచినీరును ప్రతి ఒక్కరికి అందేలా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు



# కీచక గురువుకు కఠిన దండన వేయాలి

## వారి పదవులు నేమ్ బోర్డు కోసమేనా మహిళా కమిషన్ పూర్వ సభ్యురాలు రాజ్యలక్ష్మి



ప్రభాతవార్త నరసాపురం : పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం బల్లిపాడు లోని ఎంపీపీ -2 స్కూల్ ఉపాధ్యాయుడు ఉన్మాదం చిన్న పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడిన కామాంధుడు మోపిదేవి శ్రీనివాస్ నెహ్రూ (ప్రధానోపాధ్యాయుడు) ఇలాంటి నీచుడిని కఠినంగా శిక్షించాలని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షులు శిరిగినీడి రాజ్య లక్ష్మి, అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు అధ్యక్షురాలు శిరిగినిడీ రాజ్యలక్ష్మి మాట్లాడతూ వైసీపీ గవర్నమెంట్ లో దళితులు పై అఘాత్యాలూ జరుగుతున్నాయి. వారికీ తగిన రక్షణ లేకుండ పోయిందని అన్నారు, చిన్నారి పిల్లలు పై ఒక హెడ్ మాస్టర్ లైంగి క దాడులు చేస్తే మహిళా కమిషన్, బాలల రక్షణ కమిషన్, ఏమి అయింది అన్నారు, తాను మహిళా కమిషన్ సభ్యురాలు గా ఉన్నపుడు ఇలాంటి ఘోరాలు చూడలేదు అన్నారు ఏదయినా సమస్య వచ్చిన తక్షణమే స్పందించి న్యాయం చేసే దాన్ని అన్నారు, తక్షణమే ఎంపీపీ -2 స్కూల్ హెడ్ మాస్టర్ పై కఠిన చర్యలు తీసుకోని ఇలాంటి సంఘటన లూ జరగకుండా చర్యలు తీసుకోవాలి అని, చిన్నారి బాలికల కు రక్షణ కల్పించి న్యాయం చేయాలి అని కోరినారు, ఈ కార్యక్రమం లో నరసాపురం పార్లమెంట్ మహిళలు పాల్గొన్నారు

# వికసిద్భారత్ ప్రయోజనాలు- కమిషనర్

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం పురపాలక సంఘ పరిధిలోని స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న కాటన్ పార్కులో "వికసిత భారత సంకల్ప యాత్ర" కార్యక్రమం ఈరోజు మధ్యాహ్నం సమావేశాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలను గురించి ఆ యొక్క డిపార్ట్మెంట్ల వారి ద్వారా పథకాల గురించి సభ్యులకి అందరు కూడా వివరించడం జరిగింది. ఆ పథకాలలో లబ్ధి పొందిన లబ్ధిదారుల చేత ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్న పథకాల గురించి అలాగే పొందిన లబ్ధి గురించి కూడా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసాపురం పురపాలక సంఘ కమిషనర్ మరియు నోడల్ ఆఫీసర్ అయిన డాక్టర్ కోదూరి వెంకటేశ్వరరావు "వికసిత భారత సంకల్ప యాత్ర" కోసం అదేవిధంగా ఈ యొక్క కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి యొక్క విధి విధానాల గురించి చాలా విపులంగా సభ్యుల అందరకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో "వెహికల్ పై డెమో డిస్ప్లే కూడా సభ్యులకి చూపించడం జరిగింది. "వికసిత భారత సంకల్ప యాత్ర" కు సంబంధించి క్యాలెండర్లను, డైరీలను, పుస్తకాలను, పాంప్లెట్లను, టోపీ లను కూడా ఈ సమావేశానికి విచ్చేసిన సభ్యులందరికి కూడా జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసాపురం పురపాలక సంఘ కమిషనర్ హెల్త్ డిపార్ట్మెంట్ వారు బ్యాంక్ సంబంధించి మేనేజర్లు అలాగే రైల్వే డిపార్ట్మెంట్ వారు, ఇన్సూరెన్స్ సంబంధించి డిపార్ట్మెంట్ వారు, గ్యాస్ ఏజెన్సీ వారు కూడా గ్యాస్ యొక్క పనితీరు అలాగే నూతనంగా అప్లై చేసుకున్న వారికి కూడా ఇక్కడ కొత్త కనెక్షన్ ఇవ్వడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ డాక్టర్ కోదూరు వెంకటేశ్వరరావు నర్సాపురం పట్టణ బిజెపి అధ్యక్షులు మునుకోటి.వెంకటేశ్వరరావు జిల్లా సెక్రెటరీ జి. శ్రీనివాసరావు అసెంబ్లీ కన్వీనర్ పి వెంకటేశ్వరరావు సీనియర్ లీడర్ డాక్టర్ ఐ.ప్రకాష్ , ఎం. శిరీష మహిళా జనరల్ సెక్రటరీ సంద్యాల సోమేశ్వర రావు స్టేట్ కౌన్సిల్ మెంబర్ , 29 వార్డు కౌన్సిలర్ శ్రీమతి.సిర్రాకాంతం యూనియన్ బ్యాంక్ రాయపాటి బ్రాంచ్ మేనేజర్ తిమోతి ఎస్బిఐ రాయిపేట ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణంరాజు బ్యాంక్ ఆఫ్ బరోడా ఫీల్డ్ ఆఫీసర్ అమిత్ మెప్మా సీఎంఎం భాస్కర్ సి.ఓ. కే. కృష్ణ ప్రసాద్ , మెప్మా స్వయం సహాయక సంఘ సభ్యులు రిసోర్స్ పర్సన్స్ అందరూ ఈ కార్యక్రమానికి హాజరైనారు.




# మల్లవరం లంక గ్రామంలో రికార్డు స్థాయిలో మూడున్నర కోట్లతో అభివృద్ధి పనులు

## - మల్లవరం కొప్పర్రు మల్లవరం లంక గ్రామాల్లో ప్రారంభోత్సవాలు

నరసాపురం రూరల్.... ప్రభాత వార్త :ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని మల్లవరం లంక గ్రామాలో బుధవారం నాడు రూ:3.40,కోట్లు తో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనాలు చేశారు. రూ:2.70 కోట్లతో నిర్మించిన మల్లవరం కొప్పర్రు వెలివెల ఆర్ అండ్ బి రోడ్డు, రూ: 15,లక్షలు జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన గ్రావెల్ రోడ్డు, రూ:35, లక్షలు జేజేఎం నిధులతో నిర్మించిన రక్షిత మంచినీటి సరఫరా పైప్ లైన్ కు ప్రారంభోత్సవములు రూ:12 లక్షలతో చేపట్టే రక్షిత మంచినీటి సరఫరా పైపులైను పనులకు రాష్ట్ర ప్రభుత్వ చీపి ముదునూరు ప్రసాద్ రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లవరం లంక గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. మల్లవరం మీదుగా కొప్పురు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు 2.70 కోట్లు రైతులకు ఉపయోగపడేలా 15 లక్షలు జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన గ్రావెల్ రోడ్డు రూ :12 లక్షలు తో నిర్మించిన అంగన్వాడీ భవనము ఈరోజు మల్లవరం లంక గ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. మల్లవరం లంక పంచాయతీ వద్ద రూ 12 .80 లక్షలతో చేపట్టే రక్షిత మంచినీటి పథకం పైపులైను నిర్మాణమునకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన అన్నారు. మల్లవరం లంక గ్రామంలో జలజీవన్ మిషన్ నిధులు రూ: 65 లక్షలు రూపాయలు రక్షిత మంచినీరు నిమిత్తం మంజూరు చేయగా గతంలో 35 లక్షలు మొదటి దఫాగా ఇవ్వటం జరిగిందని పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. పైపులు ద్వారా వచ్చే త్రాగునీరు బాగోవట్లేదని గ్రామస్తులు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వారి కోరిక మేరకు రూ:15 లక్షలు





ఫిల్టర్ ఫిల్టర్ బెడ్డ పనులకు మరో రూ: 13 లక్షలు అదనపు పైపులైన్ల నిర్మాణమునకు నిధులు మంజూరు చేసి టెండర్ల పిలిచి పనులు మొదలు పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ గ్రామమునకు సంబంధించి లిఖితపూడి నుంచి మల్లవరం లంక వరకు రూ: 2 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణము పూర్తి చేసేమన్నారు. గ్రామంలో ఉన్న అన్ని మౌలిక సదుపాయాలు రోడ్లు అంగన్వాడి భవనము ప్రారంభించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మల్లవరం లంక గ్రామంలో లింక్ రోడ్డు గా ఉన్న వెలి వెలి, లిఖితపూడి ,మల్లవరం ,నుండి



కొప్పురు ,వెళ్లే రోడ్డు పూర్తిస్థాయిలో నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో చాలా రోడ్ల పనులు మొదలుపెట్టి కొన్ని రోడ్లు పూర్తి చేసుకున్నామని, కొన్ని ప్రగతిలో ఉన్నాయని, కొన్ని పనులు మొదలు పెట్టవలసి ఉన్నాయని ఆయన అన్నారు. ఈ పనులన్నీ వేగవంతం చేసి ఈ ప్రభుత్వం ఇచ్చిన నిధులను పూర్తిగా సద్వినియోగం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపీపీ మై లా బత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, జిల్లా డిసిసిబి డైరెక్టర్ జాన్ కెనడీ, గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల సుజాత, ఎంపీటీసీ ఇంజేటి మేరీ రత్నం, దొంగ మురళీకృష్ణ, చిన్నమిల్లి చందు, పులకండ రామకృష్ణ పోలి శెట్టి గోపీనాథ్, మైలా బత్తుల శ్రీను, తిరుమని కృష్ణంరాజు, పాల రాంబాబు, మేడిది ప్రభాకర్, తణుకుల రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు పెద్దపీట వేసింది టిడిపి - కొల్లు రవీంద్ర

కైకలూరు జనవరి 31 (ప్రభాతవార్త) : బీసీలకు పెద్దపీట వేసిందని తెలుగుదేశం పార్టీ అని మాజమంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు,రాష్ట్ర బిసి సంఘం అధ్యక్షులు కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం మండలంలోని ఆటపాకలో మాజీ జడ్పీటిసి బొమ్మనబోయిన విజయలక్ష్మి, నాని,బలే ఏసు రాజుల అధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు.ప్రధమంగా జ్యోతి రావు పూలే, యన్ టి ఆర్ విగ్రహాల కు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ముఖ్య అతిథి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర స్వాగతం పలికేందుకు ఏలూరు రోడ్డు నుండి 100 మంది బైక్ ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ముఖ్యమంత్రి జగన్‌ను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.జగన్ ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ఎత్తుగడలు వేస్తుంటాడని, బీసీలు ఎవరూ మోస పోవద్దని సూచించారు. బలహీనవర్గాలకు స్వాతంత్ర్యం వచ్చింది ఎన్టీఆర్ టీడీపీని స్థాపించాకే అన్నారు. వైసీపీ పాలనలో బీసీలను అణిచివేశారన్నారు. పేరుకి 56 కార్పోరేషన్‌లు పెట్టినా రూపాయి నిధులు ఇవ్వలేదనీ, సబ్‌ప్లాన్ నిధులూ ఇవ్వలేదన్నారు. టీడీపీ వచ్చిన తర్వాత 24 శాతం రిజర్వేషన్‌తో బీసీలకు రాజ్యాధికారం కల్పించిందని చంద్రబాబు మరో 10 శాతం పెంచి 34 శాతం రిజర్వేషన్లతో బీసీలకు మరింతగా ప్రాతినిధ్యం కల్పిస్తే, జగన్ వచ్చిన తర్వాత 10శాతం తగ్గించి 24 శాతం రిజర్వేషన్‌లతోనే ఎన్నికలు నిర్వహించారన్నారు. ఇంతకంటే ఘోరం ఇంకోటి ఉండదన్నారు.మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ బిసిలకు గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్ అని, వైసీపీ ప్రభుత్వాన్ని అంతం చేయాలంటే ప్రతి ఒక్కరూ ఏకం కావాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త టిడిపి,జనసేన గెలుపే ధ్యేయంగా పని చేయాలని కోరారు.మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు (బాబు)



మాట్లాడుతూ బిసిలంతా ఐక్యతగా ఉండాలన్నారు.ఈ సారి కూడా తనకు ఎంపీ టిక్కెట్ ఇవ్వాలని కోరారు.మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విటల్ రావ్, పెనుమత్స వెంకట్,బలే యేసు రాజు, వీరమల్లు నరసింహ రావు,బొర్రా చలమయ్య,వీరంకి గురుమూర్తి, కొడాలి వినోద్, పూల రాజి,తాడినాడ బాబు,త్రినాథ్ రాజు, జన సేన నాయకులు బి వి రావ్,కొల్లి బాబి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మచ్చలేని మనిషిగా పదవి విరమణ చేయటం అదృష్టం

చాట్రాయి/నూజివీడు,జనవరి 31, ప్రభాతవార్త : భారతీయ స్టేట్ బ్యాంకులో 36 సంవత్సరాలు పాటు వివిధ హోదాలో పనిచేసి మచ్చ లేకుండా పదవి విరమణ పొందటం అదృష్టమని నూజివీడు స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి. బాపూజీ అన్నారు. నూజివీడు డిప్యూటీ మేనేజర్ గా పనిచేస్తూ సింగరాజు సంధ్య పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సేవే లక్ష్యంగా సంధ్య పనిచేశారని చెప్పారు. భారతీయ స్టేట్ బ్యాంకులో వివిధ బ్రాంచ్ లలో పనిచేసిన ఎక్కడ మాట పడలేదని కొని ఆడారు. కుటుంబ సంక్షేమంతో పాటు బ్యాంకుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని అందువల్లే ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారని అన్నారు. బ్యాంకులో అడుగు పెట్టిన దగ్గర నుంచి వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేశారని చెప్పారు. బ్యాంకులో ఎన్ని ఒత్తిడిలో ఉన్న వినియోగదారులపై విసుగు పడకుండ పని చేయడం వల్లే అందరూ ఆమెను మెచ్చుకుంటున్నారు అని చెప్పారు. బ్యాంకులో పని చేయాలంటే ఇంట్లో వారి సహకారం కూడా అవసరమని అవి ఆమెకు మెండుగా ఉన్నాయని చెప్పారు. ఆయన పదవీ విరమణ తర్వాత సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో తల్ప సాయి,లోన్స్ చీఫ్ మేనేజర్ వెంకటేశ్వరావు సిబ్బంది వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



# స్కిల్స్... నవ కల్పన.. కొత్తఆలోచన...

- నవతరానికి పునాది
- పదునైన ఆలోచనతో ప్రపంచానికే పరిచయం
- టెక్నాలజీకి బానిస కాకూడదు
- ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ రామ్మోహన్ రావు

వై. యన్. కళాశాల, నర్సాపురం ప్రభాతవార్త : శ్రీ వై. యన్. కళాశాల ఆడిటోరియంలో బుధవారం విద్యావ్యవస్థలో వస్తున్న సంస్కరణలు మరియు యువత సాధికారత సాధించేందుకు వస్తున్న సవాళ్ళు" అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె . రామ్మోహనరావు గారు ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. ఉన్నత విద్యా మండలి రాష్ట్రంలోని ముఖ్యమైన కళాశాలను ఎంపిక చేసి సదస్సులను నిర్వహిస్తోందని, అందులో భాగంగా మన పశ్చిమ గోదావరి జిల్లా నుంచి నేక్ ఎం గ్రేడ్ వచ్చిన శ్రీ వై. యన్. కళాశాలను ఎంపిక చేసారు. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కే. రామ్మోహనరావు గారు మాట్లాడుతూ "విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులు, మేజర్, మైనర్ సబ్జక్ట్స్, ఇంటర్న్షిప్ ప్రాజెక్ట్స్, స్కిల్స్ అభివృద్ధి చేసుకోవడం, ఆన్ లైన్ లెర్నింగ్ వంటి సంస్కరణలు ద్వారా నాణ్యమైన విద్యను అందిచవచ్చని, అందుకు గాను అవగాహన కల్పించే ఉద్దేశ్యము తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సదస్సులు నిర్వహిస్తుందని వివరించారు. 'డిగ్ వర్క్ ఫోర్స్' ద్వారానే అనేక సంస్థలు వారి కార్యకలాపాలు చేస్తున్నాయి. స్కిల్స్ పెంపొందించుకొని ఇంటి నుంచే సంస్థలకు కావలసిన ప్రాజెక్ట్స్ కంప్లీట్ చేసి ఆదాయవనరులు మెరుగు పరుచుకొన వచ్చని, విద్యార్థినీ విద్యార్థులు అభివృద్ధి పొందాలంటే మూడు ముఖ్యమైన విషయాలు అవసరమని, అవి - స్కిల్స్, నవకల్పనలు. యువతరం ఆలోచన విధానం ఈ మూడింటిని మార్చుకొంటూ క్రొత్త ఆలోచనలతో అనేక నవకల్పనలు చేయడం ద్వారానే అనేక క్రొత్త వ్యాపారాలు, స్టార్ట్ అప్స్ వస్తున్నాయి. ప్రపంచానికి నిన్ను నీవు పరిచయం చేసుకోవాలంటే నీ ఆలోచనలకు పదును పెట్టి నీ అవసరం ప్రపంచానికి, సంస్థలకు ఉన్నదని నిరూపించుకోవాలంటే ముందుగా నీలో స్కిల్స్ పెంపొందించుకోవాలి. అందుకు చదువుకొనే సమయంలోనే తపస్సుగా చదవాలి నాలెడ్జ్ పెంచుకోవాలి. ఇండస్ట్రియల్ రివల్యూషన్ వచ్చినట్లే ఎడ్యుకేషన్ లో కూడా రివల్యూషన్ వస్తున్నాయి. 4.0 నుంచి 5.0 గా ఎడ్యుకేషన్ రివల్యూషన్





వచ్చింది. టెక్నాలజీ కి యువత బానిస కాకుండా టెక్నాలజీ ఉపయోగించు కొంటూ సంకల్పబలం తో అభివృద్ధి పదం వైపు విద్యార్థిని విద్యార్థులు పయనించాలి అందుకు ఇంటర్న్షిప్ ప్రాజెక్ట్స్, కమ్యూనిటీ ప్రాజెక్ట్స్ ఉపయోగ పడతాయని, సోషల్ నెట్వర్కింగ్ లో విద్యార్థిని విధార్థులకు లింక్డ్ఇన్ చాలా ఉపయోగ పడుతుంది. మిగిలిన దేశాలతో పోలిస్తే మన భారతదేశంలో యువత ఎక్కువ శాతం ఉందని అందుకు గాను డిమోగ్రఫికాల్ డివిడెండ్, ఇంక్లుసివ్ ఎడ్యుకేషన్ ద్వారా మన భారతదేశ అభివృద్ధి సాద్యమని" వివరించారు. శ్రీ వై. యన్. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా. చినమిల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ ఉన్నత విద్యా మండలి తీసుకొని వస్తున్న సంస్కరణలు వలన ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలను పెంచవచ్చును అని అన్నారు. శ్రీ వై. యన్. కళాశాల లో అనేక మౌలిక వసతులను కల్పిస్తున్నామని అందువలననే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యతకల్గిన విద్యను అందించటంతో పాటుగా నైపుణ్యం పెంపొందే విదంగా హెచ్.ఆర్.డి సెంటర్, ఇన్నోవేషన్ అండ్ ఎంట్రీప్రేన్యూర్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని, రీసెర్చ్ సెంటర్ ద్వారా వై. యన్. కళాశాలలో రీసెర్చ్ కి పెద్ద పీట వేశామని అన్నారు. కళాశాల ఏకడమిక్ మరియు రీసర్చ్ ఎడ్వైజర్, ఆర్.వి. సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ డా.చింతపల్లి కనకారావు, పి జి డైరెక్టర్ డా. ఎన్. చింతారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, ఇంచార్జ్ డైరెక్టర్ డా. ఆర్. పార్ధసారథి, వైస్ ప్రిన్సిపల్ బెజవాడ వెంకటరత్నం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విధార్థులు పాల్గొన్నారు.

# కబడ్డీలో ఎన్. ఆర్. పి . అగ్రహారం మహిళా టీం ఘనవిజయం

ఉండి .జనవరి31. ప్రభాత వార్త : ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా జిల్లా స్థాయిలో జరిగిన మహిళ కబడ్డీ పోటీల్లో ఎన్ ఆర్ పి అగ్రహారం గ్రామానికి చెందిన కబడ్డీ టీం ఘన విజయం సాధించింది. బుధవారం భీమవరం డిఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ఎన్ ఆర్ పి అగ్రహారం మహిళా టీం పాలకొల్లు మహిళా టీం తలబడ్డాయి. ఓరా ఓ రిగ జరిగిన ఈ పోటీలలో అగ్రహారం టీంకు 60 పాయింట్లు, పాలకొల్లు టీంకు 23 పాయింట్లు వచ్చాయి. 37 పాయింట్లు తో ఘనవిజయం సాధించిన ఎన్ ఆర్ పి అగ్రహారం మహిళా కబడ్డీ టీం ను ఎంపీడీవో రవీంద్ర, గ్రామ సర్పంచ్ సురావరపు కనకదుర్గ వెంకటాచార్యులు, గ్రామ



సచివాలయ కార్యదర్శి జివిటి నాయుడు, గ్రామ రెవెన్యూ అధికారి గోవిందరావు అభినందించారు.

# జోరుగా కోడి పందాలు

కుక్కునూరు–ప్రభాతవార్త : కుక్కునూరు మండల పరిధిలోని పెదరావిగూడెం గ్రామ శివారులో గల శివాలయం వెళ్లే దారి సమీపంలోని మామిడి తోటలో గత కొంతకాలంగా కోడి పందాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ పందాలకు తెలంగాణ ప్రాంతంలోని బూర్గంపాడు, దంతేలబారు,ములకలపల్లి, భద్రాచలం,పాల్వంచ, కొత్తగూడెం,సత్తుపల్లి ప్రాంతాల నుంచి పందెపు రాయుళ్లు తరలివచ్చి పెద్ద మొత్తంలో బెట్టింగ్ లు కాస్తున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు పందాల వైపు వెళ్లకుపోవటం పలు విమర్శలకు దారితీస్తుంది. ఇక్కడ ఒక్కొక్క పందేనికి ముప్పై వేల నుంచి యాభై వేల వరకు బెట్టింగ్ లు కాస్తున్నారు. ఈ పందాల్లో లో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. ఈ పందాలు రాజకీయ నాయకుల అండదండలు తోనే జరుగుతుందని స్థానిక, మండల ప్రజలు



ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఈ పందాలుపై దాడులు చేసి పందాలను ఆపాలని స్థానిక, మండల ప్రజలు కోరుతున్నారు.

# డా.మానుకొండ శ్రీనివాస్ కు అవార్డ్

పెనుమంట్ర, జనవరి–31, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సస్య విజ్ఞాన విభాగం ప్రధాన శాస్త్రవేత్త డా. మానుకొండ శ్రీనివాస్ ఉత్తమ పరిశోధన పత్రం అవార్డు సాధించారు. జనవరి 28,29,30, తేదీలలో మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జవహర్ లాల్ నెహ్రూ కృషి విశ్వ విద్యాలయంలో జరిగిన జాతీయ స్థాయి " సేంద్రీయ మరియు ప్రకృతి వ్యవసాయ విధానాలు–నూతన వ్యవసాయ పోకడల సమావేశంలో పాల్గొన్నారు. మన ఆంధ్రప్రదేశ్ జరుగుతున్న సేంద్రీయ మరియు ప్రకృతి వ్యవసాయం పై చేసిన పరిశోధనా పత్రానికి జాతీయ స్థాయి ఉత్తమ పరిశోధన పత్రంగా అవార్డు సాధించారు. తద్వార ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము పేరు జాతీయ స్థాయిలో మరొక సారి కీర్తించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ను విశ్వ



విద్యాలయ అధికారులు, శాస్త్ర వేత్తలు అభినందించారు. ఈ మూడు రోజుల సమావేశంలో 28 రాష్ట్రాలు, 3 దేశాల నుండి శాస్త్రవేత్తలు సుమారు 250 మంది పాల్గొన్నారని అవార్డు గ్రహీత డా.శ్రీనివాస్ తెలిపారు.

# జి విఎల్ సహకారంతో ఎండపల్లి గ్రామంలో పశువైద్య శిబిరం.

చింతలపూడి ప్రభాతవార్త జనవరి 31.....చింతలపూడి మండలంలోని ఎండపల్లి గ్రామ పంచాయితీలో జీవి ఏ ఎల్ వారి సహకారంతో సేవా సంస్థ ఏలూరు వారి పశువులు ఆవులు గేదెలు మేకలు గొర్రెలు కోళ్లకు ఉచిత వైద్య శిబిరాలను సర్పంచ్ ఎడ్ల మోహన్ రావు ప్రారంభించారు రైతులకు పశువులకు సీజనల్ వారీగా వ్యాధులు నిర్ధారణ చేసి వ్యాధులకు అనుగుణంగా మందులు వేసి నట్లయితే పశువులు ఆరోగ్యకరంగా ఉండి మంచి పాల దిగుబడిని అందిస్తాయని అన్నారు సేవా సంస్థ కార్యదర్శి ఉప్పే రాజారావు మాట్లాడుతూ గోద్రెజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్ వారి సహకారంతో సేవా సంస్థ ద్వారా అనేక గ్రామాలలో పశువైద్య శిబిరాలను నిర్వహించామని ఎండపల్లి గ్రామంలో నిర్వహించడానికి సర్పంచ్ మోహన్ రావు ఎంపీటీసీ గుత్తా కిషోర్ వీరికి ధన్యవాదాలు తెలిపారు జీవి ఏఎల్ కంపెనీ వారు మా సంస్థ ద్వారా చేసే కార్యక్రమాలకు మున్ముందు సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేశ్వరరావు ఎస్ ఏ రాంబాబు గోపాల మిత్రులు రెడ్డి రమేష్ నిమ్మల రామకృష్ణ గోపయ్య పశు



వైద్యం చేశారు సుమారు 452 పశువులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు టైమింగ్స్ గాలికుంటు వ్యాధి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జివిఎల్ సిబ్బంది ఎగ్జిక్యూటివ్ ఏ గణపతి రావు వి చంద్రశేఖర్ ఎం గోపాలకృష్ణ రైతులు గోపి రాధాకృష్ణ వెదుళ్ళ రామారావు తదితరులు పాల్గొన్నారు

# ఫీల్డ్ అసిస్టెంట్లకు న్యాయం జరిగేలా చూస్తా- పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు ప్రభాతవార్త : రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం ఎన్ ఆర్ జి ఎస్ లో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వేలాది మందికి ఉద్యోగ భద్రతతో పాటు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు. ఆయన కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఎమ్మెల్యే రామానాయుడు ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి పాలనలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రతి ఏటా వెయ్యి రూపాయలు చొప్పున పెరగగా జగన్ అధికారంలోకి వచ్చాక వెయ్యి రూపాయలు తగ్గించాడని ఆరోపించారు. చాలీచాలని జీతాలతో ఫీల్డ్ అసిస్టెంట్లు బతకలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే టిడిపి జనసేన ప్రభుత్వంలో న్యాయం



జరిగేలా చూసే బాధ్యత నాదంటూ ఎమ్మెల్యే రామానాయుడు భరోసా ఇచ్చారు.

# యద్దనపూడి సేవలు చిరస్మరణీయం

తాడేపల్లిగూడెం,జనవరి31, ప్రభాతవార్త : పత్రికారంగానికి, సమాజానికి యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి చేసిన బహుముఖ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు నివాళులు అర్పించారు. ప్రముఖ పాత్రికేయుడు,సుప్రసిద్ధ సంఘసేవకుడు యద్దనపూడి సూర్యనారాయణమూర్తి స్మారక ఉత్తమ జర్నలిస్ట్ పురస్కార ప్రదాన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తాడేపల్లిగూడెం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్, ఏ.పి.యు.డబ్ల్యు.జే. పశ్చిమ గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిశెట్టి రంగసురేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రంగస్థల, కళా పరిషత్తుల సమాఖ్య అధ్యక్షుడు బుద్ధాల వెంకట రామారావు మాట్లాడుతూ పాత్రికేయుడిగా, సామాజిక కార్యకర్తగా, కళాసేవకునిగా



యద్దనపూడి చేసిన బహుముఖ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన పాటించిన వృత్తి విలువలను,సేవాస్ఫూర్తిని నేటితరం పాత్రికేయులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబూరావు మాట్లాడుతూ యద్దనపూడి పత్రికా రచనకే పరిమితం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే వారన్నారు.

# ఏ కష్టం వచ్చినా పెద్ద కొడుకులా ఆదుకుంటా..! - ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు

పోడూరు, జనవరి 31,ప్రభాతవార్త: ఆచంట నియోజకవర్గంలో ఏ ఒక్కరికి ఏ కష్టం వచ్చినా పెద్ద కొడుకులా ఆదుకుంటానని స్థానిక శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు పేర్కొన్నారు. బుధవారం పోడూరు మండల తూర్పుపాలెం క్యాంపు కార్యాలయం వద్ద మనసారా ఆసరా సంబరాలు రెండవ రోజు సందడిగా సాగాయి. ఈ సంబరాలకు మహిళలు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కలిగిన ఆర్థిక ప్రయోజనాలను తెలియజేశారు. మహిళలకు అండగా నిలుస్తూ, ఆర్థిక సంక్షేమానికి కృషిచేస్తున్న జగనన్నను వచ్చే ఎన్నికల్లో గెలిపించు కుంటామంటూ మహిళలు చేతులెత్తి చెప్పారు. జగనన్న పాలనకు జేజేలు పలికారు. అనంతరం ఎమ్మెల్యే రంగనాథరాజు మాట్లాడుతూ నియోజక వర్గంలో ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా పెద్ద కొడుకులా ఆదుకుంటానని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సాగిస్తున్న సంక్షేమ పాలన, మహిళలకు చేసిన మేలును ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. మీ ఇంటి ముందుకు వస్తున్న సంక్షేమం చూస్తున్న మీరు వాస్తవాలని గమనించాలనీ కోరారు. వైఎస్సార్ ఆసరా 4వ విడతలో ఆచంట నియోజకవర్గ పరిధిలోని 4288 సంఘాలకు రూ. 172,34,40,288 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. మహిళల అభివృద్ధి



కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసీపీ జెండా ఎగురవేసి జగనన్నను సిఎంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య,జడ్పీటీసీ లు కర్రి సుభాషిణి, గుంటూరి పెద్దిరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిల్లే లావణ్య, సర్పంచ్ లు గొట్టిముక్కల సోనియా రాణి, గుబ్బల ఉషారాణి, యిళ్ల లక్ష్మి చంద్రిక, గుడాల శిరీషా, చుట్టుగుళ్ల పూర్ణిమ, ఎంపీటీసీ అనురాధ వివిధ ప్రజా ప్రతి నిధులు అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధి రామచంద్రపురం సచివాలయానికి సంబంధించి ఆరోగ్య సురక్ష శిబిరాన్ని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని చైర్‌పర్సన్ నాగలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ అధ్యక్షత వహించారు. వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, జిల్లా యూత్ ప్రెసిడెంట్ పడమటి



గిరిబాబు గౌడ్,న కౌన్సిలర్లు తాతకుంట్ల వెంకటనాగలక్ష్మి, పిపిఎన్.చంద్రరావు, అయినాల వెంకటరమణమూర్తి, వెంకటేశ్వరరావు, ఉగ్గం దుర్గాప్రసాద్, ఇతర కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, యుపీహెచ్‌సీ వైద్యులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన ఉచిత యోగ శిక్షణా తరగతులు



పెనుమంట్ర, జనవరి–31, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ప్రాంగణంలో మానవత సంస్థ అధ్వర్యంలో యోగా గురువు పడాల రామచంద్ర రెడ్డి పర్యవేక్షణ లో నెల రోజుల పాటు జరిగిన ఉచిత యోగా శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మానవత అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా గురువు పడాల రామచంద్ర రెడ్డి యోగా లో మెళకువలు అందరికీ అర్థమయ్యేలా చెప్పడమే కాకుండా ఆసనాలు వేస్తూ నెల రోజుల శిక్షణ తరగతులు పర్యవేక్షించడం అభినందనీయం అన్నారు. ఈ యోగా కార్యక్రమం ప్రతి సంవత్సరం మానవత అధ్వర్యంలో జరిగే వేసవి శిక్షణ తరగతులు లో నిర్వహిస్తామని అన్నారు. యోగా తో పాటు చెస్, చిత్రలేఖనం, సంగీతం, కూచిపూడి నృత్యం, కరాటే, కోలాటం శిక్షణ తరగతులు మే నెల–01వ తేదీ నుండి నెల రోజుల పాటు నిర్వహిస్తామని తెలియచేశారు. ముగింపు సమావేశం లో యోగా గురువు పడాల రామచంద్ర రెడ్డి కి దేవస్థాన అధికారి బ్రహ్మానందరెడ్డి, భగవాన్ రెడ్డి లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణమూర్తి, శాంతి రథం కన్వీనార్ కదలి సుబ్రహ్మణ్యం, యోగా సభ్యులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా అన్నదాత ట్రస్ట్ లో భోజనాలు, దుప్పట్లు పంపిణీ



పెనుమంట్ర, జనవరి–31, ప్రభాతవార్త:: మండలంలోని మార్టేరు పంచ గ్రామ రెడ్డి సేవ సంఘం అన్నదాత ట్రస్ట్ కు మండలంలోని కోయేటిపాడుకు చెందిన దాత సత్తి ఆది నారాయణ రెడ్డి, శ్రీమతి అనురాధ మనవరాలు అధ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా భోజనాలు మరియు దుప్పట్లు, పళ్ళు పంచ గ్రామ రెడ్డి సంఘ సభ్యులు పేదలకు పంపిణి చేసారు. దాతలకు పంచ గ్రామ రెడ్డి సంఘము వారు ధన్యవాదములు తెలియజేశారు

# జూడో లో బంగారు పతకం సాధించిన ఎస్ ఆర్ కె ఆర్ విద్యార్థి!




భీమవరం జనవరి 31 ప్రభాతవార్త :జనవరి 30వ తేదీ, మంగళవారం విజయవాడలో పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జే ఎన్ టి యు కె ఇంటర్ కాలేజీ ఎట్ జూడో పోటీలలో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మూడో సంవత్సరం సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న దొండపాటి సింహాద్రి గోల్డ్ మెడల్ సాధించారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో సింహాద్రిని కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వి రంగరాజు ఘనంగా సత్కరించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ హరిమోహన్ మాట్లాడుతూ జూడో లో గోల్డ్ మెడల్ సాధించిన డి సింహాద్రిని ఫిబ్రవరి 5, 6 తేదీల్లో అమృత సర్ లో గురునానక్ విశ్వవిద్యాలయంలో జరిగే జాతీయస్థాయి జూడో పోటీలకు జేఎన్టీయూకే టీం తరఫున ప్రాతినిధ్యం వహించనన్నారని పేర్కొన్నారు. కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చిన సింహాద్రిని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణంరాజు అభినందించారు.

# లోపాలు లేకుండా కులగణన జరగాలి : డీపీఓ శ్రీనివాస విశ్వనాద్



ప్రభాతవార్త–ఏలూరు : పవిత్రమైన ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం కులగణన కార్యక్రమాన్ని చేపట్టిందని ఎటువంటి పొరపాట్లు లేకుండా క్షేత్రస్థాయి సిబ్బంది వివరాలు నమోదు చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి మరియు దెందులూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. వట్లూరు గ్రామ సచివాలయం పరిధిలో డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ ఇంటింటికి తిరిగి కులగణన నమోదు ప్రక్రియ పరిశీలించారు. కులగణన నమోదు ప్రక్రియలో వ్యక్తి, కుటుంబ వివరాలు సేకరించి సెల్ ఫోన్ యాప్ లో పంచాయతీ సిబ్బంది నమోదు చేస్తారని, పెదపాడు మండలంలో 98% కులగణన సర్వే పూర్తయ్యిందని అన్నారు. నమోదు కాబడిన కుటుంబ వివరాల ఖచ్చితత్వాన్ని పరిశీలించడానికి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో తాను క్షేత్రస్థాయి పరిశీలన చెప్పట్టడం జరిగిందని డీపీఓ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది, వాలంటీరులు ఉన్నారు.

# సివిల్ రైట్స్–డే




పోడూరు, జనవరి–31, ప్రభాతవార్త: మండలంలో వేడంగి గ్రామ సచివాలయం వద్ద బుధవారం సివిల్ రైట్స్–డే బుధవారం తహసిల్దార్ ఆర్ వి కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా దళితులపై వేధింపులు, ఇతర అణిచివేత చర్యలు, దళితులు యొక్క హక్కులు, బాధ్యతలు, ప్రభుత్వం నుండి దళితులకు లభించే వివిధ సదుపాయాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె. రాంబాబు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిడదవోలు పట్టణ లో రూ.4.90 కోట్లతో పట్టణా అభివృద్ధి

## - మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ

నిడదవోలు జనవరి 31 (ప్రభాతవార్త) :తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణం లో రూ 4.90 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ తెలిపారు. పురపాలక సంఘ కౌన్సిల్ హాలునందు నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. పట్టణంలోని 28 వార్డులలో ఆయా అవార్డు కౌన్సిలర్ల అభ్యర్థన మేరకు వివిధ అభివృద్ధి పనులకు 3.4 3 కోట్ల రూపాయలతో అనేక పనులను ప్రతిపాదించామని వూడా నిధులు 1. 47 కోట్ల రూపాయలతో అభివృద్ధి ప్రజలకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతంగా ప్రారంభమవుతున్నాయని సహకరించిన వ్యాపారులు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ సమయంలో లైటింగ్ వాటర్ సప్లై సంబంధించిన ప్రత్యామ్నాయ పనులకు 67 లక్షల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. పట్టణంలో ఎంతో కాలం క్రితం ఏర్పాటు చేసిన వాటర్ పైప్లైన్ సంబంధించి పూర్తిస్థాయిలో మరమ్మతులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ పనులకు గాను 15వ ఆర్థిక సంఘం నిధులతో పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వీధి వ్యాపారుల చట్టం వీధి వ్యాపారస్తులకు ఆర్థిక పరిపుష్టి మౌలిక వసతులు కల్పనలో భాగంగా పురపాలక సంఘ పరిధిలోని వీక్లీ మార్కెట్లో 50 లక్షలతో తయారు చేసిన అభివృద్ధి పనుల



అంచనాలను ఉన్నత అధికారులకు పంపినట్లు ఆయన తెలిపారు.. ఈ సమావేశంలో ఏజెండాలోని పలు అంశాలను చర్చించి ఆమోదిస్తున్నట్లు అయిన వెల్లడించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఆరుగుళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులకు గాను మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ కు సహకరిస్తున్న కౌన్సిల్ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు.టిడిపి కౌన్సిలర్ కారంకి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల పైపులైన్ల మరమ్మత్తుల కారణంగా ట్యాంకర్ల ద్వారా పట్టణంలో ప్రజలకు మంచినీటి సరఫరా చేయడం పట్ల ఆయన సిబ్బందికి అధికారులకు ఆయన అభినందనలు తెలుపుతూ దానికి అయిన ఖర్చు వివరాలను తెలియజేయవలసినదిగా కోరారు. వైస్ చైర్మన్ వెలగాడ బాలరాజు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ చూపిన చొరవ సహకరించిన అధికారులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి వివిధ శాఖల అధికారులు కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జి విఎల్ సహకారంతో ఎండపల్లి గ్రామంలో పశువైద్య శిబిరం


చింతలపూడి ప్రభాతవార్త జనవరి 31.....చింతలపూడి మండలంలోని ఎండపల్లి గ్రామ పంచాయితీలో జీవి ఏ ఎల్ వారి సహకారంతో సేవా సంస్థ ఏలూరు వారి పశువులు ఆవులు గేదెలు మేకలు గొర్రెలు కోళ్లకు ఉచిత వైద్య శిబిరాలను సర్పంచ్ ఎడ్ల మోహన్ రావు ప్రారంభించారు రైతులకు పశువులకు సీజనల్ వారీగా వ్యాధులు నిర్ధారణ చేసి వ్యాధులకు అనుగుణంగా మందులు వేసి నట్లయితే పశువులు ఆరోగ్యకరంగా ఉండి మంచి పాల దిగుబడిని అందిస్తాయని అన్నారు సేవా సంస్థ కార్యదర్శి ఉప్పే రాజారావు మాట్లాడుతూ గోద్రెజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్ వారి సహకారంతో సేవా సంస్థ ద్వారా అనేక గ్రామాలలో పశు వైద్య శిబిరాలను నిర్వహించామని ఎండపల్లి గ్రామంలో నిర్వహించడానికి సర్పంచ్ మోహన్ రావు ఎంపీటీసీ గుత్తా కిషోర్ వీరికి ధన్యవాదాలు తెలిపారు జీవి ఏఎల్ కంపెనీ వారు మా సంస్థ ద్వారా చేసే కార్యక్రమాలకు మున్ముందు సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేశ్వరరావు ఎస్ ఏ రాంబాబు గోపాల మిత్రులు రెడ్డి



రమేష్ నిమ్మల రామకృష్ణ గోపయ్య పశు వైద్యం చేశారు సుమారు 45 పశువులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు టైమింగ్స్ గాలికుంటు వ్యాధి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జివిఎల్ సిబ్బంది ఎగ్జిక్యూటివ్ ఏ గణపతి రావు వి చంద్రశేఖర్ ఎం గోపాలకృష్ణ రైతులు గోపి రాధాకృష్ణ వెదుళ్ళ రామారావు తదితరులు పాల్గొన్నారు

# పేదల ఇండ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పక్రియ వేగవంతం చెయ్యాలి..

ఉండి.జనవరి 31. ప్రభాతవార్త : ఉండి మండలం ఉండి గ్రామ సచివాలయం నెం.1 పరిధిలోని పాములపర్రు గ్రామానికి చెందిన ఇండ్ల పట్టాల రిజిస్ట్రేషను ప్రక్రియను ఆన్లైన్ లో జిల్లా జాయింటు కలెక్టరు రామ్ సుందర్ రెడ్డి స్వయంగా బుధవారం పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నూతన ఫార్మేట్ ద్వారా లబ్ధిదారులను హక్కుదారులుగా రిజిస్ట్రేషను ప్రక్రియను పగడ్బందీగా పూర్తి చెయ్యాలన్నారు. ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషను ప్రక్రియ పర్యవేక్షణకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించామని ఆయన తెలిపారు. పొరపాట్లకు తావులేని విధంగా, ఒకటికి రెండుసార్లు సరిచూసుకుని పక్కాగా రిజిస్ట్రేషన్లను పూర్తి చేయాలన్నారు. నిరుపేదలు సంతృప్తి చెందేలా ఇండ్ల పట్టాలు రిజిస్ట్రేషను చేసి, మంచి ఫలితాలు



తీసుకురావాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, తహశీల్దారు ఏడిద శ్రీనివాస్, యంపిడివో యస్ రవీంద్ర, ఇ – డిస్ట్రిక్టు మేనేజరు పి. భార్గవ రామ్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన సమచార శాఖ ఉద్యోగిని మల్లేశ్వరికి ఆత్మీయ సత్కారం

ప్రభాతవార్త–ఏలూరు : జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన మేడిది మల్లేశ్వరిని డిపిఆర్వో ఆర్.విఎస్.రామచంద్రరావు, సహచర ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. బుధవారం సాయంత్రం స్థానిక డిపిఆర్వో కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఆఫీసు సబార్డినేట్ యం. మల్లేశ్వరికి ఆత్మీయ వీడ్కోలు సత్కారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబందాల అధికారి ఆర్.విఎస్.రామచంద్రరావు మాట్లాడుతూ 21 సంవత్సరాలు సమాచార శాఖలో అంకిత బావంతో విధులు నిర్వహించి అందరి ఆదరాభిమానాలు పొందారన్నారు. ఆమె సర్వీసులో చేసిన సేవలు గురించి తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ అనేది సహజమని



వారి సర్వీసులో ఉండగా చేసిన సేవలు సహ ఉద్యోగులకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కె.ధనుంజయరాజు, సిహెచ్.రాంబాబు, కె.సూర్యనారాయణ, డి.శౌరి ప్రసాద్, టి. బాబూరావు, పత్తి సాగర్, ఎస్ గంగాధర్, రామారావు, పి.శారద, జివి.రత్నం, ఎస్. సంధ్యాకమల తదితరులు పాల్గొన్నారు.

# గైనిక్ దంత సమస్యలపై అవగాహన

పెనుమంట్ర, జనవరి–31, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు ప్రభుత్వ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో పాలకొల్లు శేషాద్రి ఆసుపత్రి గైనకాలజిస్ట్ డా.సుజయశ్రీ మరియు పెనుగొండ రత్నాస్ దంత వైద్యశాల డా. మేడపాటి మురళీ జోగి రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత గైనిక్ మరియు దంత సమస్యలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో డా. పోడూరు కృష్ణ మూర్తి, డిసి ఫర్ వికాసం జయప్రకాష్ నారాయణ, కళాశాల డీన్ రత్న భారతి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది. పాల్గొన్నారు.



# ఓపెన్ యూనివర్సిటీ తరగతులు ప్రారంభం...


చింతలపూడి ప్రభాకర్ జనవరి 31...చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డా"ర్ బి. ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లోని, మొదటి సెమిస్టర్ యొక్క కాంట్రాక్టు ప్రోగ్రాం కింద, విద్యార్థులకు తరగతులు వచ్చే ఆదివారం అనగా 04.02.2024 నుండి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని యూనివర్సిటీ లెర్నర్ సపోర్ట్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీ. బి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిలబస్ లోని మొదటి సగము పై క్లాసులు నిర్వహించబడతాయని, మిగిలిన సగము సిలబస్ ఆన్లైన్ క్లాసులు ద్వారా పూర్తి చేయబడుతుందని దాని తాలూకు షెడ్యూలు యూనివర్సిటీ అధికారులు తర్వాత తెలియజేస్తారని అన్నారు.

# ఉత్సాహంగా బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ

పెనుమంట్ర, జనవరి–31, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామంలో బుధవారం పెదపేట, పుంత వీధి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమానికి మహిళలల నుండి విశేష స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి ద్వారా చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు సంవత్సరానికి రూ. 15,000/–, తల్లికి వందనం ద్వారా నెలకు రూ. 1,500/– చొప్పున సంవత్సరానికి రూ. 18,000 ,అన్నదాత ద్వారా ప్రతీ రైతుకు సంవత్సరానికి రూ. 20,000/–, యువగళం ద్వారా డిగ్రీ పూర్తిచేసి జాబ్ లేని వారికి నిరుద్యోగ భృతి నెలకు రూ. 3,000/– సంవత్సరానికి రూ. 36,000/– సంక్షేమంతో పాటుగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు మరియు ఉచిత బస్ సౌకర్యం పథకాలకు మహిళలల నుండి విశేష స్పందన లభిస్తుంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ముక్కుతో ఈల వేసి ప్రపంచ రికార్డ్..




ఈల ఒకప్పుడు అబ్బాయిలకు మాత్రమే సొంతమైన నైపుణ్యం కానీ ఈ తరం అమ్మాయిలు అబ్బాయిలతో పోటీపడి మరి ఈల వేస్తున్నారు. సాధారణంగా ఈల అంటే నోటితో వేయడం మనకు తెలుసు. కానీ, కెనడాకు చెందిన లులు లోటస్ అనే మహిళ మాత్రం అందరిలా నోటితో కాకుండా ముక్కుతో ఈల వేస్తూ ఆశ్చర్యపరుస్తోంది. తన ప్రత్యేకతతో తాజాగా 'గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్'లోనూ స్థానం సంపాదించుకుంది. మరి, లులుకు ఇదెలా సాధ్యమైందో తెలుసుకుందామా..

**ఏడేళ్ల వయసులో...** లులుది కెనడాలోని మిస్సిసాగా అనే ప్రాంతం. అందరిలాగే సాధారణ అమ్మాయిలా పెరిగిన లులుకి. తనలో ముక్కుతో ఈల వేసే నైపుణ్యం ఉందన్న విషయం ఏడేళ్ల వయసులో తెలుసుకుందట! ఈ క్రమంలోనే తన నైపుణ్యాన్ని అందరి ముందూ ప్రదర్శించడానికి విపరీతమైన ఆసక్తి కనబరిచేదట. ఈ క్రమంలో అప్పుడప్పుడూ తరగతి గదిలోని టీచర్లు, స్నేహితులతో ప్రాంక్ చేసేదట. తను ముక్కుతో ఈల వేసినప్పుడు ఆ శబ్దం ఎక్కడ నుంచి వస్తుందోనని తన చుట్టూ ఉన్న వారంతా తెగ వెతికేవారట. ఇలా ఎవరూ కనిపెట్టకుండా ముక్కుతో ఈల వేస్తూ అందరినీ ఆటపట్టించడం చాలా సందర్భాల్లో ఆస్వాదించినట్టు లులు ఎప్పుకొచ్చింది.

**ఆ డాక్యుమెంటరీతో....** లులు తన గొంతు కండరాలను సవరించుకొని ముక్కులోంచి గాలి వచ్చేలా చేస్తుంది. తద్వారా ముక్కుతో ఈల వేస్తుంటానని లులు అంటోంది. ఓ సందర్భంలో సంగీత కళాకారుడు స్టీవ్ అయోకి సంబంధించిన డాక్యుమెంటరీని చూసిందామె. ఈ క్రమంలో అతడు తన సంగీత ప్రతిభతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్నాడని తెలుసుకుంది. దాంతో లులు కూడా తన ప్రత్యేకతతో ప్రపంచ రికార్డ్ సొంతం చేసుకోవాలని నిర్ణయించుకుంది. అప్పట్నుంచి గిన్నిస్ రికార్డే లక్ష్యంగా ప్రయత్నించనంటోందామె.

**ఆ క్షణం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ...** గిన్నిస్ రికార్డు కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి? రికార్డు సాధించాలంటే ఎలా ముందుకెళ్లాలి? వంటి వివరాలన్నీ తెలుసుకున్న లులు.. ఈ క్రమంలో 'ఈల'ను రికార్డ్ చేయడానికి వివిధ రకాల పరికరాలను ఉపయోగించాలని తెలుసుకుంది. అలా ముక్కుతో ఈల వేసి ఓ పరికరం సహాయంతో రికార్డు చేసిన ఈల శబ్దం 44.1 డెసిబుల్స్‌గా నమోదైంది. దాంతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారు లులు ఘనతను అత్యంత బిగ్గరగా వేసి ఈల'గా గుర్తించారు. తాజాగా సంబంధిత రికార్డు పత్రాన్ని ఆమెకు అందించారు. దాంతో తన చిరకాల స్వప్నం నెరవేరిందని సంబరపడిపోతోందామె. గది లోపల ఈల శబ్దాన్ని రికార్డ్ చేయడానికి వాతావరణం అనువుగా ఉంది. అక్కడున్న అధునాతన సాంకేతికత, నిపుణుల సహాయంతో అనుకున్న దానికంటే వేగంగానే ఈలను రికార్డ్ చేయగలిగాను. అంటున్న లులు. తన ఈల రికార్డ్‌కు సంంధించిన వీడియోని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా రెండు రోజుల్లోనే 7 లక్షలకు పైగా వీక్షణలు వచ్చాయి. దాంతో లులు ప్రత్యేక నైపుణ్యాలు ప్రపంచమంతా పాకాయి.

**వేధింపుల్ని ఎదుర్కొని....** లులు ప్రత్యేకత గురించి తెలుసుకుంటే



ఎంత ఆశ్చర్యం కలుగుతుందో ఆమె వ్యక్తిగత జీవితం గురించి తెలిస్తే అంతే బాధ కూడా కలుగుతుంది. ఒకానొక సమయంలో లులు తన భర్త చేతిలో గృహహింసను ఎదుర్కొంది. ఆ బాధను తట్టుకోలేక వివాహబంధం నుంచి బయటికొచ్చి. తన ఇద్దరు పిల్లలతో ఒంటరి జీవితాన్ని గడుపుతోంది. లులు వీగన్ డైట్‌ను అనుసరిస్తుంది. అయితే ఈ డైట్ వల లెన్నో ప్రయోజనాలున్నాయని చెబుతోన్న ఆమె. పిల్లలకూ వీగన్ డైట్‌పై అవగాహన పెంచాలనుకుంది. ఈ క్రమంలోనే ఈ ఆహార శైలిపై పలు స్టోరీ బుక్స్ రాసి మార్కెట్లోకి విడుదల చేస్తోంది. అలాగే తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా వివిధ అంశాలపై మీడియోలు రూపొందిస్తూ పోస్ట్ చేస్తుంటుంది ఆమె. లులు ఐదేళ్ల కొడుక్కి కూడా ఈ ప్రత్యేకమైన నైపుణ్యం ఉందట. తన బాబు కూడా ముక్కుతో ఈల వేస్తాడని అంటోన్న ఈ విజల్ మామ్. పెద్దయ్యాక తన కొడుకే తన రికార్డును చెరిపేసినా ఆశ్చర్యం లేదంటోంది.

# సహజంగా పరిమళిద్దాం..



పార్టీ, ఫంక్షన్ ఉంటే చాలు, అందంగా ముస్తాబు అయిపోతాం. తాజాదనం కోసం పెర్‌ఫ్యూమ్స్ వాడేస్తాం. అయితే వాటిల్లోని రసాయనాల కారణంగా కొన్నిసార్లు దుస్తులు పాడయ్యే అవకాశం ఉంది. అలా జరగకూడదంటే ఈ సహజ నూనెలు వాడాల్సిందే..

**లావెండర్..** ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. లావెండర్ ఆయిల్ నరాలను శాంతపరచి, మానసిక స్థితిని మెరుగుపరచడానికి సాయపడుతుంది.

**పెప్పర్‌మింట్..** ఈ నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కారణంగా దీన్ని పెర్‌ఫ్యూమ్‌గా వాడుకుంటే రోజంతా ఆహ్లాదంగా దీన్ని పెర్‌ఫ్యూమ్‌గా వాడుకుంటే, రోజంతా ఆహ్లాదంగా ఉంటుంది.

**గంధం నూనె..** చందనం శీతలీకరణ గుణాలకు అనుగుణంగా ఉంటుంది. చర్మ సౌందర్యానికి ప్రసిద్ధి చెందిన గంధపు ఎసెన్షియల్ ఆయిల్‌ను పెర్‌ఫ్యూమ్‌గానూ ఉపయోగించవచ్చు. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి తాజాదనాన్ని అందిస్తుంది.

**రోజ్ ఎసెన్షియల్ ఆయిల్..** ఉత్తేజపరిచే సువాసనను కలిగి ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఆందోళన, ఒత్తిడులను తగ్గిస్తుంది. ఇది చర్మ సంరక్షణకు కూడా మంచిది.

# మళ్లీ వెల్వెట్ ఫ్యాషన్..







మృదుత్వం, సుకుమారం పడతుల సొంతం. వారి కోసం మళ్లీ వచ్చింది వెల్వెట్ ఫ్యాషన్. సుతిమెత్తగా మెరిసే ఈ మఖ్‌మల్ దుస్తుల్లో అందం రెట్టింపు అవుతోందిన. సంప్రదాయపు చీరకు జతగా పొడవు చేతుల బ్లవుజుతోపాటు బ్లేజర్, లెహెంగా, పెప్లం బ్లవుజు, జాకెట్స్, స్లిమ్ స్ట్రెచ్ బెల్‌బాటం అంటూ పాశ్చాత్య డిజైన్లలో పడతులు మెరిసిపోతున్నారు.





# మిర్చి పచ్చడి..

రోటి పచ్చడి పేరుచెబితే చాలు మనందరికీ నోరూరుతుంది కదూ! వంకాయ, దోసకాయ లాంటి పచ్చళ్లు ఇష్టంగా తింటాం. ఇక పచ్చిమర్చి గురించి చెప్పాల్సిందే ముంది. చాలా నచ్చేస్తుంది. కానీ మిర్చితో చేస్తే ఆ మంట



నసాళానికి అంటుతుంది. అంత ఘాటు తట్టు కోలేం. కొంచెం తగ్గాలంటే ఇలా ప్రయత్నించండి. ఇది చేయాలంటే. పావు లేద పచ్చిమిరప కాయలకు అంతే తూకంలో చింపండు, ఉప్పు, వెల్లుల్లి, కరివేపాకు, చిక్కటి పుల్లమజ్జిగ, తాలింపు దినుసులు, నూనె ఉంటే సరిపోతుంది. కడాయిలో నూనె కొద్దిగా కాగాక పచ్చిమర్చి వేసి వెంటనే మజ్జిగ పోయాలి. సన్న సెగ మీద మజ్జిగను ఇంకావ్వాలి . పొయ్యి కట్టేసి చల్లారాక నానపెట్టిన చింతపండు, ఉప్పు, వెల్లుల్లి రెబ్బలు జతచేసి గ్రైండ్ చేసి, తాలింపు వేస్తే సరి ఘుమఘుమలాడే మజ్జిగ మిరి పచ్చడి' సిద్ధం. మజ్జిగ మరగడం వల్లప్రతూప్యేకమైన రుచి వస్తుంది. కారం కూడా తగ్గుతుంది. ఇది అన్నం, దోశ, చపాతీ, పునుగులు ఎందులోకైనా బాగుంటుంది.

## చెలి చిట్కా

- సూప్‌ను స్టవ్‌మీదనుండి దించి రెండుచెంచాల పాలమీగడ కలపండి రుచిగా ఉండటమే కాక చిక్కదనం వస్తుంది.
- కొత్తచీపురు ఎక్కువకాలం రావాలంటే కొంచెం నీటిలో ఉప్పువేసి వేడిచేయండి వేడిచేసిన నీటిలో చీపురు మొదళ్ళను నానబెట్టండి.

# తక్షణం చికిత్స చేయించండి ..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** మా అమ్మాయి విపరీత ధోరణి ప్రదర్శిస్తోంది. స్నేహితులతో కలిసి తిరుగుళ్ళు నేర్చుకున్నది. చదువులో బాగా వెనకబడింది. రాత్రంతా ఫోన్‌లో మాట్లాడుతూ ఉంటుంది. ఒంటరిగా గదిలో కూర్చుని స్నేహితులతో ఛాటింగ్ చేస్తుంటుంది. పగలంతా నిద్రపోతుంది.. కొద్ది రోజులు చాలా బుద్ధిమంతురాలుగా ఉంటుంది. మరికొద్ది రోజులు విపరీతంగా ప్రవర్తిస్తుంది. ఆమెకు ఏదైనా సలహా ఇస్తే ఎదురు తిరిగి మాట్లాడుతుంది. ఒక్కోసారి చేతిలో ఏది ఉన్నా నేలకేసి విసిరికొడుతుంది. ఇప్పటికే కొన్ని సెల్‌ఫోన్లు, టివి రిమోట్‌లు పగిలి పోయాయి. కొన్ని సందర్భాలలో ఏడుస్తుంది. మరి కొన్ని సార్లు విపరీతంగా ప్రవర్తిస్తుంది. గత నెల కాలేజి యాజమాన్యం మమ్మల్ని పిలిపించి అమ్మాయి ప్రవర్తన బాగాలేనందున తీసుకుని వెళ్ళమన్నారు. ఇక చేసేదిలేక వెంట బెట్టుకుని వచ్చాము. ఉన్న ఒక బిడ్డ పరిస్థితి ఇలా కావడంతో నేను, నా భర్తకూడ దిగులుపడ్డాము. మా అత్తగారి సలహా మేరకు గ్రహశాంతి పూజలు చేశాము. ఒక ప్రముఖ మాంత్రికుని చేత తాయెత్తులు కట్టించాము. అయినా ఆమె ప్రవర్తనలో మార్పురాలేదు. ఇటీవల ఒక రోజు ఎలాగో నిద్రమాత్రలు తెచ్చుకుని మింగేసింది. ఎంతకూ నిద్రతేవకపోయేసరికి అనుమానం వచ్చి డాక్టర్ వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించాము. తాను నిద్ర కోసం మాత్రలు ఎక్కువగా మింగాను తప్ప ఆత్మహత్యా ప్రయత్నం చేయలేదని చెప్పింది. అయితే ఆమె మాటల్లో అప్పుడప్పుడు ఆత్మహత్యా భావనలు కనిపిస్తున్నాయి. ఈ వివరాలు తెలుసుకున్న డాక్టరు ఆమెకు సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించడం మంచిదని సలహా ఇచ్చారు. అయితే కౌన్సెలింగ్ ద్వారా నయం చేయించవచ్చని నా స్నేహితురాలు ఒకామె చెప్పారు. ఇచ్చే మందుల వల్ల సైడ్ ఎఫెక్ట్ ఎక్కువగా ఉంటాయని అంటున్నారు. ఎక్కువగా మత్తులో ఉండటం వల్ల శరీర బరువు విపరీతంగా విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని తెలిసింది. ఆమె వయస్సు 21 సంవత్సరాలు. ఎంబిఎ చదువుతున్నది. ఎత్తు ఐదు అడుగుల నాలుగు అంగుళాలు. బరువు 65 కిలోలు ఉంది. అప్పుడప్పుడు తలనొప్పి, వళ్లు నొప్పులు అంటుంది. ఆకలి తగ్గింది, నిద్ర పట్టడం లేదంటుంది. గత కొద్ది నెలలుగా రుతుక్రమం బాగా ఆలస్యం అవుతున్నది. గత కొంత కాలంగా ఎవరితోను కలవకుండా గదిలోనే ఉంటున్నది. రాత్రంతా ఫోన్‌లో మాట్లాడుతూ, ఛాటింగ్ చేస్తూ గడిపేస్తుంది. ఉదయం ఆలస్యంగా నిద్రలేస్తుంది. నిదానంగా స్నానం చేసి తిని మళ్లీ పడుకుంటుంది. పెళ్ళీడుకు వచ్చిన కూతురు ఇలా ఉండటం చూసి మా అత్త నన్ను విమర్శిస్తోంది. ఆడపిల్లను ఇలాగే నా పెంచేది అంటూ ప్రశ్నిస్తోంది. నేను ఒక కాలేజీలో లెక్చరర్‌గా ఉన్నాను. మావారు కూడ ప్రభుత్వ ఉద్యోగి. నలుగురికి చెప్పే స్థితిలో ఉన్న నేను ఇప్పుడు నలుగురి చేత మాట పడాల్సి వస్తోంది. ఒక్కోసారి నేను కూడా డిప్రెషన్‌కు గురవుతున్నాను. మావారు, మా అత్త పరిస్థితులను అర్థం చేసుకోకుండా నన్ను నిందించడాన్ని సహించలేకపోతున్నాను. ఈ పరిస్థితులలో నాకు ఒక్కోసారి ఆత్మహత్య చేసుకుంటే పోతుందన్న భావన కలుగుతున్నది. ఈ నేపథ్యంలో మా అమ్మాయిని మామూలు మనిషిగా మార్చాలి. అంటే ఏమి చేయాలి. కౌన్సెలింగ్ ద్వారా పూర్తిగా మార్చవచ్చాలేక సైకియాట్రిస్టు వద్ద చికిత్స తప్పని సరా? అన్న విషయాలను వివరించగలరు.

**- ఒక సోదరి, విశాఖపట్నం**



**జవాబు :** అమ్మా, మీ అమ్మాయి సమస్య అర్థం అయ్యింది. ఆమే తీవ్రమైన మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నది. మీరు అందించిన సమాచారం ప్రకారం ఆమె సెల్‌ఫోన్ అడిక్షన్ వల్ల పలు సమస్యలు కొనితెచ్చుకున్నది. నిరంతరం సెల్‌ఫోన్‌తో గడపడం, రాత్రుల్లో ఎక్కువగా మేల్కోవడం వల్ల మానసిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత తలెత్తి ఉంటుంది. అలాగే ఆమెలో ప్రేమ వ్యవహారాలు ఉండే అవకాశం ఉంది. లేదా అశ్లీల వీడియోలు ఊడటం లాంటి వ్యసనం కూడ ఉండవచ్చు. ఇవి అనుమానం మాత్రమే నిజం కాక పోవచ్చు. అయితే మానసిక సమస్యలు, రుగ్మతలను అన్ని కోణాలలో పరిశీలించాలి. వ్యక్తిత్వం, ప్రవర్తన, ఆలోచనలల్లో లోపాలను కౌన్సెలింగ్ ద్వారా తగ్గించవచ్చు. తీవ్రమైన రుగ్మతలకు సైకియాట్రిస్టు చికిత్స తప్పని సరి. సైకియాట్రిస్టు ఇచ్చే మందుల వల్ల కొంతసైడ్ ఎఫెక్ట్ ఉంటాయి. అనడంలో సందేహం లేదు. చాలమందుల్లో సైడ్ ఎఫెక్ట్స్ కలిగించే పదార్థాలు ఉంటాయి. అయితే వాటి నుంచి బయట పడే మార్గాలు ఉంటాయి. డాక్టరును అడిగితే జాగ్రత్తలు, సూచనలు చెపుతారు. మాత్రలు వేసుకుంటే మత్తు కలుగుతుంది. బరువు పెరుగుతుంది, సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. అనడం సహేతుకం కాదు. అన్ని మానసిక రుగ్మతలను కౌన్సెలింగ్, ఇతర ప్రక్రియలతో తగ్గించడం సాధ్యం కాదు. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమెలో ఉద్వేగ లోపాలు, మానసిక ఒత్తిడి, డిప్రెషన్ లక్షణాలు కనిపిస్తున్నాయి. ఆమె సెల్‌ఫోన్సు, రిమోట్లు పగలకొట్టడం బట్టి సైకోసిస్ లక్షణాలు కూడ ఉన్నాయనిపిస్తుంది. అయితే పూర్తి పరీక్షలు చేయకూడా రుగ్మతలను నిర్ధారించలేము. కాబట్టి తక్షణం సైకియాట్రిస్టు ద్వారా పరీక్షలు చేయించి చికిత్స ప్రారంభించండి. అనవసరంగా మీలో మీరు బాధపడటం మాని పరిష్కారం కోసం ప్రయత్నం చేయండి.

వ్యధ

# షిరిడీయే కాశీ



ఆధ్యాత్మికం

షిరిడీ మాఝే పండరీ పుర, సాయి బాబా రమావర' అంటూ కీర్తిస్తాడు దాసగణు మహారాజ్. డాక్టర్ రామస్వామి అయ్యంగార్, బచ్చు పాపయ్య శ్రేష్ఠితో కలసి షిరిడీ యాత్ర చేశారు. రామస్వామి గారికి షిరిడీయే కాశీ క్షేత్రమనిపించింది. దాసగణుకు షిరిడీని కాశీగా తలంచి, సాయిని విశ్వనాథునిగా సేవించి ఊరుకోలేదు. కాశీ యాత్ర చేసినవారు తమకు ఇష్టమైన ఒకదానిని కాశీలో విడచి పెట్టటం సామాన్యంగా జరిగే విషయము. ఇక్కడ డాక్టర్ రామస్వామి గారు కూడా అలాగే చేయాలని నిశ్చయించుకున్నారు. చిన్న తనం నుండి తమలపాకులు వేసుకోవటం ఆయనకు అలవాటు. అట్టి తమలపాకులను వదలటానికి నిర్ణయించుకున్నాడు.

ఆ ఇద్దరూ సాయిని దర్శించుకుని తిరుగు ముఖం పట్టారు 27 ఏప్రిల్ 1938న. షిరిడీ నుండి ఎద్దుల బండిపై వారు ప్రయాణం సాగిస్తున్నారు. చెట్టియార్ తన పాన్ డబ్బాను తీసి, తమలపాకులను యథావిధిగా వేసుకుంటున్నాడు. అయనయంగారికి తాను షిరిడీ నుండి కాకుండా మద్రాసు నుండి పాన్‌ను వదిలితే బాగుంటుంది అనిపించింది. పాన్ డబ్బా తీసి ఆకు, వక్కలను నమలసాగాడు. వెంటనే నోరంతా పొక్కింది. నాలుక పుండైంది. ఏదోలే అనుకున్నాడు. ఈ లోగా రహతా వస్తే తన వెంట పాన్ డబ్బాను బండిలోనే ఉన్న చెట్టియార్ దగ్గర ఉంచి, తమలపాకులు కొని తెచ్చుకున్నాడు. వాటిని దబ్బాలో పెడదామని చూస్తే డబ్బా కనిపించలేదు. ఏమైంది? చెట్టిగారక్కడే కూర్చున్నారు ఆశ్చర్యపాకులు వేసుకోవటం కాదుగదా, చివరకు ఏ పదార్థాన్ని నమలలేక, మ్రింగలేక పోయాడు. ఇలా 18 రోజులు గడిచాయి. అయ్యంగారికి తెలిసింది. తాను సాయికి ఇచ్చిన మాటను ఉల్లంఘించినందుకు అంటు తమలపాకులను అక్కడనే వదిలి, మరల అక్కడే వేసుకోవటం, మొదటనే రామదాసు నుండి వదలి పెడతాను అనుకుని, ప్రయాణంలో వేసుకుని ఉండవచ్చు. కాని అయ్యంగారు అట్లా చేయలేదు. సాయిపై ప్రేమాభిమానాలు అయనయంగార్‌కు ఉప్పొంగాయి. తన ప్రతి నడవడికను సాయి గమనిస్తున్నాడని గ్రహించాడు. సాయికి సంపూర్ణ శరణాగతుడయ్యాడు. ఈనాడు ఏప్రిల్ 27 సాయితో మొక్కుబడులు, తీర్చడాలు మొదలగు వాటితో జాగ్రత్తగా వ్యవహరించాలి అని గ్రహిద్దాం.



**- యం.పి.సాయినాథ్**

## విశాఖ టెస్టుకు నలుగురు

# స్పిన్నర్లతో టీమిండియా!



**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తో తొలిటెస్టులో ఘోరపరాభవం చవిచూసిన టీమిండియా రెండో టెస్టుకు మరింత సమస్యలు ఎదుర్కొంటున్నది. ఓవైపు గాయాల బెడద టీమిండియాను వేధిస్తుండగా మరోవైపు టీమ్ కాంబినేషన్ ఎంపిక తలనొప్పిగా మారింది. ముఖ్యంగా స్పిన్‌తోపాటు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వైజాగ్ పిచ్‌పై ఎలాంటి వ్యూహాలతో దిగాలనేది టీమిండియాకు సవాల్‌గానే కనిపిస్తోంది. స్టార్‌ప్లేయర్‌రవీంద్రజడేజా కెఎల్‌రాహుల్‌లుగాయాలతో దూరం కాగా వ్యక్తిగత కారణాలతో కోహ్లీ అందుబాటులో లేదు. మరోవైపు శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్ దారుణ వైఫల్యం ఇబ్బందిగా మారింది. కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వాలా సీనియర్లనే కొనసాగించాలా అనేది తేల్చుకోలేకుండా ఉంది. ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో బరిలోకిరావాలా ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను తీసుకోవాల అనేది కూడా అంతుబట్టకుండా ఉంది. స్పిన్‌పిచ్‌లపై మహ్మద్ సిరాజ్‌పెద్దగానరపభావంచూపించకపోవడంతో ఆతనిస్థానంలో ఒక ఎక్స్‌ట్రా బ్యాటర్‌ను తీసుకోవాలని, నలుగురు స్పిన్నర్లతో బరిలోకి రావాలని మరికొందరు కోరుతున్నారు. మరోవైపు ఇంగ్లండ్‌కోచ్ మెక్‌కల్లమ్ నలుగురుస్పిన్నర్లతో ఆడేందుకు తాము సిద్ధమని చెప్పాడు. ఈక్రమంలోనే టీమిండియా టీమ్ కాంబినేషన్‌పై దృష్టిపెంచింది. తొలిటెస్టు తరహాలో ఇదనదరుపేసర్లు, ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగితే జట్టులో స్వల్పమార్పులుమాత్రమే ఉంటాయి. ఓపెనర్లుగా రోహిత్ జైస్వాల్ ఆడుతుంటే మూడోస్థానంలో శుభ్‌మన్‌గిల్, నాలుగోస్థానంలో రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్‌లు ఆడే అవకాశం ఉంది. శ్రేయస్ అయ్యర్ ఐదోస్థానంలో ఆడవచ్చు. గిల్‌పై వేటువేస్తే సర్ఫరాజ్‌తోపాటు రజత్‌పటీదార్ ఇద్దరూ అరంగేట్రంచేస్తారు. బ్యాటింగ్‌కోచ్ విక్రమ్ రాథోడ్ మాటలుచూస్తే గిల్‌కు ఛాన్స్ వస్తుంది. వికెట్‌కీపర్‌గా కెఎస్‌భరత్ స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్‌లు ఆడతారు. మూడోస్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్, వాషింగ్టన్ ఉందర్‌లలో ఒకరు బరిలోకి దిగుతారు. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను తీసుకుంటే ఈ ఇద్దరూ ఆడతారు. పేసర్లుగా బుమ్రా, సిరాజ్‌లు ఉంటారు. ఎక్స్‌ట్రా బ్యాటర్ స్పిన్నర్‌ణు తీసుకుంటే సిరాజ్ బెంచ్‌కే పరిమితం. తుది అంచనా జట్టుపరంగాచూస్తే రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్; రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్‌లు ఉంటారని



## మూడోసారి ఏసిసి ఛైర్మన్‌గా జైషా

**న్యూఢిల్లీ:** బిసిసిఐ కార్యదర్శి జైషా మరోసారి ఆసియన్‌క్రికెట్ మండలి అధ్యక్షుడిగా ఎన్నికయానయరు. ఎసిసి ఛైర్మన్‌గా ఎన్నిక కావడంజైషాకు వరుసగా ఇది మూడోసారి. శ్రీలంక క్రికెట్ అధనయక్షుడు షమ్మి సిల్వా జైషా అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా ఎసిసి సభునయలంతా దానికి మద్దతుపలికారు. ఇండోనేషియాలోని బాలి వేదికగా జరిగినెసిసి వార్షిక సమావేశంలో జైషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏసీసి ప్రకటించింది. తొలిసారిగా 2021లో బంగ్లాదేశ్‌క్రికెట్‌బోర్డు అధ్యక్షుడు నజ్ముల్ హసన్ వారసుడిగా బాధ్యతలు చేపట్టాడు. జైషా హయాంలో ఏసీసీ 2022లో ఆసియాకప్ టి20, 2023లో వన్డే ఫారానమట్‌లలో ఈ టోర్నీలను విజయవంతంగా నిర్వహించారు. ఏసీసీ ఛైర్మన్‌గా ఎన్నికవడంపై జైషా స్పందిస్తూ నాపై నమ్మకం ఉంచినందుకు ధననయవాదా లని, ఆసియాలో ఇంకా ఈక్రికెట్‌ను విస్తరించేందుకు మా వంతు కృషిచేస్తామని చెప్పాడు. జైషా హయంలోబంగ్లాదేశ్, ఇండియా, పాకిస్థాన్, శ్రీలంకలు,

## హాలీవుడ్ వేడుకలా క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డులు పంపిణీ




**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా క్రికెట్ అవార్డుల వేడుకలు ఘనంగాజరిగాయి. సినిమా వేడుకలమాదిరిగా సాగిన ఈ కార్యక్రమంలో ఆటగాళ్లు సతీసమేతంగా హాజరయ్యారు. హాలీవుడ్ హీరో హీరోయిన్లను తలపించేలా ఆసీస్ ఆటగాళ్లు తయారయి వచ్చారు. వారిభార్యలు కూడా హాలీవుడ్ హీరోయిన్‌ల మాదిరిగా కెమేరాలకు ఫోజులిచ్చారు. గత ఏడాది అసాధారణ ప్రతిభ చూపించిన క్రికెటర్లకు క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు అవార్డులు అందించింది. క్రికెట్ ఆస్ట్రేలియా అందించే అవార్డుల్లో ఉత్తమ అవార్డు అలెన్‌బోర్డర్ మెడల్ మిచెల్‌మార్ష్‌కు దకినకంది. రెండు ఐసిసి టైటిళ్లు గెలిపించిన ప్యాట్‌కమిన్స్‌కు బదులు మిచెల్ మార్ష్‌కు ఈ అవార్డు ఇవ్వడం గమనార్హం.గత ఏడాది క్రికెట్‌కు వీడ్కోలు పలికిన షాన్ మార్ష్, మెగ్ లాన్నింగ్, ఆరోన్‌ఫించ్, డేవిడ్ వార్నర్లను కూడా ఘనంగా సన్మానించారు. ఇక మిచెల్‌మార్ష్‌కు అలెన్‌బోర్డు అవార్డుదక్కితే బెలిండా క్లార్క్ అవార్డును అష్లే గార్డ్‌నర్‌కు దకినకంది. షేన్‌వార్న్ పురుషుల బెస్ట్ టెస్ట్‌ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా నాథన్ లయన్‌కు వచ్చింది. పురుషుల వన్డే ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా మిచెల్‌మార్ష్, మహిళల వన్డే ప్లేయర్, టి20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎల్లిస్ పెర్రీ, పురుషుల టీ20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్ జాసన్‌బెహ్రెండార్ఫ్, పురుషుల డొమెస్టిక్ క్రికెట్ ఆఫ్‌ది ఇయార్‌గా కామెరూన్ బెన్‌క్రాఫ్ట్, మహిళల డొమెస్టిక్ క్రికెట్ ఆఫ్‌ది ఇయర్‌గా సోఫీడే, ఎలిస్ విల్లనీ, బ్రాడ్‌మన్‌యంగ్‌క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఫెర్గస్ ఓనీల్‌కు దక్కాయి. ఇక బెట్టీ విల్సన్ యంగ్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ ఎమ్మాడీ బ్రౌఫ్, కమ్యూనిటీ ఇంపాక్ట్ అవార్డు ఆష్లే గార్డ్‌నర్, బిబిఎల్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ మాథ్యూషార్ట్, డబ్ల్యుబిబిఎల్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా చమరి ఆటపట్టు, పూల్‌వర్స్ క్రికెట్ బ్లాస్టర్ అవార్డు తాజ్‌బోవర్‌కు లభించాయి.




## రెండో టెస్ట్‌కు జాక్‌లీచ్ దూరం

**విశాఖపట్టణం:** టీమిండియాపై తొలిటెస్టులోజోరుమీదున్న ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జట్టు కీలక స్పిన్నర్ జాక్ లీచ్ రెండోమ్యాచ్‌కు దూరం అవుతున్నాడు. మోకాలి గాయం కారణంగా ఆతడు విశాఖ టెస్టుకు అందుబాటులోకి రాకపోవచ్చు. జాక్ లీచ్ స్థానంలో పాక్‌మూలాలున్న యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ ఇంగ్లండ్ తరపున అరంగేట్రంచేయనున్నట్లు వినవస్తోంది. ఉపఖండ పిచ్‌లపై బంతి బాగా టర్న్ అవుతుందన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ తొలిటెస్టులో ఇంగ్లండ్ ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. సీనియర్ జాక్ లీచ్‌తోపాటు యువ బౌలర్లు రెహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీలను తుదిజట్టులో ఆడించింది. వీరంతా మెరుగ్గా ఆడి జట్టు విజయంలో పాలుపంచుకోగా పార్ట్‌టైమ్ స్పిన్నర్ జోరూట్‌కూడా బాగా రాణించాడు. హార్ట్లీ ఏకంగా తొమ్మిది వికెట్లు తీస్తే రూట్‌ఐదు, రెహాన్‌మూడు, జాక్‌లీచ్‌రెండు వికెట్లు తీసారు. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో జాక్‌లీచ్ ఎడమ మోకాలికి గాయం అయింది. బానయటర్ ఓలిపోప్ మంచి ఇన్నింగ్స్‌కు తోడుగా బౌలర్లు రాణించడంతో తొలిటెస్టులో ఇంగ్లండ్ 28పరుగులతో భారత్‌పై గెలిచింది. ఫిబ్రవరి రెండవ తేదీనుంచి విశాఖ స్టేడియంలో రెండో టెస్ట్ మొదలవుతుంది. ఇప్పటికే ప్రాక్టీస్ సెషన్ మొదలుకాగా జాక్‌లీచ్‌నెట్ సెషన్‌కు దూరంగా ఉన్నాడు.

## ప్యారిస్ ఒలింపిక్స్‌కు శరవణన్ క్వాలిఫైడ్!

**న్యూఢిల్లీ:** గత ఏడాది హ్యాంగ్‌జౌ వేదికగా ముగిసిన ఆసియా క్రీడల్లో కాంస్యపతకం సాధించిన భారత సెయిలర్ విష్ణుశరవణన్ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. సెయిలింగ్‌క్రీడలో భారత్‌నుంచి అర్హత సాధించిన తొలి సెయిలర్ విష్ణునే కావడం గమనార్హం. ఆస్ట్రేలియాలోని అడిలైడ్ వేదికగాజరుగుతున్న ఐఎల్‌సిఎ-7 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రాణించిన ఆతడు ప్యారిస్ బెర్త్‌ను దక్కించుకున్నాడు. ఈ ఈవెంట్‌లో ఆసియా దేశాలనుంచి ఏడు బెర్త్‌లుండగా ఆసియా గేమన్సతోపాటు ఇటీవలికాలంలో మెరుగ్గారాణిస్తూ ర్యాంకులపంట పండిసునతన్న హాంకాంగ్, థాయిలాండ్, సింగపూర్‌సెయిలర్లను శరవణన్ వెనక్కి నెట్టేశాడు. ఆర్మీలు ప్రస్తుతం సుబేదార్‌గాపనిచేస్తున్న24 ఏళ్ల విష్ణు ఓవరాల్‌గా ఈ ఈవెంట్‌లో 174 స్కోరుచేసాడు. మ ఒత్తంగా 152మంది పాల్గొంటున్నఈ ఈవెంట్‌లో విష్ణు 26వ స్థానంలో ఉన్నాడు. ఆసియా దేశాల తరపున విష్ణు అగ్రస్థానంలోనిలిచాడు. విష్ణు 2019లో అండర్ 21 వరల్డ్‌ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం పొందాడు.

## ఐసిసి టాప్‌టెన్‌లో కోహ్లీ ఒక్కడే!




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌ఐసిసి తాజాగా విడుదలచేసిన టెస్ట్ ర్యాంకుల్లో టీమిండియానుంచి విరాట్‌కోహ్లీ ఒక్కడే టాప్ 10లో నిలిచాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ 767 రేటింగ్ పాయింట్స్‌తో ఆరోస్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌తో తొలిరెండు టెస్ట్‌లకు వ్యక్తిగత కారణాలతో కోహ్లీ తప్పుకున్న సంగటతి తెలిసిందే. తొలిటెస్టు ఆడకపోయినా కోహ్లీ ఒకస్థానం మెరుగుపరుచుకుని ఆరోస్థానంలో నిలిచాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ 729 రేటింగ్ పాయింట్స్‌తో ఒకస్థానం దిగజారి 12వ స్థానంలో నిలిచాడు. గత ఏడాది ఆటకు దూరంగా ఉన్న రిషబ్‌పంత్ 721 పాయింట్లతో 13వ స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్ 832, ఆసీస్‌స ట్టర్ బానయటర్ స్టీవ్‌స్మిత్ 818 న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్‌మిచెల్ 786, పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజామ్ 768 వరుసగా టాప్ ఐదుస్థానాల్లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 853 రేటింగ్‌పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇక జస్‌ప్రీత్‌బుమ్రా ఒకస్థానం ఎగబాకి నాలుగోస్థానంలో ఉన్నాడు.రవీంద్రజడేజా నాలుగోప్లేస్‌లో ఉన్నాడు. దక్షిణాఫ్రికా స్టార్ పేసర్‌కగిసో రబాబా ఆసీస్ కెప్టెన్‌ప్యాట్ కమిన్స్ రెండుమూడు ప్లేస్‌ల్లో ఉన్నారు. టెస్ట్ ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్ తమ టాప్-2 రానయంకులు నిలబెట్టుకున్నారు. అక్షరపటేల్ ఒకస్థానం దిగజారి ఆరోస్థానంలో నిలిచాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ తన మూడోస్థానం నిలబెట్టుకున్నాడు.

# వాణిజ్యం

## మారుతిసుజుకి నికరలాభం రూ.3130 కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 31:** మారుతి సుజుకి మూడో త్రైమాసికం లాభాలు 33శాతం పెరిగాయి. మార్కెట్ నిపుణుల అంచనాలు సైతం అధిగమించి లాభాలు నమోదు చేసింది. ఎస్‌యువిల అమ్మ కాలు భారీ ఎత్తున పెరగ డంతో రాబడులు పెరిగి లాభాలు కూడా పెరిగాయి. నికరలాభాలు రూ.3130 కోట్లుగా డిసెంబరు త్రైమాసికంల నమోదు చేసింది. కంపెనీ అంతకుముందు ఏడాది ఈ సారి మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం రూ.2978 కోట్లుగా ఉన్నప్పటికీ వాటిని అధిగమించి నమోదు చేసింది. రాబడులు కూడా 15శాతం పెరిగి రూ.33,309 కోట్లకు చేరాయి. ఇతర సర్వేల్ల 33,470 కోట్లుగా మాత్రమే అంచనా వేసింది. నిర్వహణ లాభాలు 38శాతం పెరిగి రూ.3908 కోట్లకు చేరాయి. అదే మార్కెట్ అంచనాల్ల రూ.3902 కోట్లు మాత్రమే ఉన్నాయి. పన్నుల చెల్లింపులకు ముందున్న లాభాల మార్జిన్ 11.73శాతం పెరిగింది. అంతకు ముందు కేవలం 9.75శాతం మాత్రమే ఉన్నాయి. మార్కెట్



అంచనాలు 11.7శాతం మాత్రమే నని తేలింది. ఇక అమ్మకాలు 7.6శాతం పెరిగి 5.01 లక్షల యూనిట్లను ఈ త్రైమాసికంల విక్రయించారు. ఎస్‌విల విక్రయాలు కంపెనీ రాబడులు లాభాలను పెంచినట్లు నిపుణులు చెపుతున్నారు. అలాగే ఉత్పత్తి వ్యయం తగ్గడం, ఎగుమతులు గతంల ఎన్నడూ లేని విధంగా పెరగడంతో లాభాలు అత్యంత ఎక్కువ నమోదు చేసాయి. అమ్మకాల పర్సంటేజి 170 బేసిస్ పాయింట్లు పెరిగి 74శాతంగా డిసెంబరున త్రైమాసికంల నమోదు చేసాయి. మారుతిసుజుకి షేర్లు రెండుశాతం ఎగువన 10,152.05 రూపా యలుగా ఎన్‌ఎస్‌ఇల ట్రేడ్ అయ్యాయి. అంతకుముందు బెంచ్ మార్క్ నిఫ్టీల 0.77శాతంగా పెరిగి నట్లు తేలింది. మొత్తంగా చూస్తే ఆట మొబైల్ రంగంల మారుతి సుజుకి లాభాలు, రాబడులపరంగా నంబర్‌వన్‌గా నమోదయిం దని చెప్ప వచ్చు.

## రిలయన్స్ మళ్లీ నం.1!

**ముంబై, జనవరి 31:** ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి సత్తాచాటింది. భారత్ నుంచి అత్యంత విలువైన కంపెనీల జాబితాల అగ్రస్థానంల నిలిచిది. 2023 సంవత్సరానికి సంబంధించి హురున్ గ్లోబల్ ప్రపంచల అత్యంత విలువైన 500 కంపెనీల జాబితాను బుధవారం విడుదలచేసింది. ఈ జాబితాల రిలయన్స్ 44వ స్థానంల నిలిచింది. భారత్ నుంచి గతేడాది కూడా అగ్రస్థానంల నిలిచిని రిలయన్స్, ఈ సారి మాత్రం 198 బిలియన్ డాలర్ల విలువతో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. అయితే కంపెనీ విలువ 2శాతం మేర క్షీణించడంతో ఓవరాల్ ర్యాంకుల్ల 10 స్థానాలు కోల్పోయింది. టాప్-500 జాబితాల భారత్ నుంచి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 60వ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 68వ ర్యాంకులను దక్కించుకున్నాయి. 2023 ల టిసిఎస్ విలువ 14శాతం పెరిగి 158 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో అంతకుముందు యేడాదితో పోలిస్తే ఐదు స్థానాలను మెరుగుపరుచుకుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల హెచ్‌ఇఎఫ్‌సి విలీనంవల్ల కంపెనీవిలువ అమాంతం పెరిగింది. దీంతో ఈ బ్యాంకు ఏకంగా 43స్థానాలను మెరుగుపరుచుకుంది. భారత్‌నుంచి కొత్తగా టైటాన్, సన్‌ఫార్మా కొత్తగా టాప్-500 జాబితాల చోటు దక్కించుకున్నాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీట టల్‌గ్యాస్ కంపెనీలు వాటా విలువలు కోల్పోయి ఈ జాబితాల నుంచి వైదొలి గాయి. ఇటీవల కాలంల ఆయా కంపెనీల విలు వలు పెరగడం విశేషం. భారత్ నుంచి మొత్తంగా 18 కంపెనీలతో ఈ జాబితాల భారత్ ఆరో స్థానంల నిలిచింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే, ఆపిల్,మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్, అమెజాన్, ఎన్విడియా అత్యంత విలువైన కంపెనీల జాబితాల టాప్-5ల చోటు దక్కించుకున్నాయి. ఈ కంపెనీలన్నీ తొలిసారి ఒక లక్ష కోట్ల డాలర్లు దాటడం విశేషం. ఇందుల తొలి నాలుగు కంపెనీలు గతేడాది కూడా అవేస్థానాల్ల ఉన్నాయి. మైక్రోసాఫ్ట్, ఎన్విడియా ఏఐ కంపెనీ చాట్‌జిపిటితో సంబంధం కలిగి ఉండడంతో వాటి విలువ భారీగా పెంచుకోగలిగాయి. చాట్‌జిపిటి మాతృ సంస్థ ఓపెన్‌ఏఐల మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెట్టింది.




## 5% తగ్గిన పసిడి గిరాకీ

**ముంబై, జనవరి 31:** ప్రపంచవ్యాప్తంగా బంగారం గిరాకీ 2023ల ఐదు శాతం తగ్గి 4,448.4 టన్నులకు చేరిందని 'ప్రపంచ స్వర్ణ మండలి(డబ్ల్యూజీసి)' నివేదిక తెలిపింది. ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల పెట్టుబడుల నుంచి ఉపసంహరణల వల్లే గిరాకీ తగ్గిందని వివరించింది. 2022ల 4,699 టన్నుల బంగారానికి గిరాకీ నమోదైనట్లు గుర్తుచేసింది. అత్యధికంగా ఐరోపాల పసిడి గిరాకీ 180 టన్నుల మేర తగ్గింది. 2013 తర్వాత ఈ ప్రాంతంల ఈ స్థాయి క్షీణత ఇదే తొలిసారి. ఈక్విటీ మార్కెట్లు రాణించడం, వడ్డీరేట్ల కోత అంచనాల్ల అనిశ్చితి వల్లే పసిడి ఇటిఎఫ్‌ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ పెద్దఎత్తున నమోదైందని డబ్ల్యూజీసినివేదిక వివరించింది. కేంద్ర బ్యాంక్ ఆఫ్ చైనా 225 టన్నులు, బ్యాంకు ఆఫ్ పోలెండ్ 130 టన్నుల బంగారాన్ని తమ నిల్వల్ల చేర్చుకున్నాయని వెల్లడిం చింది. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఉజ్బెకిస్థాన్, నేషనల్ బ్యాంకు ఆఫ్ కజకిస్థాన్ అత్యధికం గా విక్రయించాయి. 2010 నుంచి కేంద్ర బ్యాంకులు నికర పసిడి కొనుగోలుదారులుగా నిలుస్తున్నాయి. అప్పటి నుంచి దాదాపు 7,800 టన్నుల బంగారాన్ని కొన్నాయి. దీంట్ల మూడో వంతు నిల్వలను గత రెండేళ్ల నే సమకూర్చుకొన్నాయి. మన భారతీయ రిజర్వు బ్యాంకు గత యేడాది 16.2టన్ను ల బంగారాన్ని కొనుగోలు చేసింది. నాణేలు, బిస్కెట్లకు గిరాకీ మూడు శాతం తగ్గింది. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఆభరణాల మార్కెట్ల గిరాకీ 17శాతం పుంజుకోవడం విశేషం. భారత్‌ల మాత్రం ఈ విభాగంల తొమ్మిది శాతం క్షీణత నమోదైంది.

## విప్రోల వందల మంది టెక్కీల లేఆఫ్స్..

**ముంబై, జనవరి 31:** దేశంల ని టాప్ టెక్ కంపెనీల్ల నాలుగో స్థానంల ఉన్న విప్రో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఐటి సేవల సంస్థ అత్యల్ప ఆదాయ మార్జిన్లను డిసెంబర్ త్రైమాసిక ఫలితాల్ల పోస్ట్ చేసింది. దీంతో కంపెనీ దిద్దుబాటు చర్యలను ముమ్మరం చేసినట్లు తెలుస్తోం ది. లాభదాయకత 16శాతా నికి పడిపోవడంతో లేఆఫ్‌మంత్రాన్ని అందుకుంది. ఈసమయంల టిసిఎస్ మార్జిన్లు 25శాతం, ఇన్ఫోసిస్ మార్జిన్లు 20.5శాతం ఉండగా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లాభదాయకత 19.8శాతంగా ఉన్నట్లు ఫలితాల్ల ప్రకటించాయి. కంపెనీ ఖర్చుల తగ్గింపుకు దిగడంతో లేఆఫ్స్ మొదలవగా బాధిత ఉద్యోగులకు నెల ప్రారంభంల నోటీసులను విప్రో యాజమాన్యం పంపినట్లు వెల్లడైంది. ఈ క్రమంల వంద లాది మంది మిడ్-లెవల్ ఎగ్జిక్యూటివ్‌లు లేఆఫ్ అవుతున్నారు. విప్రో 2021ల క్యాప్కో కన్సల్టింగ్‌ను 1.45బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. అయితే కరోనా తర్వాత వ్యాపారం మందగించడంతో కంపెనీకి కొత్త కష్టాలు ఎదురయ్యాయి. ప్రస్తుత త్రైమాసికంల లాభాలను మెరుగుపరిచే బాధ్యతను విప్రో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అపర్ణ అయ్యర్‌కు అప్పగించారు. అయితే ఇప్పటి వరకు లేఆఫ్ నివేదికలపై విప్రో అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే మారుతున్న మార్కెట్ వాతావరణంతో పాటు ఏఐ సవాళ్ల మధ్య టాలెంట్ రీస్ట్రక్చరింగ్ వ్యూహాన్ని కంపెనీ ప్రస్తుతం అవలంభిస్తోందని తెలుస్తోంది.


## సుజ్లాన్ ఎనర్జీ నికర లాభం రూ.203 కోట్లు

**ముంబై, జనవరి 31:** ఇండియాతో పాటు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పాదక ఇంధనం వైపు మళ్లుతున్నాయి. పైగా భారత ప్రభుత్వం కూడా రానున్న కాలంల ఈ రంగాన్ని ప్రోత్సహించాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్ల రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి చెందిన విండ్ ఎనర్జీ కంపెనీ సుజ్లాన్ మూడవ త్రైమాసిక ఫలితాలను నమోదు చేసింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసిక కాలానికి కంపెనీ నికర లాభం రూ.203 కోట్లుగా నమోదైంది. గత యేడాది ఇదే కాలంల కంపెనీ ఆదాయం రూ.78.36 కోట్ల కంటే ప్రస్తుత లాభాలు 159.11 శాతం అధికంగా ఉన్నాయి. ఎఫ్‌వై24 మూడవ త్రైమాసికంల కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 7.17 శాతం పెరిగి రూ.1,552.91 కోట్లకు చేరుకుంది. ఇది అంతకు ముందు యేడాది కాలంల కేవలం రూ.1,448.97 కోట్లుగా ఉన్నాయి. బుధవారం కంపెనీ తన కార్పొరేట్ వ్యాపార ఫలితాలను ప్రకటించడంతో స్టాక్ ధర 4.86 శాతం పెరిగి యేడాది గరిష్ట స్థాయి రూ.45.95కు చేరింది. పెట్టుబడిదారులు కూడా తక్కువ ధరల అందుబాటుల ఉన్న కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు ఎక్కువగా ఆసక్తిని కనబరచడంతో షేర్ ధర కొత్త జీవితకాల గరిష్టాలకు చేరుకుంది. కంపెనీ ప్రస్తుతం కొత్త కస్టమర్ల నుంచి గణనీయంగా ఆర్డర్లను పొందుతూ పటిష్టంగా ఉన్నట్లు సుజ్లాన్ గ్రూప్ వైస్-ఛైర్మన్ గిరీష్ తంతి వెల్లడించారు. వ్యాపారంల కస్టమర్లు తమకు అందించిన నమ్మకంతో గ్రీన్ ఎనర్జీ ఆకాంక్షలను సాకారం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.




## మొబైల్ విడిభాగాల దిగుమతిపై సుంకం తగ్గింపు

**న్యూఢిల్లీ, జనవరి 31:** బడ్జెట్ ప్రసంగానికి ఒక రోజు ముందు మోడీ ప్రభుత్వం మొబైల్ విడిభాగాల దిగుమతిపై సుంకాన్ని 15శాతం నుంచి 10శాతానికి తగ్గించింది. దీనిపై దేశంల మొబైల్ తయారీ పరిశ్రమ సంతోషం వ్యక్తం చేస్తోంది. తాజాగా చేసిన ప్రకటనతో రానున్న కాలంల మొబైల్ ఫోన్ ధరలు దేశంల తగ్గనున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే 5జి సాంకేతికత ఉన్న ఫోన్లను కొనాలనుకుంటున్న చాలా మంది వినియోగదారులకు ఇది పెద్ద శుభవార్తని చెప్పుకోవచ్చు. ఐఫోన్ వంటి దిగ్గజ కంపెనీ కూడా ఇండియాల తన ఫోన్ల తయారీ, అసెంబ్లింగ్ కేంద్రాలను భారీగా విస్తరిస్తున్న విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగా వీటిని ఎగుమతి చేస్తోంది. దీనికి తోడు మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు ఇది దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే మంచి ఫీచర్లు ఉన్న ఫోన్ల ధరలు తగ్గడం దేశీయ సామాన్య ప్రజలకు ఖర్చులను తగ్గిస్తూ ఊరటను కలిగిస్తుందని వారు అంటున్నారు. భారత్‌ల స్మార్ట్‌ఫోన్‌ల తయారీ వ్యయాన్ని తగ్గించడానికి, దానితో సమానంగా పోటీపడేందుకు మొబైల్ ఫోన్ రంగానికి సంబంధించిన కంపెనీలు దాదాపు 10 యేళ్లుగా దిగుమతి సుంకాన్ని తగ్గించడం విశేషం. ఈ వ్యాపారంల చైనా, వియత్నాం వంటి పోటీదారులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ఈ ప్రోత్సాహం ఇండస్ట్రీని ప్రేరేపిస్తుంది. భారత్ నుంచి మొబైల్ ఫోన్ ఎగుమతులు వచ్చే రెండేళ్లల మూడు రెట్లు పెరిగి 39 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని భారత సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ పేర్కొంది. అలాగే 2024ల భారతీయ మొబైల్ పరిశ్రమ సుమారు 50 బిలియన్ డాలర్ల విలువైన మొబైల్ ఫోన్‌లను తయారు చేస్తుందని అంచనా వేయబడింది.



## భారీ లాభాల్ల ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్ల ముగిసాయి. గురువారం కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనుండగా, ఈ నేపథ్యంల అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఉదయం స్వల్ప నష్టాల్ల ప్రారంభమైన సూచీలు, భారీ లాభాల్ల ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 71,073.04 పాయింట్ల వద్ద నష్టాల్ల మొదలైంది. తర్వాత కాసేపటికే లాభాల్లకి వెళ్లింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేల 70,846-71,851.39 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ, చివరికి 612.21 పాయింట్ల లాభంతో 71,752.11 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 203.60 పాయింట్ల లాభంతో 21,725.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంల రూపాయి విలువ రూ.83.04గా ఉంది. ఎల్‌అండ్‌టి, టైటాన్ వంటి షేర్లు మినహా మిలిగిన అన్ని షేర్లూ లాభాల్ల ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 81.78 వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్స్ ధర 2055 డాలర్ల స్థాయిల కొనసాగుతోంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.